www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

గురువారం | 17-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 39 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం; తిథి: దశమి మ. 12.43 తదుపరి ఏకాదశి; నక్షత్రం: మృగశిర రా. 10.59 తదుపరి ఆరుద్ర; వర్జ్యం: ఉ. 6.03-7.29; దుర్ముహూర్తం: ఉ. 10.14-11.04, మ. 3.16-4.06; అమృతఘడియలు: మ. 2.52-4.21; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.03; సూర్యాస్తమయం: 6.37 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



14

క్యాంటీన్... క్యాంపెయిన్!

నానమ్మ బదులు... అమ్మ!

బెంగళూరులో అనేక సిటీలు

ఐదు నిమిషాల ప్రసంగంలో రాహుల్ అనేక తడబాట్లు

'ఇందిర క్యాంటీన్ల'కు శ్రీకారం



అమరావతిలో కాకతిదేవి శిల్పం

కాకతీయుల దైవంగా గుర్తింపు 2



రూ. 55 వేలకే మోకాలి చిప్ప

మోదీ హామీతో ధరకు పగ్గం

పంట రుణం వడ్డీ 7 శాతమే!

సకాలంలో చెల్లిస్తే 4 శాతమే

ఆధార్ మాత్రం తప్పనిసరి 14

రాకాసి బౌన్సర్‌కు క్రికెటర్ బలి

పాక్ క్లబ్ ఆటగాడి దుర్మరణం

హెల్మెట్ లేకపోవడమే కారణం

క్రికెట్‌లో మరో విషాదం 13

ఉద్యోగాల భర్తీకి..

రోడ్‌మ్యాప్

పైలం; కాచుకొని ఉన్నరు.. అడ్డుకునేందుకు కొన్ని శక్తులు మోపయినయి

అప్రమత్తం చేసిన సీఎం

- ఖాళీల భర్తీ ప్రక్రియలో వేగం పెంచండి
- ఇకపై వారానికోసారి సమావేశం కావాలి
- న్యాయ వివాదాల్లేకుండా చూసుకోండి
- నోటిఫికేషన్లకు ముందే నిపుణులతో చర్చ
- టీచర్ ఖాళీల భర్తీకి తక్షణం కార్యాచరణ
- కడియం, ఘంటాకు కేసీఆర్ ఆదేశం
- తర్వాత అధికారులతో కడియం సమీక్ష
- 21వ తేదీన మరోసారి సమావేశం
- న్యాయ సలహాలతో రావాలని ఆదేశం



ఉద్యోగాల భర్తీపై సమీక్షలో కడియం, ఘంటా చక్రపాణి, సీఎస్ ఎస్పీ సింగ్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): "రాష్ట్రంలో ప్రభుత్వం కొత్తగా ఏ పని చేపట్టినా దాన్ని అడ్డుకునేందుకు కొన్ని ప్రత్యేక శక్తులు మోపయినయి. అందుకే, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి. న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేకుండా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియ చేపట్టాలి" అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. నోటిఫికేషన్లకు ముందే న్యాయశాఖ అధికారులతో చర్చించాలని, ఎవరైనా కోర్టులో కేసు వేస్తే కూడా వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 84 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నందున శాఖలవారీగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా సీఎం కేసీఆర్

మిగతా 11వ పేజీలో...

ఇప్పటికే 58 నోటిఫికేషన్లు

5 వేల మందికి పైగా నియామకం

నెలలో 12 వేల పోస్టుల భర్తీ పూర్తి

త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలు

సీఎంకు వివరించిన ఘంటా చక్రపాణి

9 నోటిఫికేషన్లకు పరీక్షలు అక్టోబరులో

11

• ఎడారిలా ఎస్సారెస్పీ



ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ఎడారిని తలపిస్తోంది. వర్షాకాలం మొదలై రెండున్నర నెలలు గడిచినా ఇప్పటికీ ప్రాజెక్టులో నీటి మట్టం పెరగలేదు. బాబ్లీ గేట్లు ఎత్తి నెలన్నర రోజులు దాటినా ఫలితం లేదు. మహారాష్ట్రలో వర్షాలు లేక నదిలోకి వరద రావడంలేదు. దీంతో ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

తెలంగాణకు

653 కోట్లు

కృషి సించాయ్ కింద నిధులు.. నాబార్డు ద్వారా బాండ్ల సేకరణ

కేంద్ర కేబినెట్ నిర్ణయం.. రెండేళ్లలో ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) పథకం కింద 2019 డిసెంబరులోగా దేశవ్యాప్తంగా అత్యవసరంగా పూర్తి చేయాల్సిన 99 ప్రాజెక్టులకు బాండ్ల ద్వారా నిధులు సేకరించేందుకు నాబార్డ్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల కోసం 2017-18 ఆర్థిక సంవత్సరంలో నాబార్డ్ 9020 కోట్లు సేకరించనుంది. ఈ మేరకు బుధవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు

మిగతా 11వ పేజీలో...



ఎస్సారెస్పీ రెండో దశ జూన్‌కల్లా పూర్తి

అధికారులకు హరీశ్ ఆదేశం 11

రాష్ట్రానికి



దోమ కాటు


54.23 లక్షల మందికి పెను ముప్పు

7 జిల్లాల్లోని 1414 ఆవాస ప్రాంతాలపై ప్రభావం

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి దోమ గండం పట్టుకుంది. పగలూరాత్రి తేడా లేకుండా ఇళ్లలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమ కాటుతో చాలామంది మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రత్యేకంగా ఏడు జిల్లాల్లో దోమల నుంచి ముప్పు ఎక్కువగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 54.23,098 మంది దోమల బెడదతో హైరిస్కులో ఉన్నట్టు, 1414 ఆవాస ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉన్నట్టు తేల్చారు.. దోమల నివారణకు సంబంధించి జూన్, జూలైలో రాష్ట్ర ఆరోగ్య శాఖ కింది స్థాయి సిబ్బంది ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఆశా వర్కర్లతో పాటు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది

మిగతా 12వ పేజీలో...

జాత్యహంకారం బుస



ఒక్క విగ్రహం.. ఒకే ఒక్క విగ్రహం.. అమెరికాలో మన్నుదిన్న పాములా పడి ఉన్న జాత్యహంకారం పడగ విప్పి బుసలు కొట్టడానికి కారణమైంది.

వర్జీనియాలో మొదలైన గొడవ

ఇతర రాష్ట్రాలకూ పాకుతున్న ఆందోళనలు

బానిసత్వాన్ని సమర్థించిన రాబర్ట్ 'విగ్రహం' తొలగింపుపై ఆగ్రహం

'యునైట్ ద రైట్' పేరుతో శ్వేత జాతీయుల నిరసన ప్రదర్శనలు

ఖండించిన బరాక్ ఒబామా

ఆయన ట్వీట్‌కు రికార్డు లైకులు

ఇద్దరి తప్పూ ఉందన్న ట్రంప్

వాషింగ్టన్, ఆగస్టు 16: వర్జీనియాలో ఒక్కచోట చిన్న నిప్పురవ్వలా మొదలైన జాత్యహంకార నిరసన క్రమంగా ఇతర రాష్ట్రాలకూ కార్చిచ్చులా పాకేటట్టు కనిపిస్తోంది!! వర్జీనియాలోని చార్లెట్స్‌విల్లే నగరం లీ పార్క్ నట్టనడిబొడ్డున ఠీవీగా కొలువైన 'రాబర్ట్ ఈ లీ' అనే కమాండర్ విగ్రహం వివాదాలకు కారణమవుతోంది. బానిసత్వం ఉండాలా వద్దా అనే విషయంలో రెండుగా చీలిపోయిన అమెరికా రాష్ట్రాల మధ్య 1861 నుంచి 1865 మధ్య అంతర్యుద్ధం జరిగింది. బానిసత్వాన్ని

మిగతా 14వ పేజీలో...



రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.10 కోట్లు

10 ఎకరాల స్థలం: హోం మంత్రి 11

22న రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు

ఎస్సీ వర్గీకరణకు


ని'బంధనాలు'

ప్రస్తుత రాజ్యాంగ నియమాలు ఒప్పుకోవు.. కేంద్రం స్పష్టీకరణ

తెలుగు ప్రభుత్వాలపైనే భారం.. కేంద్రంతో తేల్చుకుంటాం: మందకృష్ణ

హైదరాబాద్, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై కేంద్రం రాజ్యాంగం పేరిట పీటముడి వేసింది. రాజ్యాంగంలోని కొన్ని నియమాలు ఎస్సీ వర్గీకరణ కు అనుమతించడం లేదని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. వర్గీకరణపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ.. త్వరలో బిల్లు కూడా పెట్టొచ్చంటూ కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఇన్నాళ్లు చేసిన ఊరడింపులు ఉత్తుత్తివేనని తేలిపోయింది. రాజ్యాంగ సవరణ జరిగితే తప్ప వర్గీకరణ సాధ్యంకాదని కేంద్రం అంగీకరిస్తూనే దాని గురించి ప్రస్తావించడం

మిగతా 12వ పేజీలో...



డిగ్రీలో డిటెన్షన్..!

2 సెమిస్టర్లలో 50% మార్కులు తప్పనిసరి

లేకుంటే మళ్లీ అదే తరగతి చదవాల్సిందే

ఈ ఏడాది నుంచి అమలుకు మండలి కసరత్తు

వ్యతిరేకిస్తున్న విద్యార్థులు, యాజమాన్యాలు 11

డిగ్రీ అడ్మిషన్లలో అయోమయం



కుంతియా ఎవరు?

ఇన్‌చార్జిగా తానే ఉంటానని ఆయనెలా చెబుతారు?

2019 వరకు టీపీసీసీ టీమ్ ఎలా కొనసాగుతుంది!


ఈ విషయాలు చెప్పాల్సింది అధిష్ఠానం మాత్రమే

కోమటిరెడ్డి బ్రదర్స్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణకు ఏనాటికైనా సీఎం అవుతా: వెంకట్‌రెడ్డి

12





కిలిమంజారో పర్వతంపై రాష్ట్ర విద్యార్థి

కుమరం భీం జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థి నాయిని మల్లేశ్ ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. బెజ్జూరు మండలంలోని రెబ్బెన గ్రామానికి చెందిన మల్లేశ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గురుకుల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్నాడు. రాక్ క్లైంబింగ్ స్కూల్‌లో శిక్షణ పొందిన అతడు..దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఎంపికైన విద్యార్థుల బృందంతో టాంజానియా దేశంలో ఉన్న 5895 మీటర్ల ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. అక్కడ వంద అడుగుల పొడవైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాడు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, కుమరం భీం, తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రపటాలను పర్వతంపై ప్రదర్శించాడు.

అరటిపండు పడేయలేదని

భార్యపై హత్యాయత్నం

ముఖంపై పిడిగుద్దులు.. గొంతుపై కాలేసి తొక్కిన భర్త



బ్రహ్మేశ్వరరావు, పుష్పశ్రీ (ఫైల్)

మియాపూర్/హైదరాబాద్, ఆగస్టు 16: పాడైన అరటిపండు పడేయలేదన్న నెపంతో భార్యపై హత్యాయత్నం చేశాడో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. అన్నం తింటున్న ఆమెను అదే పళ్లెంతో ముఖంపై కొట్టాడు. పిడిగుద్దులు కురిపించాడు. గొంతుపై కాలేసి తొక్కాడు. బయటకు ఈడ్చిపాడేసి ఇంటికి తాళం వేసుకుని పరారయ్యాడు. ఈ దారుణం మంగళవారం రాత్రి హైదరాబాద్ మియాపూర్‌లో చోటుచేసుకుంది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఏపీలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన పుష్పశ్రీకి, విజయవాడకు చెందిన బ్రహ్మేశ్వరరావుకు ఐదేళ్ల కిందట పెళ్లయింది. టీసీఎస్‌లో పనిచేసే బ్రహ్మేశర్వరావు పెళ్లైన నాటి నుంచి భార్యను వేధించేవాడు. మంగళవారం పుష్పశ్రీని దారుణంగా కొట్టాడు. ఆమె స్పృహ తప్పిపడిపోవడంతో వెళ్లిపోయాడు. కాసేపటికి తిరిగివచ్చి ఇంకా చావలేదా అంటూ గొంతుపై కాలితో తొక్కాడు. అర్ధరాత్రి ఇంట్లో నుంచి ఈడ్చి పడేసి ఇంటికి తాళం వేసుకుని పరారయ్యాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పుష్పశ్రీని ఎదురింటి వాళ్లు చూసి దగ్గరి బంధువులకు సమాచారమిచ్చారు.

నిజాయితీతో ఏదైనా సాధ్యమే: సీవీ ఆనంద్

హైదరాబాద్,ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి):ఏ పనినైనా నిజాయితీ, నిబద్ధతతో చేస్తే ఏదైనా సాధించవచ్చని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న ఆయనకు పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం అభినందనలు తెలిపారు. అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని, సమష్టి కృషితోనే ఈ అవార్డు వచ్చిందని ఆనంద్ చెప్పారు.



అమరావతిలో కాకతిదేవి శిల్పం

నవ్యాంధ్ర రాజధానిలో లభ్యమైన విగ్రహం.. కాకతీయుల ఆరాధ్య దైవంగా గుర్తింపు

- **నాటి ధాన్యకటకం.. ధరణి కోటలో వెలుగులోకి**
- **అధ్యయనాన్ని ముమ్మరం చేసిన పురావస్తుశాఖ**

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో కాకతీయుల కాలంనాటి విగ్రహం లభ్యమైంది. అది కాకతీయులు తమ ఆరాధ్య దైవంగా కొలిచిన కాకతిదేవి విగ్రహంగా పురావస్తుశాఖ అధికారులు గుర్తించారు. గుంటూరు జిల్లా అమరావతి మండలంలోని ధరణికోటలో ఈ విగ్రహం లభ్యమైంది. శ్రీధాన్యకటకం పేరుతో ఆంధ్రుల తొలి రాజధానిగా నేటి ధరణికోట గ్రామం విలసిల్లింది. ధాన్యకటకానికి దక్షిణాన ఉన్న బలుసులమ్మ దేవాలయాన్ని పురావస్తుశాఖలోని టెంపుల్ సర్వే ఇన్‌చార్జి ఆఫీసర్ కన్నబాబు నేతృత్వంలోని బృందం అధ్యయనం చేస్తున్న క్రమంలో కాకతిదేవి విగ్రహం లభ్యమైంది. దేవాలయ ప్రాంగణంలోని మందిరంలో ఈ విగ్రహాన్ని గుర్తించారు. ఇప్పటివరకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి విగ్రహం బయల్పడలేదని తెలుస్తోంది. సున్నపురాతితో చెక్కిన కాకతిదేవి విగ్రహం చక్కని ముఖవర్చస్సును కలిగి ఉంది. గుంటూరు, కృష్ణా నదీతీరంలో వెలసి ఉన్న ప్రాచీన దేవాలయాలపై ఈ సర్వేలో భాగంగా అధ్యయనం చేయాలని పురావస్తుశాఖ నిర్ణయించింది. కాకతీయుల కాలంనాటి దేవాలయాలు, కట్టడాలు, శిల్పకళా సంపదపై సమగ్ర సర్వే నిర్వహించాలని భారతీయ పురాతత్వ సర్వేక్షణ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఆ సర్వే ప్రణాళిక రూపొందించేందుకు దాని అనుబంధ విభాగమైన దేవాలయ సర్వేక్షణ (దక్షిణాది విభాగం)కు బాధ్యతలు అప్పగించింది. పంచారామాల్లో మొదటిదైన అమరావతి చుట్టుపక్కల ఉన్న దేవాలయాలపై కన్నబాబు ఆధ్వర్యంలోని బృందం ఈ అధ్యయనాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాకతీయ సామ్రాజ్యం విస్తరించి ఉండేది. తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాల్లో మరుగున పడి ఉన్న కళాఖండాల ఉనికి, నిర్మాణ కౌశల్యం శిల్ప కళారీతులను సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయడమే ఈ సర్వే ఉద్దేశం. అంతటితో ఆగకుండా ఈ సర్వే పూర్తైన తర్వాత... దానిపై సవివరమైన చారిత్రక విశేషాలు, చిత్రాలు, గణాంకాలతో ఒక గ్రంథాన్ని కూడా రూపొందించి, ఆ విశేషాలని పురావస్తు శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు.



అమరావతిలో బయల్పడిన కాకతిదేవి విగ్రహం

కచ్చితంగా కాకతీయుల నాటిదే

ఈ విగ్రహాన్ని చెక్కిన శైలిని పరిశీలిస్తే కాకతీయుల కాలంనాటిదని స్పష్టమవుతోంది. కాకతీయ సామ్రాజ్యాన్ని సుదీర్ఘకాలం (క్రీశ 1199-1262) పరిపాలించిన గణపతి దేవుడు.. ఓరుగల్లు(వరంగల్) నుంచి కోస్తా తీరం మీదకు దండెత్తి తీరాంధ్ర భూభాగాలను కైవసం చేసుకున్నాడు. తన కుమార్తె గణపాంబను ధరణి కోటను పరిపాలిస్తున్న బేతరాజుకు ఇచ్చి వివాహం జరిపించడంతో.. కాకతీయ-కోట రాజుల సంబంధం బలపడింది. ఈ సందర్భంలోనే ధరణి కోటలో తమ ఆరాధ్య దేవత కాకతిదేవికి ఆలయం నిర్మించి ఉంటాడని ఒక అంచనా. అతి ప్రాచీనకాలం నాటి కాకతీదేవి శిల్పం వెలుగుచూడటం చరిత్ర అభిమానులకు, పరిశోధకులకు సంతోషించదగిన విషయం.

– కన్నబాబు, పురావస్తు శాఖ అధికారి

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	21.8	32.6
హైదరాబాద్	22.6	31.2
నిజామాబాద్	24.1	30.4
వరంగల్	25.0	31.5
నల్లగొండ	25.6	32.8
ఖమ్మం	26.0	29.0

మూడు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి శనివారం వరకు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే గురువారం పలు చోట్ల, శుక్రవారం చాలా ప్రాంతాల్లో, శనివారం అత్యధిక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపింది. బుధవారం వాతావరణ శాఖ నివేదిక ఇచ్చింది. కాగా, తెలంగాణ నుంచి తమిళనాడులోని దక్షిణ కోస్తా వరకు ఆవర్తన ద్రోణి ఏర్పడినట్లు వాతావరణ శాఖ నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుతం రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉందని, మంగళవారం అక్కడక్కడ మాత్రమే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని నివేదికలో పేర్కొంది.



ఆడపిల్లను కనాలంటేనే భయమేస్తోంది

"బేటీ బచావో అంటే ఆడపిల్లను రక్షించు అని అర్థం. కానీ, అమ్మాయిపుడితే ఆమె భవిష్యత్తు ఏమిటనే భయం వేస్తోంది. ఈ రేపిస్టుల ప్రపంచంలో ఆమెకు నేను ఏమని భరోసా ఇవ్వగలను? మోదీజీ.. మీ స్వచ్ఛభారత్ పథకంలో రేపిస్టులను తుడిచిపెట్టండి! "

- పంద్రాగస్టున పంజాబ్‌లో ఓ 12 ఏళ్ల బాలికపై అత్యాచారం జరగడాన్ని ఖండిస్తూ టీవీ నటి దివ్యాంక త్రిపాఠీ

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.72.14	పాత ధర 62.31
కొత్త ధర రూ.72.25	కొత్త ధర 62.35
పెరుగుదల 11 పైసలు	పెరుగుదల 4 పైసలు

భారత్‌కు రక్తహీనత

53 శాతం మహిళలకు ఎనీమియా

- **కాన్పు సమయంలో 30% మందికి రక్తమార్పిడి**
- **ఐరన్ మాత్రలతో మెరుగవ్వని పరిస్థితి**
- **ఎన్ఎఫ్‌హెచ్ఎస్-4 నివేదిక వెల్లడి**

గుంటూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): దేశంలో మహిళలను రక్తహీనత (ఎనీమియా) వేధిస్తోంది. వివాహితుల్లో సగానికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనీమియాతో బాధపడే గర్భిణులు, బాలింతలకు రెట్టింపు మోతాదులో ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇస్తున్నా పరిస్థితి మెరగుపడడం లేదు. కాన్పు చేసే ముందు సగటున 30 శాతం మంది గర్భిణులకు రక్తమార్పిడి తప్పడం లేదు. ఇది పరోక్షంగా మాతృ మరణాలకు దారితీస్తోంది. కాన్పు తర్వాత జరిగే రక్తస్రావం వల్ల భారీ సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. రక్తహీనత విషయంలో పదేళ్ల క్రితం పరిస్థితికీ, నేటికీ పెద్ద తేడా లేదని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్)-4 నివేదిక వెల్లడించింది. 2005-06లో ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3 నివేదిక ప్రకారం 55.3 శాతం మంది మహిళలు రక్తహీనతతో ఉండగా, తాజా సర్వే ప్రకారం 2015-16లో 53 శాతం మంది ఎనీమియాతో బాధపడుతున్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా మహిళలకు కాన్పు ముందు ఆరు నెలలు, ప్రసవం తర్వాత ఆరు నెలలు ఐరన్ ఫోలిక్ సప్లిమెంట్లు ఇస్తున్నా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయించడం, ఆస్పత్రుల్లో కాన్పులు, శిశుమరణాలు తగ్గడం వంటి పలు అంశాల్లో కొంత మెరుగైన ఫలితాలు కనిపించాయి. 2005-06 మధ్య ఏడాది లోపు వయసున్న ప్రతి వెయ్యి మంది పిల్లల్లో 74 మంది మరణించగా, 2015-16లో ఈ సంఖ్య 50కి తగ్గింది.



కొన్ని అంశాల్లో మెరుగైన ఫలితాలు

అంశం	2005-06	2015-16
ఆస్పత్రుల్లో ప్రసవాలు	38.7%	78.9%
ఏడాది నుంచి రెండేళ్ల లోపు పిల్లలకు టీకాలు	43.5%	62%
ఐదేళ్లలోపు పిల్లల్లో బరువు తక్కువ	42.5%	35.7%
ఐదేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత	69.4%	58.4%

రెట్టింపు మోతాదులో ఇస్తున్నా..

గర్భిణులకు మొదటి మూడు నెలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారికి ఆరు నెలలకు సరిపడే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ మాత్రలు రెట్టింపు మోతాదులో ఇస్తారు. ఈ మాత్రలతో వాంతులు, వికారంగా ఉంటుందనే భయంతో అత్యధికులు వీటిని సక్రమంగా మింగడం లేదు. ఫలితంగా కాన్పు జరిగే సమయానికి రక్తహీనత పూర్తిగా తొలగిపోవడం లేదు. పలు ఉత్తరాది రాష్ట్రాల్లో ఐరన్ మాత్రలతో పాటు 100 బొట్టు బిళ్లల ఉండే ప్యాకెట్‌ను అందజేస్తున్నారు. రోజూ నుదుట బొట్టు పెట్టుకొనే సమయంలో ఒక ఐరన్ మాత్ర మింగాలని ఆరోగ్య సిబ్బంది సూచిస్తున్నారు. వీరు మధ్యలో పరిశీలిస్తూ.. మాత్రలు పూర్తి కాకపోతే కాన్పు సమయంలో ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా గర్భిణుల్లో ఐరన్ మాత్రల వినియోగం పెరుగుతోంది.



శస్త్ర చికిత్స వివరాలు వెల్లడిస్తున్న గాంధీ ఆస్పత్రి వైద్య నిపుణులు

ఆడని ఊపిరికి గాంధీ వైద్యుల 'శ్వాస'!

- **శ్వాసకోశ కేన్సర్‌కు అరుదైన ఆపరేషన్**

అడ్డగుట్ట/హైదరాబాద్, ఆగస్టు 16: లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన ట్రాకియల్ ట్యూమర్ (శ్వాసకోశ కేన్సర్) అది! ఇంటర్ చదివే 16 ఏళ్ల బాలుడికి ప్రాణ కంటకంగా మారింది! ఎన్ని ప్రైవేటు ఆస్పత్రులు తిరిగినా, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చూపించినా బతకడం కష్టమంటూ చేతులెత్తేశారు! కానీ, హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి వైద్య నిపుణులు ఆ బాలుడికి విజయవంతంగా ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ చికిత్స గురించి గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా జనాత్ మండలం పార్‌దీప్ గ్రామానికి చెందిన ఎ.శ్రీకాంత్ (16) అనే విద్యార్థి కొంత కాలంగా ఊపిరితీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నాడు. నాగ్‌పూర్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించినా బాగుకాలేదు. ఆ తర్వాత అనేక ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. చివరి ప్రయత్నంగా అతడి తల్లిదండ్రులు.. గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు అదే రోజు సాయంత్రం ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేశారు. డాక్టర్ సత్తాజ్, డాక్టర్ అరుణ్, డాక్టర్ సురేష్ (అనస్థీషియా విభాగాధిపతి), డాక్టర్ భానులక్ష్మి (అనస్థీషియా), డాక్టర్ బెనడిక్లాలు రాత్రి 1 గంట వరకు శ్రమించి విజయవంతంగా శస్త్ర చికిత్సను పూర్తిచేశారు. శ్రీకాంత్ కోలుకున్నాడని, గురువారం ఇంటికి పంపిస్తామని సీటీ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రవీంద్ర తెలిపారు. ఏ ఆస్పత్రికి వెళ్లినా 'నువ్వు చనిపోతావు.. చికిత్సకు డబ్బులు దండగ' అని అన్నారే తప్ప.. ఆపరేషన్ చేస్తామని ఏ కార్పొరేట్ ఆస్పత్రులూ చెప్పలేదని శ్రీకాంత్ అన్నాడు. తాను బతికి ఉన్నానంటే కారణం గాంధీ దేవుళ్లేనని, బాగా చదువుకొని డాక్టర్‌ను అయ్యి పేదలకు వైద్య సేవలందిస్తానని చెప్పాడు. విజయవాడకు చెందిన అంగన్‌వాడీ టీచర్ సబిత కూడా ఇదే సమస్యతో గాంధీ ఆసత్రిలో చేరింది. రెండ్రోజుల్లో ఆమెకు శస్త్రచికిత్స చేస్తామని డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు.



ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వస్తున్న ఒమన్ బాధితులు

గల్ఫ్‌లో రోడ్డునపడిన తెలుగు కార్మికులు

- **కంపెనీ మూసివేయడంతో ఉద్యోగాలు కోల్పోయిన 900 మంది**
- **ఎంబసీ చొరవతో స్వస్థలాలకు.. తొలి విడతగా 50 మంది**

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలలుగా వేతనాల్లేవు. రావాల్సిన అలవెన్సులూ అందలేదు. ఫలితం.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 900 మంది గల్ఫ్‌లో రోడ్డునపడ్డారు. ఒమన్‌లోని 'పెట్రోస్ గల్ఫ్' అనే కంపెనీని యాజమాన్యం మూసేసింది. నాలుగు నెలల నుంచి వేతనాలు, వారికి రావాల్సిన గ్రాట్యుటీని కూడా కంపెనీ చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రతి ఒక్క తెలుగు కార్మికుడు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలదాకా నష్టపోయారు. తెలుగు కార్మికులను స్వస్థలాలకు పంపేలా ఎంబసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొదటి విడతగా 50 మందికి విమాన టికెట్లను సమకూర్చారు. వీరంతా బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. వారికి న్యాయ సహాయం అందించేందుకు గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ చర్యలు చేపట్టారు.

ముగ్గురు తెలంగాణ నేతలకు

జైలు శిక్ష

ఆంధ్రజ్యోతి, గల్ఫ్ ప్రతినిధి : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో తెలంగాణ సంఘానికి చెందిన ముగ్గురు నాయకులు కటకటాల పాలయ్యారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయడమే కాకుండా కారులో అధిక సంఖ్యలో మద్యం బాటిళ్లు కలిగి ఉన్న కేసులో వీరికి జైలు శిక్ష విధించారు. శిక్ష పూర్తయ్యాక వీసా రద్దు చేసి వీరిని దేశం నుంచి బహిష్కరిస్తారని సమాచారం. సిరిసిల్ల రాజన్న జిల్లా బోయినపల్లి మండలానికి చెందిన యువ నాయకుడు, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తితో పాటు మరొకరు కూడా జైలు పాలయ్యారు. యూఏఈ చట్టాల ప్రకారం ముస్లింలు మద్యం తాగరాదు. ముస్లింలు కాని వారు ఫీజు చెల్లించి పర్మిట్ తీసుకోవాలి. ఈ ముగ్గురి వద్ద పర్మిట్ లేకపోగా, మద్యం వ్యాపారం చేస్తున్నారనే అభియోగాలు నమోదయ్యాయి.

నిద్రలేమి పిల్లలకు మధుమేహం!

వాషింగ్టన్, ఆగస్టు 16: తగినంత నిద్రలేని చిన్న పిల్లలు భవిష్యత్తులో మధుమేహం బారిన పడే ప్రమాదముందని అమెరికన్ స్లీప్ అసోసియేషన్ హెచ్చరించింది. ఎక్కువ కాలం నిద్రలేమితో బాధపడే పిల్లలు భవిష్యత్తులో ఊబకాయం, టైప్-2 డయాబెటిస్ వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని పరిశోధకులు హెచ్చరించారు. 'చిన్న పిల్లలకు తగినంత నిద్ర అత్యవసరం. నిద్రలోనే మెదడు రీచార్జ్ అవుతుంది. ఆరోగ్యకర నిద్ర తర్వాత మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఆ వయసులో వారికి తగినంత నిద్ర లేకపోతే భవిష్యత్తులో పలు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. చిన్న పిల్లలో నిద్ర సమయాన్ని పెంచడం ద్వారా వారికి భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను తగ్గించవచ్చ'ని పరిశోధకులు వెల్లడించారు. నిద్రపోయే ముందు ఆహారం, ద్రవ పదార్థాలు తీసుకోవడం, టీవీ చూడడం వంటివి చేయకుండా పిల్లలను కట్టడి చేయాలని వారు సూచించారు. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయించడం ద్వారా పిల్లల్లో నిద్రలేమి సమస్య దూరమవుతుందని తెలిపారు.

సాగులో సగం పత్తి పంటే!

- **44 లక్షల ఎకరాలకు పైగా పత్తిసాగు**
- **వ్యవసాయశాఖ తాజా నివేదిక వెల్లడి**

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పంటల సాగులో వైవిధ్యం లోపిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటిదాకా సాగైన విస్తీర్ణంలో రైతులు సగానికి పైగా పత్తి పంటనే సాగు చేశారు. అన్ని పంటలూ ఒకవైపు.. పత్తి ఒకవైపు అన్నట్లుగా పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని పంటలపై వ్యవసాయ శాఖ బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో రైతులు ఇప్పటివరకు 17.89 లక్షల హెక్టార్ల (44.18 లక్షల ఎకరాలు) మేరకు పత్తి పంటను సాగు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధికంగా 2015-16లో రాష్ట్రంలో 17.73 లక్షల హెక్టార్ల మేరకు పత్తిపంటను సాగు చేయగా.. ఈ ఏడాది దానిని మించి సాగవుతోంది. అయితే రాష్ట్రంలో అన్ని పంటలూ కలిపి 34.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతుండగా.. ఇందులో దాదాపు 52 శాతం విస్తీర్ణంలో పత్తిపంటే వేసినట్లు స్పష్టమవుతోంది. పత్తిని మినహాయిస్తే లక్ష హెక్టార్ల విస్తీర్ణం దాటిన పంటలు రాష్ట్రంలో నాలుగే కావడం గమనార్హం. పత్తి తర్వాత అత్యధికంగా వరి సాగు 4.94 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 4.44 లక్షల హెక్టార్లలో, కంది 2.37 లక్షల హెక్టార్లు, సోయాబీన్ 1.61 లక్షల హెక్టార్ల మేరకు సాగు చేస్తున్నారు. మొత్తంగా ఈ నాలుగు పంటలు కలిపి 13.36 లక్షల హెక్టార్లలో, సాగవుతోంది. మొత్తం విస్తీర్ణంలో 39 శాతం మేరకు ఉంది. ఖరీఫ్‌లో సాధారణంగా 30 రకాలకు పైగా పంటలు ప్రధానంగా పండుతాయన్నది వ్యవసాయ శాఖ అంచనా కాగా.. వీటిలో ఐదు రకాల పంటలే 90 శాతానికిపైగా ఉండడం గమనార్హం. మిగిలిన పంటలన్నీ 10 శాతం లోపే సర్దుకునే పరిస్థితి కనిపిస్తోంది. కాగా.. గతేడాదితో పోలిస్తే ఈ సమయానికి సాగైన పంటల విస్తీర్ణం పెరిగినా.. పత్తి, వరి మినహా అన్ని పంటల విస్తీర్ణమూ గతేడాది కంటే తగ్గింది.

237 మండలాల్లో కొనసాగుతున్న వర్షాభావం

రాష్ట్రంలో ఇటీవలి కాలంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడినా.. ఇంకా 237 మండలాల్లో వర్షాభావ పరిస్థితులే కొనసాగుతున్నాయని వ్యవసాయశాఖ నివేదిక స్పష్టం చేస్తోంది.

55 వేలకే మోకాలి ఇంప్లాంట్

- **ధరలకు కళ్లెం వేసిన కేంద్ర ప్రభుత్వం**
- **సామాన్యులకు అందుబాటులోకి**

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నేటి కాలంలో చాలా మందిని వేధిస్తున్న సమస్య మోకాళ్ల నొప్పులు! 40 ఏళ్లు దాటిన వారిలో కనిపిస్తున్న అతి పెద్ద సమస్య ఇది! ఎన్ని మందులు వాడినా ప్రభావం అప్పటివరకే తప్ప.. దీర్ఘకాలిక ప్రయోజనాలు మాత్రం తక్కువ. కాబట్టి దానికి మోకాలి చిప్ప మార్పిడే మంచి ప్రత్యామ్నాయం. అదే ఆసరాగా చేసుకుంటున్న సంస్థలు.. ఈ చికిత్సలో వాడే ఇంప్లాంట్లపై అధిక ధరలను వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. ఇకపై ఆ ధరలకు కళ్లెం పడనుంది. ఆయా సంస్థలు వసూలు చేస్తున్న ధరలకు కేంద్రం పరిమితులు విధించింది. ఇటీవల స్టెంట్ల ధరల రెక్కలను తెంచి అదుపులోకి తెచ్చిన కేంద్రం.. అదే బాటలో మోకాలి చిప్ప ఇంప్లాంట్ల ధరలపైనా పరిమితిని విధించింది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ హామీ ఇచ్చిన మేరకు మాట నిలబెట్టుకున్నారు. ఇకపై నుంచి రూ.1.58 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు ఖరీదయ్యే క్రోమియం కోబాల్ట్ మోకాలి ఇంప్లాంట్‌ను రూ.54,720కే అమ్మాలని జాతీయ ఔషధ ధరల నియంత్రణ మండలి బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఈ మోకాలి ఇంప్లాంట్లలో 20 రకాలుంటాయని వైద్యులు చెబుతున్నారు. క్రోమియం కోబాల్ట్, ఆగ్జానియం మెటల్, జిమ్మర్ తదితర వేరియంట్లు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ కేర్ ఆస్పత్రి వైద్యులు మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి చెబుతున్నారు. వాస్తవానికి ఇంప్లాంట్‌కు రూ.65 వేల నుంచి రూ.80 వేలే ఖర్చవుతుందని, దానికి ఇతర ఖర్చులు కలుపుకొని 2.5 లక్షల దాకా దాటుతుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వేరియంట్లతో పోలిస్తే క్రోమియం కోబాల్ట్ రకానికి 10 వేలు ఎక్కువ ధర ఉంటుందని చెబుతున్నారు.

'డ్రగ్స్'పై విచారణ కొనసాగుతోంది

• **ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్**



కలెక్టరేట్(వరంగల్ అర్బన్): తెలుగు సినీ ఇండస్ట్రీని కుదిపేసిన డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతోందని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్ స్పష్టం చేశారు. ఇప్పటికే 11మందిపై కేసులు పెట్టామని, 22మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. బుధవారం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ కేసుతో సంబంధమున్న వారికి ఇంకా నోటీసులు జారీ చేస్తున్నామని చెప్పారు. వారానికి ఒక కేసు చొప్పున ఆధారాలు సేకరిస్తున్నామని, పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం నవంబర్ చివరిలో గాని డిసెంబర్ 15వ తేదీ నాటికి 11 మందిపై చార్జ్ షీట్ సిద్ధం చేస్తామని వెల్లడించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాను గుడుంబా రహితంగా మారుస్తామని పేర్కొన్నారు.

గడువులోగా మేడిగడ్డ పనులు పూర్తి

• **సీఎంవో అడిషనల్ సెక్రటరీ స్మితాసభర్వాల్ ఆదేశం**

మహదేవపూర్ : జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మితమవుతున్న మేడిగడ్డ బ్యారేజీ పనులను సీఎంవో అడిషనల్ సెక్రటరీ స్మితా సభర్వాల్ బుధవారం సమీక్షించారు. మేడిగడ్డ బ్యారేజీ క్యాంపులో ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్యారేజీ నిర్మాణ స్థలం మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండడంతో బ్యారేజీ భద్రతకు చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారని, నిర్ధేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



మేడిగడ్డ పనులను పరిశీలిస్తున్న స్మితా సభర్వాల్

విద్యారంగ సమస్యలపై పోరాటం

• **ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ**

హైదరాబాద్: విద్యారంగ సమస్యలు, ఉద్యోగాల భర్తీ, తదితర అంశాలపై పోరాటం ఉధృతం చేయాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (డీఎస్ఓ) రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఆయా అంశాలపై చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఆందోళనలు, పోరాటాల గురించి కార్యవర్గంలో చర్చించింది. ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో, సూర్యాపేటకు చెందిన అనంతుల మధు రాష్ట్ర కార్యదర్శిగా, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. విద్య వ్యాపారంగా మారడాన్ని అరికట్టేందుకు పోరాడాలని ఆగస్టు 15న జరిగిన కార్యవర్గ సమావేశంలో తీర్మానించింది. టీఆర్ఎస్ ప్రభుత్వం విధానాలపై పోరాడాలని తీర్మానించింది.

కాళేశ్వరం డీపీఆర్ విడుదల చేయాలి: శ్రీధర్‌బాబు

మంథనిరూరల్: కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణంపై ప్రభుత్వం సమగ్ర సమాచారాన్ని విడుదల చేయాలని మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురంలో బుధవారం సుందిళ్ల బ్యారేజీ, పంపుహౌజ్ భూ నిర్వాసితులతో సమావేశమైన ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు సమాచారాన్ని తెలియజేయకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతులకు స్పష్టమైన హామీ లేకుండా భూమిని సేకరిస్తూ అన్యా యం చేస్తున్నారన్నారు. భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

కుమ్మరుల సమస్యలు పరిష్కరించాలి

• **18న రవీంద్ర భారతిలో చైతన్య సదస్సు**

• **కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంత్‌రావు**



మాట్లాడుతున్న కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంత్‌రావు

పంజాగుట్ట: రాష్ట్రంలో కుమ్మరులను బీసీ-బీ గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని తెలంగాణ కుమ్మర సంఘం డిమాండ్ చేసింది. తమ కులానికి చెందిన తాడూరి శ్రీనివాస్‌కు ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు అభినందన సభ, శ్రీనివాస్‌కు సన్మాన సభ, కుమ్మరుల అభివృద్ధికై పలు పథకాలపై అవగాహన, చైతన్య సదస్సును నిర్వహిస్తున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు పేర్కొన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో బుధవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నేతలు మాట్లాడారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో కుమ్మర భవన్ కోసం స్థలాన్ని కేటాయించాలని, ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన కుమ్మరులకు ఫించన్‌లు అందచేయాలని కోరారు. 18న రవీంద్రభారతిలో జరిగే సదస్సులో మంత్రులు ఈటల రాజేందర్, నాయిని, జోగు రామన్న, పద్మారావు, తలసాని పాల్గొంటారన్నారు.

రైలు ఢీకొని 27 గొర్రెలు మృతి

మెట్‌పల్లి: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామశివారులో గూడ్స్ రైలు ఢీకొని బుధవారం 27 గొర్రెలు మృతిచెందాయి. చింతలపేటకు చెందిన ఎర్ర మల్లయ్య తన గొర్రెలను మేతకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపునకు వెళుతున్న గూడ్స్ రైలు చింతలపేట శివారులో గొర్రెలను ఢీకొట్టింది.



మన్సూరాబాద్‌లో బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మహేందర్‌రెడ్డిల కుమార్తె అంజనీ వివాహం అక్షయరెడ్డితో ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. - కొత్తపేట

గోమాతకు అంత్యక్రియలు

రుద్రూరు, ఆగస్టు 16 : నిజామాబాద్ జిల్లా రుద్రూరు హనుమాన్ మందిరానికి చెందిన గోమాత బుధవారం విషపూరిత ఆహార పదార్థాలు తిని మృతి చెందింది. గమనించిన స్థానికులు గోవుకు అంత్యక్రియలు నిర్వహించారు.



గోమాత మృతదేహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

రేంజర్ సదానందచారి సస్పెన్షన్



అశ్వారావుపేట, ఆగస్టు 16: స్వాతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాను ఆవిష్కరించకుండా మద్యం మత్తులో మునిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అచుతాపురం అటవీపరిశోధన కేంద్రం అధికారి సదానందచారిపై సస్పెన్షన్ వేటు పడింది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సదానందచారి తన కార్యాలయంలో జెండా ఎగరేయకుండా బెల్ట్‌షాపులో మద్యం తాగుతూ జెండాను ఎగురవేయకపోవడం పెద్ద నేరం కాదని వ్యాఖ్యానించారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురిచతమైంది. దీనికి స్పందించిన వరంగల్ డీఎఫ్ఓ పురుషోత్తం అచుతాపురం పరిశోధన కేంద్రం రేంజ్ అధికారి సదానందచారి సస్పెన్షన్‌కు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీంతో అధికారులు సదానందచారిని సస్పెండ్ చేశారు.

పాలమూరు ప్రభుత్వాసుపత్రి సిబ్బందిపై వేటు

• **కలెక్టర్ రొనాల్డ్ రాస్‌ఆకస్మిక తనిఖీ**

• **43 మంది డాక్టర్లకు నోటీసులు**

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ రొనాల్డ్ రాస్ బుధవారం తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్‌లో పని చేసే వార్డు బాయ్‌లు డబ్బులు తీసుకుంటున్నారని రోగుల బంధువులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ అక్కడి వార్డ్‌బాయ్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నుంచి డబ్బులు వసూలు చేయడానికి సిగ్గుగా లేదా? అంటూ మండిపడ్డారు. డ్యూటీలో ఉన్న ముగ్గురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని విధుల్లోంచి తొలగించారు. ఒక రెగ్యులర్ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి సంబంధించి దగ్గు టానిక్ బయట తెచ్చుకోవడానికి వార్డు నర్సు చీటీ రాసి ఇచ్చింది. దీనిపై ఆరా తీయగా, ఆ మందులు ఆసుపత్రిలో ఉన్నప్పటికీ బయటికి రాసి ఇవ్వడంతో నర్సును కూడా విధుల నుంచి తొలగించారు. ఇకపై మందులు బయటకు రాయడం.. లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్ల వద్ద రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపే బోర్డులు రాయించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా కొత్తగా మెడికల్ కళాశాలకు వచ్చిన 43 మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష ఉండగా ఒక్కరు కూడా హాజరుకాకపోవడంతో వారందరికీ నోటీసులు జారీ చేసి, డీఎంఈకి సిఫారసు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



నర్సును ప్రశ్నిస్తున్న కలెక్టర్

టీడీపీ కార్యకర్త హత్య

• **కొట్టి చంపిన ఎన్డీ చంద్రన్న వర్గం సభ్యులు**



రాయలభాస్కర్

పాల్వంచ రూరల్, ఆగస్టు 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నర్సంపేటలో రాయల భాస్కర్(55) అనే టీడీపీ కార్యకర్తను బుధవారం ఎన్డీ చంద్రన్నవర్గం హత్య చేసింది. వివరాలిలా ఉన్నాయి. రాయలభాస్కర్ టీడీపీ క్రియాశీలక కార్యకర్త. సీపీఐ ఎంఎల్ ఎన్డీ చంద్రన్న వర్గానికి సానుభూతిపరుడిగా ఉన్నాడని సమాచారం. పోడు భూములు, ట్రాక్టర్ కిరాయిల విషయంలో సమీపంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ గొత్తి కోయలతో వివాదాలున్నాయి. దళ కమాండర్ రవి అతనిని పలుమార్లు హెచ్చరించినట్లు తెలిసింది. అతను పద్ధతి మార్చుకోకపోవటంతో 10మంది దళ సభ్యులు, 10మంది గొత్తికోయలు కలిసి వెళ్లి తీవ్రంగా కొట్టారు. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి పోయిన భాస్కర్‌కు మంచినీళ్లు కూడా ఎవరూ పోయవద్దని హెచ్చరించారు. గిరిజనులపై పెత్తనం చెలాయిస్తే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరికలు చేశారు. దళం సభ్యులు అక్కడ నుంచి వెళ్లిపోయి న తర్వాత గ్రామస్థులు భాస్కర్‌ను ఆసుపత్రికి తీసుకువెళ్దామని ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలిసి పోలీసు బలగాలు చేరుకున్నాయి. అటవీ ప్రాంతంలో గాలింపు జరుపుతున్నాయి.

భద్రాద్రిలో వధూవరులకు చేదు అనుభవం

• **ఆలయంలో పెళ్లికి నిరాకరించిన అధికారులు**

భద్రాచలం: భద్రాద్రి రామయ్య సన్నిధిలో వివాహం చేసుకునేందుకు వచ్చిన మరో జంటకు చేదు అనుభవం ఎదురయింది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన వధూవరులను భద్రాద్రి రామాలయ ప్రాంగణంలో వివాహం చేసుకునేందుకు అనుమతించని దేవస్థానం అధికారులు, తాజాగా మరో జంటకు పెళ్లి చేసుకునేందుకు అనుమతివ్వలేదు. దీంతో వారు మనో వేదనకు గురయ్యారు. ఏపీలోని కర్నూలుకు చెందిన నరేష్‌బాబు-శివ పార్వతి భద్రాద్రిలో పెళ్లి చేసుకుందామని బుధవారం వచ్చారు. వారితో పాటు సుమారు 50 మంది బంధువులు భద్రాద్రి చేరుకొన్నారు. ఈక్రమంలోరామాలయ ప్రాంగణంలో వివాహం చేసుకునేందుకు దేవస్థానం అధికారులను సంప్రదించగా.. ఇక్కడ కుదరదు, తానీషా కల్యాణ మండపానికి వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. వారు అక్కడికి వెళ్లగా.. రూ.2,500 చెల్లిస్తేనే పెళ్లి చేసుకోవచ్చు అని సమాధానం వచ్చింది. అంత మొత్తం చెల్లించలేక తహసీల్దారు కార్యాలయం సమీపంలోని కోదండ రామాలయంలో వివాహం చేసుకున్నారు. కాగా భక్తులు అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

పుష్ పుల్ రైలులో మరుగుదొడ్లు

• **లోకల్ ట్రైన్‌లో తొలి ప్రయోగం**

మహబూబాబాద్ అగ్రికల్చర్: పుష్ పుల్ రైలులో వెళ్లే ప్రయాణికుల సమస్యలు తీరనున్నాయి. కాజీపేట నుంచి విజయవాడ మధ్య నడిచే ఈ రైలులో నూతనంగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. లోకల్ రైళ్లలో మరుగుదొడ్డి సౌకర్యం కల్పించడం ఇదే ప్రథమం. పుష్‌పుల్‌లో ఇప్పటి వరకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. గతంలో కేసముద్రంకు చెందిన ఓ వ్యక్తి మూత్ర విసర్జన కోసం రైలు దిగి, కదులుతున్న పుష్‌పుల్ రైలు ఎక్కుతూ చక్రాల కింద పడి మరణించాడు. ఇలాంటి ఘటనలు జరుగుతుండడంతో ప్రయాణికుల ఇబ్బందులను ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రైల్వే అధికారులు మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.



పర్యవేక్షిస్తున్న అధికారులు, నదిలో బాలికల కోసం గాలిస్తున్న దృశ్యం

ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికల గల్లంతు

మహదేవపూర్: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికలు బుధవారం సాయంత్రం గల్లంతైనట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారు. భూపాలపల్లికి చెందిన స్వప్న(15), మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన వెంకటమ్మ(14) అలియాస్ తిరుపతమ్మతోపాటు మరొకరు బట్టలు ఉతుక్కుని, స్నానం చేసేందుకు ప్రాణహిత నదికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు స్వప్న, వెంకటమ్మ నదీ ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు తెలిపారు. కాగా, వీరి కోసం మహారాష్ట్ర పోలీసులు పడవల సహాయంతో నదిలో గాలిస్తున్నారు. వీరిరువురు గ్రామాల్లో తిరుగుతూ వంటపాత్రలు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే బతుకుదెరువు కోసం మహారాష్ట్రలోని సిరొంచ ప్రాంతంలో సంచరించి బుధవారం సాయంత్రం సిరొంచ సమీపంలోని ప్రాణహిత నదీ తీరంలో స్నానం చేస్తూ గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.

బారులో.. బాస్

• **గుడ్లు, కోడికూర సరఫరా చేసే వారితో మందు పార్టీలు**

• **వెలుగులోకి వచ్చిన మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి లీలలు**

నాగర్‌కర్నూల్: జిల్లాలో ఆయన ఓ ప్రధాన అధికారి. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం పట్టించుకోవాల్సిన గురుతరమైన బాధ్యత ఆయనది. జిల్లావ్యాప్తంగా మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడాల్సిన సదరు అధికారి తరచుగా మద్యం పార్టీల్లో మునిగితేలుతున్నారు. జిల్లాలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లకు గుడ్లు, చికెన్ సరఫరా చేసే వ్యక్తులతో బార్లలో మందు పార్టీలు చేసుకుంటున్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఒక బారులో గుడ్లు, చికెన్ సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సప్తగిరి బహిరంగంగానే పార్టీ చేసుకున్నారు. దీని గురించి ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలియడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలులో కూడా భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. సదరు స్కూళ్లకు గుడ్లు, చికెన్ సరఫరా చేసే కాంట్రాక్టులను తనకు నచ్చిన వ్యక్తులకు ధారాదత్తం చేసినట్లు ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదులు వెళ్లాయి.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కల్లూరు, ఆగస్టు 16: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం గ్రామంలో విద్యుదాఘాతంతో రైతు మృతిచెందాడు. గ్రామానికి చెందిన కట్టా శ్రీనివాసరావు(36) బుధవారం సాయంత్రం వరి పొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ మోటార్ స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన కల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించి మృతిచెందాడు.

రూ.కోటి విలువైన ఐకేపీ ధాన్యం సీజ్

ధాన్యంపై 75 లక్షల లోన్.. హుజూర్‌నగర్‌లో రైస్ మిల్లర్ చేతివాటం

హుజూర్‌నగర్, ఆగస్టు16 : ప్రభుత్వం ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యంపై కొంతమంది మిల్లర్లు బ్యాంకులను మోసగించి రుణాలు తీసుకున్నారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 2014-15లో మేళ్లచెరువులోని లక్ష్మీ శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్లుకు సుమారు రూ.కోటి విలువగల ఐకేపీ ధాన్యాన్ని కొనుగోలుచేసి అప్పగించారు. మిల్లర్ మూడేళ్లుగా దీన్ని ప్రభుత్వానికి లెవీ పెట్టడంలేదు. దీంతో రైస్ మిల్లు యజమానులు వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేశారు. వారు స్పందించకపోవడంతో క్రిమినల్ కేసులు పెట్టారు. దీంతో వారిని పోలీసులు అరెస్ట్ చేసిరిమాండ్‌కు తరలించారు. ధాన్యాన్ని మిల్లర్లు హుజూర్‌నగర్‌లోని శ్రీలక్ష్మీ గణపతి గోదాంలో నిల్వ చేశారు. ధాన్యంపై మిర్యాలగూడలోని ఓ బ్యాంక్‌లో శ్రీనివాసరెడ్డి రూ.45 లక్షలు, అతడి తమ్ముడు కొండారెడ్డి రూ.25లక్షల లోన్ తీసుకున్నారు. విషయం తెలుసుకున్న వెంకటరెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం తో బుధవారం లక్ష్మీగణపతి గోదాంలో తనిఖీలు చేశా రు. రూ.కోటి విలువైన ధాన్యం ఉన్నట్లు గుర్తించి, గోదాంను సీజ్ చేశారు.



గోదాంలో ధాన్యం పరిశీలిస్తున్న డీఎం రాంపతి

యుద్ధానికి సిద్ధం!

కాంగ్రెస్ పునరుజ్జీవం కర్ణాటక నుంచి ఖాయమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢంకా బజాయించి చెబుతున్నారు. పంజాబ్ మినహా పెద్దరాష్ట్రాలేవీ తన ఏలుబడిలో లేని కాంగ్రెస్‌కు వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో కర్ణాటకలో మరోమారు నెగ్గడం ముఖ్యం. తమిళనాడులో జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన 'అమ్మ' క్యాంటీన్ల తరహాలో బుధవారం కర్ణాటకలో ఇందిరమ్మ క్యాంటీన్లు ఆరంభమైనాయి. కాంగ్రెస్ వెలిగిపోతున్న రోజుల్లో అయితే వీటిని ఆ రాష్ట్రమంత్రులో, మహా అయితే ముఖ్యమంత్రో ఆరంభించేవారు. కానీ, ఇప్పుడు సాక్షాత్తూ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడే తరలివచ్చారు. వీటిని అమ్మక్యాంటీన్లంటూ వ్యాఖ్యానించి రాహుల్‌గాంధీ తన నాయనమ్మ ఇందిర బదులుగా పొరుగింటి జయలలితను అందరికీ గుర్తుచేసిన పొరపాటును అటుంచితే, ఏడాది ముందునుంచే రాష్ట్ర కాంగ్రెస్‌ను ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేయడంలో సిద్ధరామయ్య వేసిన మరొక అడుగు ఇది. బీజేపీని ఎదుర్కొనే లక్ష్యంతో ఆయన వేస్తున్న ఎత్తుగడలు అనేకం నిజానికి ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఈ ఎత్తులన్నీ బీజేపీని చిత్తుచేస్తాయా లేదా అన్నది వేరే సంగతి కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రుల్లో అరుదుగా కనిపించే స్వతంత్ర వ్యూహరచన, దూకుడు ఈయనలో కనిపిస్తుండటం విశేషం.

అధినాయకత్వమే అంతా చూసుకుంటుందన్న భావన కాంగ్రెస్ నాయకుల్లో అధికం. అది నిస్తేజమో, విశ్వాసమో తెలియదు కానీ, కాంగ్రెస్ అధిష్ఠానం కనుసైగ లేనిదే గడపదాటని ముఖ్యమంత్రులు ఆ పార్టీలో అధికం. ఇప్పుడు పార్టీయే పతనావస్థలోకి జారిపోతూ, అధినాయకత్వం అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నందున రాష్ట్రంలో పార్టీని రక్షించాల్సిన బాధ్యత పూర్తిగా సిద్ధరామయ్య స్వీకరించినట్లు కనిపిస్తున్నది. రాష్ట్రాన్ని అప్పనంగా అప్పగించేయకుండా, శక్తిమేర బీజేపీతో యుద్ధం చేయడానికి ఆయన సిద్ధపడుతున్నారు. ఆ పార్టీని ఢీకొట్టడానికి వేస్తున్న ఎత్తుగడలు ఎదుటిపక్షాన్ని ఇప్పటికే ఆత్మరక్షణలో పడేశాయి. ప్రతి రాష్ట్రానికీ ఓ జెండా ఉంటే తప్పేమిటంటూ కర్ణాటకకు ప్రత్యేక జెండా వివాదాన్ని రాజేశారు ఆయన. బెంగుళూరు మెట్రో బోర్డుల్లో హిందీని వ్యతిరేకించడం, కన్నడ సంస్కృతిని చులకన చేయవద్దంటూ కన్నడేతరులను హెచ్చరించడం, స్థానికులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో శ్రద్ధపెట్టడం, కొన్ని ఉద్యోగాలకు కన్నడ రావాల్సిందేనని శాసనాలు చేయడం వంటి ఎత్తుగడలు కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు తెలియనివి. హిందూ జాతీయత పేరిట దూసుకొచ్చే బీజేపీని కన్నడ ఉపజాతీయతతో ఎదుర్కోవాలని ఆయన నిశ్చయించుకున్నట్లు కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా హిందీని రుద్దే ప్రయత్నాల్లో ఉన్న బీజేపీని ఇలా కన్నడ జాతీయతతో బలహీనపరచడానికి చేసే ప్రయత్నాలను బహిరంగంగా కాదనలేని స్థితిలో బీజేపీ ఉన్నది. ఎస్.ఎమ్. కృష్ణ వంటి సీనియర్ నాయకులు పార్టీని వదిలేసిన నేపథ్యంలో, కాంగ్రెస్‌ను నిలబెట్టాలంటే బీజేపీ దారిలోనే ఎదురుగా నడవాలన్నది సిద్ధరామయ్య ఆలోచన. నాలుగేళ్ళుగా ఆయన తన పాలనలో ప్రజలకు మేలుచేసినా, లేకున్నా, కన్నడ జాతీయత పేరిటా, కన్నడిగుల ఆత్మగౌరవం పేరిట ఆయన చేసే విన్యాసాలను తట్టుకోవడం బీజేపీకి కష్టమే.

కర్ణాటకలోని బలమైన లింగాయత్‌ల విషయంలో సిద్ధరామయ్య వేసిన అడుగు బీజేపీని ఆత్మరక్షణలో పడవేసింది. లింగాయత్‌లను ప్రత్యేక మతంగా గుర్తించాలన్న డిమాండ్ నిజానికి కొత్తదేమీ కాదు. లింగాయత్ పీఠాధిపతులు కొందరు బసవన్న విశిష్ఠతను చాటిచెప్పే క్రమంలోనూ, తమది హిందూ మతానికి భిన్నమైన రాడికల్ మతంగానూ, తమది విప్లవాత్మకమైన సంస్కరణ యుతమైన మార్గమని వక్కాణించే క్రమంలో వేరుమతంగా గుర్తించాలన్న డిమాండ్ అడపాదడపా చేస్తూ వచ్చారు. గతనెలలో అటువంటి ఒక సందర్భాన్ని తెలివిగా అందిపుచ్చుకున్న సిద్ధరామయ్య, లింగాయత్‌లు కలసికట్టుగా ఈ ప్రతిపాదన ముందుకు తెస్తే, దానిని వేరుమతంగా గుర్తించే ప్రక్రియ మొదలెడతానని ప్రకటించారు. ఈ ప్రకటన బీజేపీనీ, దాని లింగాయత్ నాయకుడు యడ్యూరప్పనూ ఉక్కిరిబిక్కిరి చేస్తుండగానే, సిద్ధరామయ్య మంత్రివర్గంలోని ఐదుగురు లింగాయత్ మంత్రులు ఏకాభిప్రాయాన్ని సాధించడానికంటూ రంగంలోకి కూడా దిగారు. లింగాయత్ జనాభా అందరూ అనుకున్నట్టు 17 శాతం కాదు, 9 శాతం మాత్రమేనని ఇంకా వెలుగుచూడని ఇటీవలి సర్వే ఒకటి తేల్చిందట. ఆ లెక్కలు అటుంచితే, లింగాయత్‌లు ప్రధాన ఓటుబ్యాంకుగా ఉన్న తన ప్రధాన ప్రతిపక్షాన్ని సిద్ధరామయ్య ఇలా మైనారిటీ మతం స్థాయికి కుదించివేసే విన్యాసం చేయబోతున్నట్టు లెక్క. మొత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేయవలసిన ఒక హిందూత్వ పార్టీ, దాని హిందూత్వ నాయకుడు, దాని లింగాయత్ ఓటు బ్యాంకు మిగతా హిందూ సమాజంపై ప్రభావం చూపలేకుండా పరిమితమైపోతున్నట్టు లెక్క. ఈ వేరుమతం ఆలోచన ఆచరణలోకి వచ్చినా రాకున్నా సిద్ధరామయ్య వ్యూహం ఇప్పటికే రాబోయే ఎన్నికల్లో ఎంతో కొంత ప్రభావం చూపకపోదు. అది విపక్షాన్ని చీల్చడమే కాక, ఈయన పక్షాన మొగ్గేవారిని కూడా తయారుచేస్తుంది. హిందూమతం నుంచి వేరుపడాలని కోరుకొనే ఒక బలమైన వర్గాన్ని ఆధారంగా చేసుకొని అధికారంలోకి రావాలనుకొనే బీజేపీకే ఈ ప్రతిపాదన వల్ల నష్టం తప్ప ఆ ఓటుబ్యాంకును ఎప్పుడో వదులుకొన్న కాంగ్రెస్‌కు దీనివల్ల పోయిందేమీ లేదు. లింగాయత్‌ల మనసు గెలవందే విజయం సాధించడం కష్టమనీ, యెడ్యూరప్ప పునఃప్రవేశంతో విజయావకాశాలు మరింత కుంచించుకుపోయాయని అనుకుంటున్న తరుణంలో సిద్ధరామయ్య మతాన్ని మతంతోనే చీల్చే ప్రయత్నం ఒకటి చేశారు.

మాకూ ఓ జెండా అంటూ దాని ఎజెండాను నిర్ధారించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం, రాష్ట్ర జెండా పేరుతో ఇప్పటికే వీధుల్లో ర్యాలీలు జరగడం చూస్తుంటే సిద్ధరామయ్య వ్యూహాలు ఎంతోకొంత పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నది. కన్నడభాష, కన్నడిగుల ఆత్మగౌరవం, కన్నడేతరుల చిన్నచూపు ఇత్యాది అంశాల చుట్టూ ఆయన ఉప జాతీయతావాదం సాగుతున్నది. ఏకరూప జాతీయవాదంతో దేశాన్ని చుట్టేయాలనుకుంటున్న బీజేపీని ఎదుర్కొనడానికి సిద్ధరామయ్య కొన్ని ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తున్నమాట నిజం. కత్తిని చీల్చడానికి కత్తి ఉపకరించవచ్చును కానీ, పొరపాటు జరిగితే దానిని ప్రయోగిస్తున్న వారి కుత్తుకే తెగిపడుతుందని గ్రహించడం అవసరం.

వక్రభాష్యాలతో సంకల్పం సడలదు!

'బీజేపీ చరిత్రను వక్రీకరిస్తున్నది. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి అనుకూలంగా పనిచేసిన వారిని జాతీయ నేతలని చిత్రీకరిస్తున్నది' అని కాంగ్రెస్ సీనియర్లు చేస్తున్నవాదన వింతగా ఉన్నది. ఇంతా చేసి వారి బాధ ఏంటంటే ప్రధానమంత్రి గారు క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవ సందర్భంగా పార్లమెంటులో చేసిన ప్రసంగంలో నెహ్రూ పేరును ప్రస్తావించకపోవడం. అది యాదృచ్ఛికంగా జరిగిన విషయంగా భావించకపోగా అదేదో బ్రహ్మ హత్యా పాతకమంతటి నేరంగా, ఘోరంగా ప్రచారం చేయటం వారి భావ దారిద్ర్యానికి నిదర్శనం. అసలు, నిజమైన స్వాతంత్ర్య యోధులను, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని అనేకమందిని విస్మరించి నెహ్రూ–గాంధీ కుటుంబాల పేర్లను మాత్రమే ప్రచారం చేయడం, ఇక మరెవ్వరూ స్వాతంత్ర్య సేనానులు కానట్టుగా కీర్తించడంలో కాంగ్రెస్ నేతలకెవ్వరూ సాటిలేరు.

'చరిత్రంతా నెహ్రూ–గాంధీ మయంగా చేసిన కాంగ్రెస్ పెద్దలకు ఈ విషయంలో మరెవ్వరికైనా విమర్శించే అర్హత ఉందా? నెహ్రూ కుటుంబ భజనలో ఆరితేరి, ఆసాంతం మునిగి తేలుతున్న మీకు ఇతరుల త్యాగాలెన్నడైనా గుర్తుకువచ్చాయా? సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య తిలక్, రామ్ మనోహర్ లోహియా, సుఖ్‌దేవ్, రాజగురు ఇలా పేర్కొంటే ఎందరో. ఎప్పుడైనా వీళ్ళందరినీ ఆయా సందర్భాల్లో సముచితరీతిన స్మరించే ప్రయత్నం చేసారా?

భారతదేశ ప్రస్తుత స్వరూపానికి, సంస్థానాల విలీనానికి కారణభూతుడై నెహ్రూతో సమానంగా దేశ స్వాతంత్ర్యానికి, సమగ్రతకు పాటుపడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు కాంగ్రెస్ ఇచ్చిన గౌరవం, గుర్తింపు ఏపాటిదో తెలియదా? ఆఖరుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు కాంగ్రెస్ ఇచ్చిన గుర్తింపేమిటి? చివరకు ఎన్నికల్లో కూడా ఆయనను ఓడించారు కదా? రోడ్లు, భవనాలు, వంతెనలు, ప్రభుత్వ కార్యాలయాలు, విమానాశ్రయాలు.. ఇలా ఎక్కడపడితే అక్కడ, 'కాదేదీ నెహ్రూ–గాంధీ నామ జపానికనర్హం' అన్న రీతిలో చరిత్రలో ఎక్కడా లేనంతగా నెహ్రూ–గాంధీ కుటుంబ సభ్యుల పేర్లుపెట్టి, భారత దేశ చరిత్రలో మరెవ్వరికీ కీర్తి–ప్రతిష్ఠలు లేకుండా చేసిన ఘనత మీది కాదా?

ప్రధాని ప్రసంగంపై కాంగ్రెస్ వారు చేస్తున్న వక్రభాష్యాలు... స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని భావితరాలందరికీ అందించాలనే ప్రధాని తపనను నీరసపరచలేవు. భారత మాతను ప్రపంచ దేశాల్లో అగ్రభాగాన నిలబెట్టడానికి స్వాతంత్ర్య సేనానుల త్యాగఫలాలను ఉపయోగించాలనే ప్రధాని దృఢ సంకల్పాన్ని బలహీనపరచలేవు. దేశ ప్రజలకు వారు కోరుకున్న అభివృద్ధిని, సమర్థ పాలనను అందించాలనే తృష్ణను తగ్గించలేవు.

జాతీయవాద స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనాలైన పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, కశ్మీర్ ఈ దేశంలో అంతర్భాగం, దానికి ప్రత్యేక ప్రతిపత్తి అక్కరలేదని నినదించి ఆ కార్యసాధనలో అమరుడైన శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి మీరిచ్చిన విలువ ఏపాటిది? గుర్తింపు ఎక్కడిది?

ఈ మధ్యన కాంగ్రెస్ నాయకులు ఒక కొత్త రాగం అందుకున్నారు. అదేంటంటే స్కూళ్ళలో వందేమాతరం పాడటం తప్పనిసరి అని కొన్ని రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఆదేశిస్తే అదేదో నేరమైనట్లు, ప్రభుత్వాలను నిందిస్తున్నారు. ఆర్‌ఎస్సెస్ ఆదేశిస్తేనే ఆయా ప్రభుత్వాలు ఆదేశాలిచ్చాయని అంటున్నారు. అసలు స్వాతంత్ర్య సాధనలో భాగమే కాని సంఘ్‌పరివార్ నేపథ్యమున్న వాళ్ళు జాతీయ జెండాపైన, గీతాలాపన పైన ఇంత ప్రేమ ఎలా చూపిస్తారని దీర్ఘాలు తీస్తున్నారు.

ఇక విదేశీ భావజాల శూరులైన కమ్యూనిస్టులైతే అసలు దేశభక్తులే వాళ్ళన్నట్టు ఫికర్ ఇస్తున్నారు. ఇక లాలూ ప్రసాద్‌లు, మమతా బెనర్జీ తదితరుల సంగతి చెప్పనక్కర్లేదు. ఇదెక్కడి చోద్యమో అర్థం కావట్లేదు. అసలు నేటి కాంగ్రెస్ స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి కాంగ్రెస్ కాదు. ఇది ఇందిర కాంగ్రెస్. ఆనాటి కాంగ్రెస్‌లో స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్న వారందరూ దాదాపుగా సభ్యులే. స్వాతంత్ర్య సముపార్జనకు అదొక వేదిక. వ్యక్తులుగా అందరూ పాల్గొన్నారు. వివిధ సంస్థలు వాటి లక్ష్యాలు వేరైనా స్వాతంత్ర్య పోరాట దిశగా భారతీయులను కర్తవ్యోన్ముఖులను చేయటంలో గణనీయ పాత్ర పోషించాయి. అందులో ఆర్‌ఎస్సెస్ పాత్ర విలువైనది. కానీ ఆర్‌ఎస్సెస్ వాదులెవరూ స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకొనలేదని అవాకులూ చవాకులు పేలుతున్నారు.

పార్లమెంటులో క్విట్ ఇండియా ఉద్యమంపై మోదీ ప్రసంగించిన తీరు అనన్య సామాన్యం. క్విట్ ఇండియా ఉద్యమం స్వతంత్ర భారత సాధన కొరకు జరిపిన ఉద్యమంలో స్ఫూర్తిని రగిలించిన తీరును, వివిధ రకాల ఉద్యమ పంథాలను ఎన్నుకున్న స్వాతంత్ర్యోద్యమ నేతలందరినీ ఒక్కతాటి మీదికి తెచ్చిన వైనాన్ని, మహాత్మాగాంధీ నేతృత్వాన 1942 నుంచి 1947 వరకు అశేష భారతావని అకుంఠిత దీక్షతో, పట్టుదలతో ఉద్యమించి బానిస సంకెళ్ళను తెంచివేసిన అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించిన తీరు అద్భుతం.

అదే తరహాలో నేటి భారతాన్ని 2017 నుంచి 2022 వరకు రాజకీయాలకతీతంగా అందరం ఐక్యంగా కృషిచేసి ప్రపంచ దేశాల్లో ఇండియాను అగ్రగామిగా చేయాల్సిన అవసరాన్ని విశదీకరించిన పద్ధతి అమోఘం. స్వచ్ఛభారత్ మొదలుకొని, జీఎస్టీ, అవినీతిపై పోరాటం, మహిళా సాధికారత, పేదలకు అధికారం, అవకాశాల దిశగా కృషి తదితర అంశాలపై ప్రజాప్రతినిధుల బాధ్యతను గుర్తుచేసిన తీరు, ఖచ్చితంగా భవిష్యత్తుపై సగటు భారతీయుడికి పూర్తి విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఆనాడు గాంధీ నినాదమైన 'కరేంగే యా మరేంగే' స్ఫూర్తితో నేటి పరిస్థితులకు అనుగుణంగా, మోదీ 'కరేంగ్ ఔర్ కర్‌కే రహేంగే' అని పిలుపునిచ్చిన తీరు స్ఫూర్తిదాయకం.

ప్రధాని ప్రసంగంపై కాంగ్రెస్ చేస్తున్న వక్రభాష్యాలు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని భావితరాలందరికీ అందించాలనే ప్రధాని తపనను నీరసపరచలేవు. భారత మాతను ప్రపంచ దేశాల్లో అగ్రభాగాన నిలబెట్టడానికి స్వాతంత్ర్య సేనానుల త్యాగఫలాలను ఉపయోగించాలనే ప్రధానమంత్రి దృఢ సంకల్పాన్ని బలహీనపరచలేవు. దేశ ప్రజలకు వారు కోరుకున్న అభివృద్ధిని, సమర్థ పాలనను అందించాలనే తృష్ణను తగ్గించలేవు.

■ ఆర్. శ్రీధర్ రెడ్డి
బీజేపీ సీనియర్ నాయకులు

వ్యవస్థ తుంచిన 'పసిమొగ్గలు'


మరలిరాలేని దూరతీరాలకు బాల్యంలోనే వెళ్ళిపోవడం ఎంత బాధాకరం... గోరఖ్‌పూర్ బీఆర్‌డీ వైద్యకళాశాల ఆస్పత్రిలో కనీసం 70 మంది బాలలు చనిపోయారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ సరఫరా కొరత వల్లే తమ బిడ్డలు తమకు శాశ్వతంగా దూరమైపోయారని ఆ చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపించారు. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పాలనా యంత్రాంగం ఈ ఆరోపణను అంగీకరించడం లేదు. తీవ్ర వ్యాధుల వల్లే ఆ బాలలు మరణించారని, ఆక్సిజన్ సరఫరా కొరత వల్ల కానేకాదని అధికార యంత్రాంగం గట్టిగా చెబుతోంది. అయితే ఆ అమాయక బాలల మరణానికి అసలు కారణమేమిటో తెలుసుకొనేందుకు యూపీ ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది.

ఆస్పత్రి నిర్వహణా ప్రమాణాలు ఉన్నతస్థాయిలో లేకపోవడమే అసలు ప్రధాన సమస్య. రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి ఆస్పత్రి సదా సర్వసన్నద్ధంగా వుండాలి. సరిగ్గా ఇటువంటి సన్నద్ధతే గోరఖ్‌పూర్ వైద్యకళాశాల ఆస్పత్రిలో లోపించింది. బీఆర్‌డీ ఆస్పత్రి డాక్టర్లు, ఇతర సిబ్బందిలో రోగుల అవసరాల పట్ల సానుభూతి లోపించింది. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రికి వచ్చిన బాలలకు వైద్యం చేయడంలో ఉదాసీన వైఖరితో వ్యవహరించారు. ఫలితమే దేశ ప్రజలను దిగ్భ్రాంతిపరిచిన విషాద ఘటన సంభవించింది. ప్రభుత్వాసుపత్రులలో డాక్టర్లు తాము ఎవరికీ జవాబుదారీ కాదన్న వైఖరితో వ్యవహరిస్తుండడం కద్దు. వారి వైఖరిని అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు సైతం మార్చలేని దుస్థితి మన సమాజంలో నెలకొనివున్నది.

తత్ఫలితంగా ప్రభుత్వాసుపత్రులు అవినీతి కేంద్రాలుగా వర్ధిల్లుతున్నాయి. పాలనాయంత్రాంగపు వైఫల్యానికి అవి తిరుగులేని తార్కాణాలుగా వున్నాయి. ఆక్సిజన్ సిలిండర్లను సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు చెల్లించవలసిన సొమ్మును ఆస్పత్రి నిర్వాహకులు సకాలంలో చెల్లించలేదని మరణించిన బాలల తల్లిదండ్రులు ఆరోపించినట్టు మీడియా వార్తలు తెలియజేశాయి. బహుశా ఆస్పత్రి అధికారుల అవినీతే ఈ విషాదానికి దారితీసి వుండవచ్చు. రాజకీయవర్గాలలో తమకు గట్టి మద్దతు ఉందన్న భరోసాతోనే వారు ఈ అవినీతికి పాల్పడివుంటారని చెప్పవచ్చు. ఏమైనా యదార్థ కారణాలేమిటో సమగ్ర, నిష్పాక్షిక విచారణ మాత్రమే వెల్లడి చేయగలదు.

సుపరిపాలన గురించి రాజకీయవేత్తలు ముఖ్యంగా అధికారంలో వున్న వారు తరచూ మాట్లాడుతుంటారు. యూపీలో ప్రస్తుతం అధికారంలో వున్న వారు, సుపరిపాలనతో ప్రజలకు సంపూర్ణ సంక్షేమం సమకూర్చుతామనే హామీతో ఎన్నికలలో విజయం సాధించారు. ప్రజల సంక్షేమమే అన్ని ప్రభుత్వాల పరమ లక్ష్యం అనడంలో సందేహం లేదు. అయితే వాస్తవాలు విరుద్ధంగా వుంటున్నాయి. సంక్షేమం ప్రజలకు ఆమడ దూరంలో, కాదు, సుదూరంలోనే వుంటున్నది. ప్రజల శ్రేయస్సే తమ విధ్యుక్తధర్మమన్న భావన రాజకీయ నాయకత్వం, పాలనాయంత్రాంగం మధ్య సంబంధాలకు ప్రాతిపదిక కానంతవరకు సుపరిపాలన అన్నది అసాధ్యంగానే వుండిపోతుంది. ప్రజాసమస్యలను పరిష్కరించే విషయంలో అభివృద్ధిచెందిన దేశాలలో పలు నూతన భావాలు, సిద్ధాంతాలు అమలులోకి వస్తున్నాయి. వీటిలో ప్రధానమైనది 'పబ్లిక్ ఛాయిస్ థియరీ'. పాలనా యంత్రాంగానికి అపరిమితంగా ఉన్న అధికారాలను పరిమితం చేసి ప్రజలకు సేవలను అందించే వ్యవస్థగా దాన్ని రూపొందించాలని ఈ సిద్ధాంతం నిర్దేశిస్తుంది. మన ప్రభుత్వవ్యవస్థలో ఉన్నత స్థాయిలో ఉన్నవారి మొదలు కింది స్థాయిలో ఉన్న సామాన్య ఉద్యోగుల వరకు తమను తాము, తమ బాధ్యతలను ఎంతో ఎక్కువగా ఊహించుకోవడం పరిపాటి. ప్రజలకు సేవలు సమర్థంగా అందాలంటే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల ఈ ఆలోచనాధోరణిలో మార్పుతీసుకురావలసిన అవసరం ఎంతైనా వున్నది.

పాలనా యంత్రాంగాన్ని నిజమైన ప్రజాసేవా వ్యవస్థగా తీర్చిదిద్దడంలో మన రాజకీయ నాయకత్వం విఫలమవుతోంది. పర్యవసానంగానే సుపరిపాలన అసాధ్యమైపోయింది. మన పాలనావ్యవస్థలలో తక్షణమే మౌలిక మార్పులు తీసుకురావల్సిన అవసరాన్ని బీఆర్‌డీ వైద్యకళాశాల ఆస్పత్రిలో బాలల విషాద మరణాలు ఎత్తిచూపుతున్నాయి. ప్రజలకు నిత్య జీవితంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం విషయమై రాజకీయ నాయకులు హామీలపై హామీలు ఇస్తుంటారు. ఆకర్షణీయమైన వాగ్దానాలతో ప్రజలను ఆకట్టుకోవడం వారికి అలవాటైపోయింది. ఈ ధోరణికి స్వస్తి చెప్పి వాస్తవాలపై తమ దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా వుందన్న విషయం రాజకీయ నాయకులు ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది. తమ వాగ్దానాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్న భావనను రాజకీయ నాయకులు విడనాడాలి.



దురదృష్టవశాత్తు ప్రధానస్రవంతి మీడియా సైతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు కాకుండా రాజకీయ నాయకుల వాగ్దానాలకే అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ కారణంగానే సత్యాలకు కాకుండా అసత్యాలకే ప్రాధాన్యం లభిస్తోంది.

గోరఖ్‌పూర్ బాలల మరణాల విషయంలో కూడా ఇదే ధోరణి వ్యక్తమవుతున్నది. ఆక్సిజన్ సిలిండర్ల కొరత కారణంగా ఈ విషాదాలు చోటుచేసుకోలేదని ఆస్పత్రి అధికారులు చెబుతున్నప్పటికీ వారు అనేక వాస్తవాలను దాచిపెట్టారన్నది స్పష్టం. ఆ వాస్తవాలు వెల్లడి కాకుండా కూడా తగు జాగ్రత్తలు తీసుకున్నారని మరి చెప్పనవసరం లేదు. అయితే ఆక్సిజన్ కొరత వల్లే తమ చిన్నారులు మరణించారని ఆ బాలల తల్లిదండ్రులు నిండు విశ్వాసంతో వాదిస్తున్నారు.

గోరఖ్‌పూర్ బాలల మరణాల నుంచి ఒక తీవ్ర ప్రశ్న ఉద్భవించింది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలపై ఆ విషాద మరణాలు చూపే ప్రభావానికి సంబంధించింది. ప్రభుత్వ బడుల్లో చదువుకొనేది, ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం చేయించుకునేది ఆర్థిక స్థితిగతులు సజావుగాలేని పేద, మధ్యతరగతి ప్రజలవారేనన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆదాయాలు తక్కువగా వుండడం, ఇతర వనరులు లోపించడం వల్లే వారు ప్రధానంగా ప్రభుత్వ విద్యా, వైద్య సంస్థలపై ఆధారపడుతున్నారు. అయితే మన ప్రభుత్వ వ్యవస్థలలో కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు రాజ్యమేలుతున్న అవినీతి కారణంగా ప్రభుత్వ విద్యాలయాలు, వైద్యశాలల్లో పరిస్థితులు అత్యంత ఘోరంగా ఉన్నాయని మన సమాజంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎన్ఆర్‌హెచ్‌ఎమ్ అవినీతి కేసు ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికీ అందరికీ గుర్తున్నది. రాజకీయ నాయకులు, అధికారులు కుమ్మక్కవ్వడం వల్లే ఆ సంక్షేమ కార్యక్రమం నిరర్థకమైపోయింది. ఆ అవినీతికి పాల్పడిన వారిపై కేసులు ఇప్పటికీ నడుస్తున్నాయి. అయితే వారికి శిక్షలుపడడం ఇంతవరకు జరగలేదు. జరుగుతుందనే ఆశ కూడా లేదు.

ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతికి బాధితులవుతున్నవారు ప్రధానంగా పేదరికంతో కునారిల్లుతున్నవారేనని మరి చెప్పనవసరం లేదు. సమాజంలో తీవ్ర దుర్బల పరిస్థితుల్లో బతుకుతున్న వారు నయా ఉదారవాద విధానాల పర్యవసానాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని గోరఖ్‌పూర్ విషాద ఘటన కూడా గట్టిగా సూచిస్తోంది. విద్య, వైద్య రంగాల్లో నయా ఉదారవాద విధానాలను అంగీకరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పక తప్పదు. ఆ విధానాల ఫలితంగానే ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థలు తామరతంపరగా పుట్టుకొస్తున్నాయి. చదువుకు భారీ ఫీజులను, చికిత్సకు భారీ ఛార్జీలను అవి వసూలు చేస్తున్నాయి. భారీ ఫీజులు, ఛార్జీలను చెల్లించగల ఆర్థిక స్తోమత లేని పేద, మధ్యతరగతి ప్రజలు పూర్తిగా ప్రభుత్వ సంస్థలపై ఆధారపడక తప్పడం లేదు. అయితే ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు పెచ్చరిల్లిపోతున్న సమయంలోనే ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వాసుపత్రులలో ప్రమాణాలు ఘోరంగా దిగజారిపోవడం సంభవించింది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా వివిధ సామాజిక సేవల రంగాలలో పేదలు అమితంగా నష్టపోతున్నారు.

భారత్ తనను తాను సామ్యవాద దేశంగా ప్రకటించుకొంది. అణగారిన, బలహీనవర్గాల వారికి సామాజిక న్యాయం సమకూర్చడానికి అగ్రప్రాధాన్యమిస్తోంది. అయితే గోరఖ్‌పూర్ బాలల మరణాల ఉదంతం ఆ ఆదర్శాలను పరిహసిస్తున్నాయి. ఉన్నత ప్రమాణాలతో కూడిన సేవలను పేదలకు అందించడంలో మన ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నా పేదలకు వివిధ సేవలు అందించే విషయంలో వాటి పనితీరు ఒకే విధంగా ఉంటోంది. ఇదొక బాధాకరమైన వాస్తవం.

మరి ఈ బాధాకరమైన పరిస్థితుల నుంచి పేదలు బయటపడేందుకు మార్గాంతరమేమిటి? రాజకీయ నాయకులు, ప్రభుత్వాధికారులు చిత్తశుద్ధితో కలసికట్టుగా ప్రజాశ్రేయస్సుకు కృషి చేస్తే ఆ బాధాకర పరిస్థితులు తొలగిపోగలవని నమ్మకంగా చెప్పవచ్చు. అయితే రాజకీయవేత్తలు ఎంతకూ ఆకర్షణీయమైన హామీలు, నినాదాలు ఇవ్వడానికే పరిమితమవుతున్నారు. రాజకీయ ప్రయోజనాలే వారికి ప్రధానమైపోయాయి. పాలనావ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత పెరగాలి. నాయకులే గాక అధికారులు కూడా ప్రజలకు జవాబుదారీగా వుండాలి. నాయకులు, అధికారుల మధ్య స్వార్థ సంబంధాలను రూపుమాపాలి. రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయాన్ని సాధించేందుకు శ్రద్ధ చూపేలా వారిపై ఒత్తిడి తేవాలి. అప్పుడు మాత్రమే గోరఖ్‌పూర్ విషాదాలు చోటుచేసుకోవనే నమ్మకం పేదలలో ఏర్పడుతుంది. ప్రభుత్వ వ్యవస్థలపై వారికి భరోసా కలుగుతుంది. గోరఖ్‌పూర్ బాలలు తమ తప్పేమీ లేకుండానే మరణించారు. అరచేతిలో స్వర్గం చూపించే రాజకీయ వాగ్దానాలు సర్వసాధారణమైపోయిన సమాజంలో జన్మించడమే వారు చేసిన తప్పు కాబోలు! మానవతకు ఎంత మచ్చ!

■ డాక్టర్ వివేక్ కుమార్ శ్రీవాస్తవ
వైస్ చైర్మన్, సీఎస్ఎస్‌పీ (కాన్పూర్)
(కౌంటర్ కరెంట్స్)

తొలి నాటక కర్త తూము రామదాసు

భారతీయ నాటకానికి సమాంతరంగా తెలంగాణ నాటకం విస్తరించింది. నిజాం రాజ్యంలో భిన్నభాషలు మనుగడ సాగించినట్లే భిన్న భాషా నాటకాలు తెలంగాణ నాటక వికాసానికి బాటలు వేసాయి. 1880–95 ప్రాంతంలో కిర్లోస్కర్ నాట్య మండలి, కేశవరావు ఒడోడేకర్ నాట్యమండలి, సాంగ్లీకార్ నాటక మండలి, పూర్ణ చంద్రోదయ నాట్యమండలి ప్రదర్శించిన నాటకాలు తెలంగాణ సాంప్రదాయ నాటకాలకు కొత్త రంగులద్దాయి. ఆ క్రమంలో తెలంగాణ గడ్డపై 1898లో తూము రామదాసు 'కాళిదాసు' నాటకాన్ని రచించి సురభి నాటక సమాజం ద్వారా ప్రదర్శింపచేసి తెలంగాణలో తొలి నాటక చరిత్రను లిఖితం చేశారు. 19వ శతాబ్దం పూర్వార్ధంలో వరంగల్‌కు చెందిన తూము రామదాసు కవిగా తెలంగాణ సాహితీవనంలో గుబాళించారు.

1856 ఆగస్టు 18న తూము సర్వేశం దంపతులకు వరంగల్‌లోని బాలనగరంలో తూము రామదాసు జన్మించారు. బాల్యం మొత్తం పేదరికంలో సాగింది. కందాళ సింగరాచార్యులు చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారు. సంస్కృతాంధ్ర పండితులు ప్రతాపపురం రంగాచార్యులు వద్ద ఉభయభాషలను చదువుకున్న రామదాసు తర్వాతకాలంలో కవిగా ప్రసిద్ధి పొందారు. ఆయన బాల్యంలోనే రుక్మిణీ కళ్యాణం గేయకావ్యాన్ని రాశారు. ఆ తర్వాత 'గోపికావిలాసము' పద్యకావ్యాన్ని, 'మిత్రవిందోద్వాహం' ప్రబంధాన్ని రచించారు. ఈ కావ్య రచనలు ఆయనలోని సాహిత్యప్రతిభకు పట్టంకడితే, ప్రదర్శనాయుక్తమైన 'కాళిదాసు' నాటకం రామదాసును తెలంగాణలో తొలి నాటకకర్తగా ఆవిష్కరించింది.

1885లో పురుడుపోసుకున్న సురభి నాటక సమాజం 1895లో నిజాం రాష్ట్రంలో అడుగుపెట్టింది. సురభి నాటక వ్యవస్థాపకుడు వనారస గోవిందరావు బృందం 1897లో వరంగల్‌లో నాటకాలు ప్రదర్శిస్తున్న క్రమంలో తూము రామదాసు వారికి 'కాళిదాసు' నాటకాన్ని రాసిచ్చారు. ఈ నాటకాన్ని వనారస గోవిందరావు దర్శకత్వంలో సురభి సంస్థ ప్రదర్శించింది. ప్రముఖ సాహిత్య పరిశోధకులు శేషాద్రి రమణ కవులు 1903లో తూము రామదాసును ప్రత్యక్షంగా కలిసి ఆయన సాహిత్యకృషిని వెలుగులోకి తెచ్చారు. సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ కవులు' గ్రంథంలో రామదాసు సాహిత్యకృషిని పరిచయం చేసారు.

1899లో తూము రామదాసు మద్రాసుకు వెళ్ళి 'కాళిదాసు' నాటకాన్ని పుస్తకంగా తీసుకు వచ్చారు. ప్రస్తుతం 'కాళిదాసు' నాటక ప్రతి అలభ్యం. ఆ తర్వాత రామదాసు 1901లో 'ఆంధ్ర పదనిదానము' నిఘంటువు రచించారు. ఈ గ్రంథాన్ని 1930లో ఆయన కుమారుడు వరదరాజులు ప్రచురించారు. శేషాద్రి రమణ కవులు ముందుమాట రాసి రామదాసు ప్రతిభను వెలుగులోకి తెచ్చారు.

రామదాసు నిజాం ప్రభుత్వంలో అటవీశాఖ ఉద్యోగిగా కొంతకాలం పనిచేసి, ఆ తర్వాత ఆత్మకూరు సంస్థానంలో వెంకటనరసయ్య దేశాయికి సలహాదారుగా వ్యవహరించారు. 1904, నవంబర్ 29న మరణించారు. 'కాళిదాసు' నాటకం తెలంగాణ నాటకరంగంలో తొలి మైలు రాయిగా నిలుస్తుంది.

■ డాక్టర్ జె. విజయ్‌కుమార్జీ
అధ్యక్షులు, తెలంగాణ థియేటర్ రీసెర్చ్ సెంటర్, హైదరాబాదు
(రేపు తూము రామదాసు జయంతి)

ఫెయిల్ చేసే హక్కు మనకు లేదు!

కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి ప్రకాశ్ జవదేకర్ 5, 8 తరగతులలో డిటెన్షన్ విధానం ప్రవేశపెడతామని జూలై 21న లోక్‌సభలో ప్రకటించారు. ప్రస్తుతం దీనిపై చర్చ జరుగుతూంది. నిజానికి సదరు ప్రకటన కన్నా ప్రకటించిన సందర్భం తక్కువ ప్రాధాన్యం కలది కాదు. 2009 ఆగస్టులో చట్టంగా రూపొంది, 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చిన విద్యా హక్కు చట్టానికి ఒక సవరణ తెచ్చే బిల్లుపై మంత్రి సమాధానం చెపుతూ సభకు ఈ 'హామీ' ఇచ్చారు. డిటెన్షన్ విధానంపై చర్చ లేవనెత్తడంతో సవరణ చట్టంపై చర్చ పక్కకు వెళ్ళిపోయింది. అమలులో ఉన్న విద్యాహక్కు చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల కాలంలో అనగా 2015 మార్చి 31 నాటికి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలో విద్యార్థుల నమోదును బట్టి నిర్దేశిత సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకం జరగాలి. అంతేకాదు, వారంతా ఎన్‌సీఈఆర్‌టీ లేదా యస్‌సీఈఆర్‌టీ నిర్ణయించిన విద్యార్హతలు కలిగి ఉండాలి. సదరు గడువును మరి 4 సంవత్సరాలు అంటే 2019 వరకు పెంచడానికే ఈ సవరణ. ఈ సవరణతో పేదలకు, దళితులకు మరి రెండు సంవత్సరాలు ప్రమాణాలు లేని విద్య గ్యారంటీ చేయబడిందని చెప్పవచ్చు.

మానవ వనరుల శాఖా మంత్రి ప్రకాశ్ జవదేకర్ ప్రకటన ప్రకారం డిటెన్షన్ విధానాన్ని అమలు చేసేదీ లేనిదీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకోవాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సభకు వెళ్ళవలసిన అవసరం లేదు. ఒక జీవో విడుదల చేస్తే సరిపోతుంది. దీనర్థం ఏమిటి? నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వాలను నిర్దేశించే అధికారం రాష్ట్ర శాసనసభలకు ఉండదు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతానికి డిటెన్షన్ విధానం అమలుచేసేది లేదని చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెంట్రల్ అడ్వయిజరీ బోర్డు ఆన్ ఎడ్యుకేషన్ (కేబ్) సమావేశాలలో ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. నిజానికి గత సంవత్సరం అక్టోబర్ 25న జరిగిన కేబ్ సమావేశంలో డిటెన్షన్ విధానాన్ని అన్ని రాష్ట్రాల్లో తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అందుకు అనేక ప్రభుత్వాలు అంగీకరించకపోవడంతో అమలు నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వదలివేయబడింది. అయితే, డిటెన్షన్ విధానాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలన్నా లేదా ఆ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయాధికారం కల్పించాలన్నా విద్యా హక్కు చట్టం 16వ సెక్షన్‌కు పార్లమెంటు సవరణ చేయవలసి ఉంటుంది. ఆందుకు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 8న ఒక బిల్లు సిద్ధం చేసింది.

భుక్కల్ కమిటీ అధికార నివేదిక పాస్ అయ్యే బాధ్యత పిల్లలపై పెట్టి, ఫెయిల్ చేసే హక్కు పెద్దలకు కల్పించింది! ఈ డిటెన్షన్ విధానం వలన పేద, దళిత, బడుగు బలహీన వర్గాల వారికి పాఠశాల విద్య కూడా దూరం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. వసతులు, వనరులు కల్పించడంలో ప్రభుత్వాలు, బోధనలో ఉపాధ్యాయులు తమ తమ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని ముందుగా ఆశిద్దాం.

గత ఏడు సంవత్సరాలుగా అమలు జరుగుతూ ఉన్న విద్యాహక్కు చట్టం లోపభూయిష్టం కావడంతో అది ప్రభుత్వం విద్యాసంస్థలను అభివృద్ధి చేయడంలో, ప్రైవేట్ విద్యా సంస్థలను నియంత్రించడంలో విఫలమైన మాట వాస్తవమే గానీ ఆ చట్టంలో కొన్ని మంచి లక్షణాలు కూడా ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం 1) ఉపాధ్యాయులందరూ నిర్దేశిత విద్యార్హతలు కలిగి ఉండాలి, పోస్టులు ఖాళీగా ఉండకూడదు. 2) ప్రజాస్వామిక, లౌకిక పాఠ్యప్రణాళికను అమలుచేయాలి. 3) విద్యార్థులందరికీ ఒకేస్థాయి లిబరల్ సిలబస్ ఉండాలి. 4) మాతృభాషా మాధ్యమాన్నే వీలయినంత వరకూ అమలు చేయాలి. 5) విద్యార్థిని ఏ తరగతిలో కూడా డిటెయిన్ చేయకూడదు, వివిధ సందర్భాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఈ ఐదు చాలా ముఖ్యమైనవే. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో ఉన్న ఈ మంచి లక్షణాలను మిగలనిచ్చేటట్లు లేదు.



నిజానికి విద్యాహక్కు చట్టం (2010) పూర్వం అనేకరాష్ట్రాల్లో నో–డిటెన్షన్ విధానం అమలులో ఉంది. విభజిత పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో 1971 నుంచి నో–డిటెన్షన్ విధానం అమలులో ఉంది. సవరించబడిన జాతీయ విద్యావిధానం (1986/1992), జాతీయ విద్యాప్రణాళిక (2005) కూడా నో–డిటెన్షన్ విధానాన్నే సిఫారసు చేసాయి. నో–డిటెన్షన్ విధానమే అమలుజరుగుతూ వచ్చింది. పేరొందిన ముదలియార్, కొఠారీ కమిషన్‌లు కూడా నో–డిటెన్షన్ పాలసీనే సిఫారసు చేసాయి. నో–డిటెన్షన్ విధానం వలన విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని ఇంతవరకు ఏ కమిషన్ చెప్పలేదు. భుక్కల్ కమిటీ సమావేశంలో తన నివేదిక నుంచి అప్పటి కేంద్ర మానవవనరుల శాఖ పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ యం. ఆరిజ్ ఎహ్మద్ 'అభ్యసనానికి డిటెన్షన్ విధానం సహకరిస్తుందని ఇంతవరకు ప్రచురించబడిన ఏ ఒక్క రుజువు కూడా ప్రపంచంలో లేదని' చెప్పాడు (గీతాభుక్కల్ నివేదిక పుట 175). అగ్రగామిగా ఉన్న జపాన్ మరెన్నో దేశాలు నో–డిటెన్షన్ విధానాన్నే అమలుచేస్తున్నాయి. యునెస్కో శాస్త్రీయ అధ్యయనాలు నో–డిటెన్షన్ విధానాన్నే నిర్దేశించాయి. ఈ విషయాలన్నింటినీ గీతాభుక్కల్ కమిటీ విస్తారంగా నమోదుచేసింది.

కేంద్ర ప్రభుత్వం 2012లో అప్పటి హర్యానా విద్యాశాఖామాత్యులు గీతా భుక్కల్ అధ్యక్షతన సెంట్రల్ అడ్వయిజరీ బోర్డు ఆన్ ఎడ్యుకేషన్ (కేబ్) ద్వారా పరీక్షావిధానంపై ఒక అధ్యయన సంఘాన్ని నియమించింది. ఆ సంఘం 2014 ఆగస్టులో తన నివేదికను కేబ్‌కు సమర్పించింది. ఆనాడు కాంగ్రెస్ వేసిన కమిటీ ఈనాడు బీజేపీ అవసరానికి చేతికందింది. కేంద్రప్రభుత్వం విద్యాహక్కు వాస్తవీకరణను, విస్తరణను పక్కన పెట్టి పరీక్షా విధానానికి చర్చను పరిమితం చేస్తూంది. పాఠశాల పరిస్థితులను క్రోడీకరిస్తూ భుక్కల్ కమిటీ నివేదిక (2014): 'ప్రస్తుతం ఆచరించబడుతున్న బోధన – అభ్యసన పద్ధతులు, ఉపాధ్యాయ విద్యలో లోపభూయిష్టమైన విద్యావస్తువు, ఉపాధ్యాయుల నైపుణ్యాల పరిమితి, తగిన స్థాయిలో లేని విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి, బోధన – అభ్యసన సామాగ్రి, మౌలిక వసతులు, విద్యార్థుల గైరుహాజరు నో–డిటెన్షన్ విధానం అమలుకు అవసరమైన వ్యవస్థను కల్పించలేవు' అని పేర్కొంటుంది. నో–డిటెన్షన్ విధానం సరియైనది కాదని కమిటీ ఎక్కడా చెప్పలేదు. నో–డిటెన్షన్ విధానం అమలుచేయడానికి అవసరమైన పరిస్థితులు లేవని మాత్రమే చెప్పింది.

ఆశ్చర్యకరమైన విషయమేమంటే, నో–డిటెన్షన్ పాలసీ అమలు చేయడానికి అవసరమైన పరిస్థితులు కల్పించాలని సిఫారసు చేయడానికి బదులు పరిస్థితులు సరిగా లేవు కాబట్టి నో–డిటెన్షన్ పాలసీ రద్దుచేయాలని సదరు నివేదిక ప్రతిపాదించింది. నిజానికి కమిటీ లేవనెత్తిన సమస్యలేవీ పరిష్కరించలేనివి కావు. అవసరమైన వసతులు, వనరులు కల్పించకుండా నిరంతరాయ సమగ్ర మూల్యాంకనం స్థానంలో డిటెన్షన్ విధానాన్ని తీసుకొస్తే సమస్య ఎలా పరిష్కారమవుతుంది? పాఠం చెప్పకుండా భయపెడితే చదువు వస్తుందా?

ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యాశాఖ పూర్వ డీన్, భుక్కల్ కమిటీ సభ్యులు అయిన ప్రొఫెసర్ నర్గీస్ పంచపకేశన్ నివేదికకు జతపరచిన తన అసమ్మతి పత్రంలో సారభూతంగా 'బాలలందరూ సమర్థులే! వారి వైఫల్యానికి కారణాలు పాఠశాల, ప్రభుత్వం మాత్రమే. వారి సామర్థ్యాలను వికసింపజేసే బాధ్యతేగాని, వారిని ఫెయిల్ చేసే హక్కు మనకు లేదు' అని పేర్కొన్నారు. అయితే భుక్కల్ కమిటీ అధికార నివేదిక పాస్ అయ్యే బాధ్యత పిల్లలపై పెట్టి ఫెయిల్ చేసే హక్కు పెద్దలకు కల్పించింది! ఈ డిటెన్షన్ విధానం వలన పేద, దళిత, బడుగు బలహీన వర్గాల వారికి పాఠశాల విద్య కూడా దూరం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. వసతులు, వనరులు కల్పించడంలో ప్రభుత్వాలు, బోధనలో ఉపాధ్యాయులు తమ తమ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని ముందుగా ఆశిద్దాం.

■ రమేష్ పట్నాయిక్
విద్యాపరిరక్షణ కమిటీ

నవ్య
కుటుంబ కదంబం

పురస్కారం



పెద్దా లేదు, చిన్నా లేదు... పల్లె లేదు, పట్టణం లేదు... ఎక్కడ చూసినా ఆడవాళ్లపై మగవాళ్ల అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చట్టాలు మూగపోయాయా? లేదా చట్టాలు సైతం తమనేమి చేయలేవనే ధైర్యమా? సమాజంలో నిత్యం జరుగుతున్న ఇలాంటి సంఘటనలు జనగామ జిల్లా కలెక్టరు **దేవసేన**ని ఆలోచింపచేశాయి. ఆ ఆలోచనలకు సమాధానం అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ నేర్పడంలోనే దొరికిందామెకు. అంతే వెంటనే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు 'మార్షల్ ఆర్ట్స్, స్వీయరక్షణ' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం 2017 సంవత్సరం ఎక్సలెన్స్ అవార్డు ఇచ్చింది. ఈ సందర్భంగా ఆమెని 'నవ్య' పలకరించింది.

మెచ్చాములే దేవసేన!

'**నేను** హైదరాబాదులో పుట్టాను. మా నాన్న సముద్రాల సత్యనారాయణ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేశారు అమ్మ ఉమాదేవి గృహిణి. నాతో కలిపి ముగ్గురం పిల్లలం. అక్కయ్య అమెరికాలో ఉంది. తమ్ముడు ఫైనాన్స్ ప్రొఫెషన్‌లో పనిచేసి ప్రస్తుతం ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. నా భర్త భానుప్రసాద్ 'ఛాయిస్ సొల్యూషన్' అనే కంపెనీకి వైస్‌ఛైర్మన్. మాకు ఇద్దరు పిల్లలు. మా అమ్మానాన్నలు ఆడపిల్లలు, మగపిల్లలు అనే తేడా లేకుండా అందర్నీ సమానంగా పెంచారు. చదివించారు. నేనైతే రెబల్. మా అక్కను ఎవరైనా ఏమైనా అంటే వాళ్లతో పోట్లాటకు దిగే దాన్ని. సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న లైంగిక హింస, వివక్ష, దాడుల గురించి చదివినపుడల్లా మనసు భారంగా అయ్యేది.

ఆ రెండు సంఘటనలతో...

హైదరాబాద్ జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తుండగా ఎనిమిదేళ్ల బాలికపై జరిగిన అత్యాచార ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. ఒక మహిళగా, తల్లిగా ఆ పాపను చూసి తట్టుకోలేకపోయాను. ఆ చిన్నారిని నేనే ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చాను. ఆ పాపకు పది శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చింది. మూడు నెలలపాటు ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స అందించారు. ఆ తర్వాత కొడకండ్ల మండలంలో ఆరేళ్ల చిన్నారిపై ఒక మానవమృగం అత్యంత దారుణంగా దాడి చేసింది. అప్పటికి నేనింకా జనగామ జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టలేదు. ఆ జిల్లాకు కలెక్టరుగా బాధ్యతలు చేపట్టాక కొడకండ్ల వెళ్లినప్పుడు ఆ పాపను నా దగ్గరకు తీసుకువచ్చారు. అంత చిన్న వయసులోనే ఆ చిన్నారి గర్భసంచి తీసేయాల్సి వచ్చింది. అది నన్ను బాగా కదిలించింది. ఇలాంటివి జరగకుండా ఏదైనా చేయాలనే ఆలోచన అప్పటి నుంచే నాలో ప్రారంభమైంది. ఇదిలా ఉండగా ఒక రోజు భోజనం చేస్తూ టీవీ చూస్తుంటే 'సెల్ఫ్ డిఫెన్స్' గురించి ఒక ప్రోగ్రామ్ వస్తోంది. వెంటనే ఆ సంస్థ ఫోను నెంబరు తీసుకుని మాట్లాడాను.

ప్రభుత్వ పాఠశాల బాలికలకు శిక్షణ

పాఠశాల విద్యార్థినులకు ఆత్మరక్షణలో శిక్షణ ఇవ్వాలని 'రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ'ని కోరాను. అడగ్గానే వాళ్లందుకు ఒప్పుకున్నారు. అకాడమీకి చెందిన రవి, లక్ష్మిలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి బాలికలకు నెలరోజులు శిక్షణ ఇచ్చారు. కరాటే శిక్షణను జిల్లాలోని 153 ప్రభుత్వ పాఠశాలల బాలికలకు అందించాం. ఆ శిక్షణ పూర్తయ్యాక జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో 'సంఘటిత సబల' పేరుతో 13,863 విద్యార్థినులతో మార్షల్‌ఆర్ట్స్ ప్రదర్శనను 36 నిమిషాలపాటు నిర్వహించాం. ఆ ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది.

ఆడవాళ్లపై జరుగుతున్న లైంగిక దాడులు, హింస, లింగ వివక్ష రోజురోజుకీ ఎక్కువవవ డానికి నేను ఏంచేసినా చెల్లుతుందనే మగవాడి అహంకారమే ఇందుకు కారణం. తెలివితేటలు, మల్టీటాస్కింగ్, ప్రతిభాసామర్థ్యాలలో ఆడవాళ్లు ఆధిక్యంలో ఉన్నారు. ఈ విషయంలో ఆడవాళ్లనేమీ చేయలేని స్థితి మగవాళ్లది. శారీకంగా మగవారి కన్నా ఆడవాళ్లు బలహీనులు కాబట్టి దానిపై తమ పంజా విసురుతున్నారు. ఆడవాళ్లపై లైంగిక హింస రోడ్ల మీద నుంచి ఇంట్లో, బయట ఎక్కడబడితే అక్కడ జరుగుతోంది. మహిళలు పనిచేసే చోట కూడా లైంగికహింస ఎదుర్కోవాల్సి వస్తోంది. ఒక మంచి పదవిలోకి మహిళ వస్తే 'అదేం చేస్తుంది' అని హేళనగా మాట్లాడతారే తప్ప 'ఒక మహిళ ఎంతో మంచి చేయగలదనే మాట వాళ్ల నోటి నుంచి రాదు'. వయసుతో సంబంధం లేకుండా ఆడవాళ్ల మీద జరుగుతున్న దాడులకు మగపిల్లల పెంపకం, సంస్కార లోపం కూడా ఒక కారణమే. ఎంతసేపు అమ్మానాన్నలు ఆడపిల్లలను 'తలవంచుకుని స్కూలుకు వెళ్లి వెంటనే ఇంటికి వచ్చేయ్' అని చెప్తుంటారు. కానీ ఒంటరిగా ఉన్నప్పుడు ప్రమాదకర పరిస్థితి ఎదురైతే ఎలా ఎదుర్కోవాలో, ఆత్మవిశ్వాసంతో ఎలా వ్యవహరించాలో చెప్పరు.

> **వాళ్లపై ఎన్ని వేధింపులో..**
>
> మనం సక్రమంగా ఉన్నప్పటికీ పక్కవాళ్లు ఏం చేస్తారో మనకు తెలియదు. కనుక ప్రతి క్షణం మనం అప్రమత్తంగా ఉండాలి. మహిళలు, బాలికలను కొందరు అదోరకంగా చూస్తుంటారు. ఇంకొందరు ఆడపిల్లల్ని రాసుకుంటూ వెడతారు. మరికొందరు ఈలలు వేస్తారు. ఇంకొందరు నిత్యం వెంబడిస్తుంటారు. కొంతమంది ప్రేమలేఖలు రాసి పెళ్లిచేసుకుంటావా లేదా అని బెదిరిస్తూ కత్తితో చంపడం లేదా యాసిడ్ పోయడం చేస్తుంటారు. ఇంకొందరు లైంగిక హింసకు, అత్యాచారానికి పాల్పడుతుంటారు. ఇలా రకరకాల బెదిరింపులకు పాల్పడుతుంటారు. అటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలనే విషయంపై మనకు అవగాహన ఉండాలి.

మగపిల్లలకూ చెప్పాలి...

ఆడపిల్లలను పద్ధతిగా ఉండమంటూ చెవిలో జోరీగలాగ పోరుబెట్టే ఇంట్లో పెద్దలు మగపిల్లలకు మటుకు సమాజంలో మెలగవలసిన మంచి చెడ్డల గురించి చెప్పరు. వారిలోనే తప్పుందని వేలెత్తి చూపరు. అది జరిగిననాడు, ప్రతి ఆడపిల్లా తన సోదరి లాంటిదని మగపిల్లలు భావించిననాడు స్త్రీలు అర్ధరాత్రి కూడా స్వేచ్ఛగా తిరగగలరు. అందుకే మగపిల్లలకు కుటుంబ వ్యవస్థ ఇచ్చిన 'యాక్సెప్టెన్సీ'కి చెక్ పెడితే పరిస్థితుల్లో మార్పు వస్తుంది. కేవలం చట్టాలు తెస్తే ఆడపిల్లలపై జరుగుతున్న దాడులు ఆగవు. మనం మారాలి. మన కుటుంబాలు మారాలి. సామాజిక వ్యవస్థ ఆలోచనా తీరు మారాలి. ఆడవాళ్లను గౌరవించాలన్నది మన దేశ అత్యున్నత సంప్రదాయం. దానికి చెల్లుచీటి ఇవ్వడమంటే దేశాన్ని, అత్యున్నత సంప్రదాయాలను మనమే అగౌరవపరచుకున్నట్టు.

మనకు మనమే 'సేన'

ఆడవాళ్లు ఎవరి జీవితాలు వాళ్లు కాపాడుకోవాలి. అందుకు తగిన నైపుణ్యం సంపాదించుకోవాలి. ఎవరో వస్తారని, సాయం చేస్తారని ఎదురుచూడొద్దు. ఆడవాళ్లు సాంఘికంగా, మానసికంగా, శారీరకంగా బలహీనంగా ఉంటారు. దీన్ని అవకాశంగా తీసుకుని వారిపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఎదుర్కోవడానికి మహిళలు సిద్ధంగా ఉండాలి. శారీరకంగా బలంగా తయారవ్వాలి. మానసిక ధైర్యం పెంచుకోవాలి. అందుకు తగ్గట్టు శారీరక శిక్షణ ఇవ్వాలి. కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా తమను తాము కాపాడుకోగలిగే శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవాలి.

> **నలభైమంది నన్ను చుట్టుముట్టారు...**
>
> **కా**లేజీలో చదివేటప్పుడు అబ్బాయిలు వెంటబడటం వంటివి నాకూ ఎదురయ్యాయి. అలా ఎవరైనా నన్ను వెంబడిస్తున్నా, కామెంట్లు చేసినా నేను ఊరికే వదిలేదాన్ని కాదు. ఎదురు తిరిగి 'ఏంటి విషయం' అని వాళ్లని దబాయించే దాన్ని. గొంతు పెంచి వాళ్లని భయపెట్టేదాన్ని. దానితో వాళ్లు నా జోలికి రావడం మానేసారు. ఎప్పటికీ మర్చిపోలేని ఒక విషయం ఉంది. ఒకసారి సినిమా టికెట్ల కోసం క్యూలో నిల్చుని ఉంటే ఒక స్టూడెంట్ నాతో అసభ్యంగా ప్రవర్తించాడు. వెంటనే అతని కాలర్ పట్టుకుని నిలదీసాను. అతను వెంటనే పారిపోయాడు. కానీ నాకు అనుమానమే. ఎందుకంటే అతను యూనివర్సిటీ స్టూడెంట్. కొద్దిసేపట్లో ఇతర స్టూడెంట్లతో కలిసి తిరిగి థియేటర్‌కి వస్తాడని అనుమానించాను. నేను భయపడి సినిమా చూడకుండా ఇంటికి వెళ్లదలచుకోలేదు. వెంటనే పోలీసులకు ఫోను చేసి విషయం చెప్పి సినిమా థియేటర్ దగ్గర పోలీసులను పెట్టమని చెప్పాను. ఆ తర్వాత పట్టుదలగా సినిమా చూశాను. తర్వాత నేనుకున్నట్టుగానే దాదాపు 40 మంది విద్యార్థులతో అతను తిరిగి వచ్చాడు. నన్ను, నా భర్తను వారంతా చుట్టుముట్టారు. అయితే అప్పటికే పోలీసులు వెళ్లిపోయారు. కానీ సరిగ్గా అదే సమయంలో అక్కడికి పెట్రోలింగ్ వ్యాన్ వచ్చింది. అందులోని పోలీసులు విద్యార్థులను పట్టుకుని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో పెట్టారు. మర్నాడు పోలీసు స్టేషన్‌కు వెళ్లిన నేను వారిపై కేసు పెడదామనుకున్నా. కానీ స్టూడెంట్స్ కెరీర్ పాడవుతుందని ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయొద్దని హెచ్చరించాను. వాళ్లంతా నాకు సారీ చెప్పారు.

● మినుగొండ అశోక్ కుమార్
ఫోటోలు: నాగ ఫణిరాజ్

పోరాట స్ఫూర్తి

డీజే... ...ది డేరింగ్ జాకీ

వర్ణికా కుందు... ఇవాళ దేశమంతా చెప్పుకుంటున్న పేరు. అర్ధరాత్రి నడిరోడ్డు మీద అబ్బాయిల వేధింపులకు గురైన ఓ అబల పేరు. దాదాపుగా కిడ్నాప్ చేసినంత పని చేసిన ఆ బడా రాజకీయ నేతల వారసుల నుంచి తప్పించుకొని, పోలీసు కేసు దాఖలు చేసిన సబల పేరు. చండీగఢ్‌లో జరిగిన ఈ వేధింపు ఘటన ఏడు పదుల స్వతంత్ర భారతావనిలో మారని పరిస్థితులకు నిదర్శనమైతే, ఇరవై తొమ్మిదేళ్ల ఆ అమ్మాయి చట్టపరంగా పోరాటానికి ధైర్యంగా సిద్ధమవడం నేటి నారీ లోకానికి నిజమైన ఆదర్శం.

సాక్షాత్తూ హర్యానా రాష్ట్ర బి.జె.పి. అధ్యక్షుడు సుభాష్ బరాలా పుత్రరత్నం వికాస్ బరాలా, అతని స్నేహితుడు ఆ రాత్రి వెంటాడి, వేధించిన వైనం ఫేస్‌బుక్‌లో అప్పుడే వివరంగా పోస్ట్ చేశారు ఫ్రీలాన్స్ డిస్క్ జాకీ (డీజే)గా పనిచేస్తున్న వర్ణిక. కొందరు ఆ తెగువను మెచ్చుకున్నా, సోషల్ మీడియాలో కూడా ఆమెను ఎగతాళి చేసి, తప్పు పట్టినవాళ్ళే ఎక్కువ. ఈ పరిస్థితుల్లో... ఆ రాత్రి జరిగిన ఘటన, అనంతర పరిస్థితులపై ఈ ధైర్యశాలి మాటల్లో...

చండీగఢ్ చాలా చిన్న నగరం. చాలా సురక్షితమైన నగరం. ప్రతి వంద గజాలకూ ఒక తెలిసిన ముఖం ఎదురవుతుంది. అలాంటి చోటే వాళ్ళు నడిరోడ్డు మీద కారులో ఉన్న నాలాంటి ఓ అమ్మాయి మీదకు వచ్చి, ఎత్తుకెళ్ళిపోవచ్చనుకున్నారు. ఇలాంటివి ఎవరికైనా జరగవచ్చని.. అందరికీ తెలియజేయాలనుకున్నా. అందుకే, ఆ రాత్రి జరిగినదంతా ఫేస్‌బుక్‌లో రాశా. కానీ, ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాక.. 'అర్ధరాత్రి రోడ్డు మీదకు ఎందుకు వచ్చావని' కామెంట్లు చేస్తున్నారు. దాడికి పాల్పడిన వాళ్లనడగాలి కానీ, నన్నెందుకు ప్రశ్నిస్తున్నారు.

గమ్మత్తేమిటంటే, నాకు మెసేజ్‌లు చేసిన చాలామంది మహిళలకు కూడా ఇలాంటి వేధింపులు ఎదుర్కొన్నామని చెప్పారు. నేను డిస్క్‌జాకీగా పనిచేస్తున్నా కాబట్టి, రాత్రిళ్ళు ఇంటికి వెళ్లడం ఆలస్యం అవుతుంటుంది. ఎప్పుడూ నా వెంట పెప్పర్ స్ప్రే పెట్టుకుంటాను. అయినా, ఆ రోజు అలా నా కారును పది, పన్నెండు కిలోమీటర్ల పాటు వాళ్ళు వెంటాడుతూ, నన్ను వేధించిన సంఘటన ఆ క్షణంలో నాకు భయం పుట్టించింది. ఆ రకంగా వాళ్ళు విజయం సాధించారు. అందుకే, ఇప్పుడు నేను పోరాడుతున్నదల్లా నా వల్ల ఇతర మహిళలు ధైర్యం తెచ్చుకోవాలనే. వాళ్ళు నిర్భయంగా రోడ్డు మీద తిరగాలనే!

నిజానికి, నేనిప్పుడు చేస్తున్నది చాలా కష్టమైన పోరాటం. పేరు, పలుకుబడి ఉన్న వ్యక్తులు. నిందితుడు తన అధికారం మొత్తాన్నీ ఉపయోగించి, బయటపడేందుకు ప్రయత్నిస్తాడు. అయినా సరే పోరాటం ఆపదలుచుకోలేదు. నిందితులను బోనులో నిలబెట్టడం ద్వారా మిగతా మగవాళ్లకి గుణపాఠం చెప్పాలి.

మా నాన్న గారు వీరేందర్ కుందు చండీగఢ్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉన్నతాధికారి. ఈ విషయంలో నా కన్నా ఆయన ఇంకా గట్టిగా నిలబడ్డారు. ఆ రోజు రాత్రి గనక ఆయన 'ఆ పోకిరీలు ఎలాగూ వెళ్ళిపోయారు. నీకేమీ కాలేదు కదా. పోలీసు కేసు వద్దులే' అని ఉంటే, కథ ఇంత దాకా వచ్చి ఉండేది కాదు.

నేను కేసు ఫైల్ చేసిన తరువాత చాలామంది బయటకొచ్చి తమకు ఎదురైన సంగతులు మాట్లాడడం, ఫిర్యాదులు చేయడం ఆనందం కలిగించింది. రావాల్సిన అసలు సిసలు మార్పు అదే అని నా అభిప్రాయం.


వర్ణికా కుందు...

నా సలహా

- మీ భద్రత విషయంలో మీరు అప్రమత్తంగా, చురుకుగా ఉండండి.
- మిమ్మల్ని వెంటపడి, వేధిస్తున్న వాహనం తాలూకు నంబర్ రాసుకోండి.
- వేధింపులు మొదలైన వెంటనే, పోలీసులకు కాల్ చేయండి.
- వీలుంటే... మీ అమ్మానాన్నలకు ఫోన్ చేయండి. మీరు ఎక్కడున్నదీ, ఏ పరిస్థితుల్లో ఉన్నదీ తెలియజేయండి.
- వీలైనంత వరకు ప్రయత్నించి, అక్కడ నుంచి పరిగెత్తండి. సురక్షితమైన మార్గం ఎంచుకోండి.
- ప్రాణం చాలా ముఖ్యం. కాబట్టి, వేధింపుల రాయుడు మీ వైపు వస్తూ ఉంటే, చేతికి దొరికిన దేనినైనా సరే ఆయుధంగా వాడండి. దాని వల్ల మీలో తెలియకుండానే ఆత్మవిశ్వాసం వస్తుంది. సురక్షితంగా ఉన్నామనే భావన కలుగుతుంది.

నగధగ

అమ్మాలనుకుంటున్నారా...

బంగారు ఆభరణాల విషయంలో 'కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి' అన్న పరిస్థితి. నగల మార్పిడి గురించి తెలుసుకుంటే సాధ్యమైనంత మేరకు నష్టాన్ని నివారించుకోవచ్చు.

- కుందన్, పోల్కి నగల మార్పిడి కంటే బంగారు నగల మార్పిడిలో నష్టం తక్కువ. పోల్కి, కుందన్ నగల ధరలో వాటి తయారీ ఖర్చు కూడా కలిసి ఉంటుంది కాబట్టి మార్పిడి సమయంలో ఆ ఖర్చుని తీసేస్తారు. కుందన్ నగల మార్పిడిలో వాటి మొత్తం ధరలో 75 నుంచి 80 శాతమే అందుతుంది.
- నగల మార్పిడి కోసం వెళ్లేటప్పుడు బిల్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. 916 హాల్‌మార్క్ ఉన్న నగలనే కొనాలి. వీటికే మార్పిడి రేటు ఎక్కువగా ఉంటుంది.
- 18 క్యారెట్ల బంగారు నగలకూ మంచి మార్పిడి రేటు ఉంటుంది.
- నగలు అమ్మాలన్నా, మార్పిడి చేయాలన్నా మొదట గవర్నమెంట్ హాల్‌మార్కింగ్ సెంటర్‌కు వెళ్లి వాటి ప్యూరిటీ చెక్ చేయించి, ఆ నగలకు ఎంత డబ్బులు వస్తాయో తెలుసుకోవాలి.



- ముత్యాల నగలకు ప్రపంచవ్యాప్తంగా మార్పిడి రేటు లేదు. తిరిగి వాడే వీలున్నా కూడా ముత్యాలకు విలువ లేదు. కాబట్టి వాటిని మార్చటం, అమ్మకపోవటమే మేలు.
- వజ్రాలు, పూర్తి బంగారు నగలకైతే బిల్లుంటే నూటికి నూరు శాతం ధరతో మార్పిడి చేసుకునే వీలుంది.
- అయితే రాళ్ల నగలు కొనేటప్పుడు జోడించే వేస్టింగ్, మేకింగ్ ఛార్జీలు అమ్మేటప్పుడు, మార్పిడి సమయంలో వర్తించవు. దాంతో కొన్న ధరలో 20 శాతం తక్కువకే మార్పిడి రేటు వస్తుంది.
- నష్టానికి మార్పిడి చేసుకునేబదులు, రాళ్ల నగలను రీమోడల్ చేయించుకోవచ్చు. అన్ని సెమి ప్రెషియస్ స్టోన్స్‌కి కూడా రిటర్న్ వాల్యూ లేదు.
- పాత నగల్ని తక్కువకు మార్పిడి చేసుకునే బదులు జాతి రత్నాలు జోడించి కొత్త మోడల్‌లో నగలు తయారు చేయించుకోవచ్చు.
- కొన్నిసార్లు బంగారం షాపుల వాళ్లు 22 క్యారెట్లకు బదులుగా 20 క్యారెట్ల నగలు ఇచ్చేస్తూ ఉంటారు. కాబట్టి ఏదైనా అనుమానం ఉంటే హాల్‌మార్కింగ్ సెంటర్‌కి వెళ్లి పరీక్షించుకోవాలి.
- ముత్యాలతోపాటు గ్లాస్ ఫిల్డ్ రూబీస్, ఓనిక్స్, మాసానిట్‌సెజార్ లకు రిటర్న్ వాల్యూ ఉండదు.
- నగల మార్పిడికి మధ్యాహ్న సమయమే మేలు. అప్పుడైతేనే రద్దీ తక్కువగా ఉంటుంది.
- వజ్రాల నగల్ని మార్చుకోవాలనుకుంటే మీరిచ్చిన నగలకు వాడిన బంగారం, వజ్రాలతోనే కొత్త నగ తయారు చేయించుకోవాలి.


మంజులా రావు,
మంజుల జ్యువెల్స్,
9493977847

హెల్దీ డైట్

...ఇలా తట్టుకోండి

బ్యాక్టీరియా, వైరస్‌ల దాడి తట్టుకోవాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి బాగుండాలి. రోగనిరోధక శక్తిని పెంచుకోవాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఒక్కటే సరిపోదు. రోజూ ఈ కింది వాటిని తీసుకోవడం వల్ల సహజసిద్ధంగా వ్యాధులపై పోరాడే శక్తి లభిస్తుంది.



తేనె: ఇది సహజ సిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న దివ్యౌషధం. ఇందులో ఉండే ఎంజైమ్‌లు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను విడుదల చేసి సూక్ష్మక్రిములను నాశనం చేస్తాయి. రోజూ ఉదయం ఒక చెంచా తేనెను గోరువెచ్చని నీటితో కలిపి తీసుకుంటే మంచిది.

నిమ్మ: ఇందులో ఉండే యాంటీబ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను అరికట్టడంలో బాగా ఉపయోగపడతాయి. వ్యాధులపై పోరాటానికి ఉపయోగపడే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ ఒకగ్లాసు నీటిలో రెండు చెంచాల నిమ్మరసం కలుపుకుని తాగితే మంచి ఫలితం ఉంటుంది.


A PURI JAGANNADH FILM
BHAVYA CREATIONS
NBK 101
ADITYA MUSIC
ఆడియో
నేడే
విడుదల
వేదిక:
ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ గవర్నమెంట్ కాలేజీ,
ఖమ్మం, సా॥ 5 గం॥లకు
పైసా
వసూల్
WORKING TITTLE
PURI JAGANNADH V ANAND PRASAD
ANUP RUBENS MUKESH G JUNAID SIDDIQUI JONNY SHAIK VENKAT
pc

పేటీఎం మాల్‌ 50 లక్షల డాలర్ల పెట్టుబడి

ముంబై : పేటీఎం ఇకామర్స్‌కు చెందిన పేటీఎం మాల్‌.. దుకాణాదారులకు మద్దతుగా నిలవాలని నిర్ణయించింది. తమతో చేతులు కలిపిన రిటైలర్ల అవసరాలు తీర్చేందుకుగాను 50 లక్షల డాలర్లు (సుమారు రూ.32 కోట్లు) ఖర్చు చేయనుందని తెలిపింది. భాగస్వామ్య రిటైలర్ల వ్యాపారాన్ని పెంచేందుకు వారితో కలిసి పని చేస్తున్నామని, ఇలాంటి సహకారం వల్ల కొత్త ఉద్యోగాల కల్పన జరిగి దేశానికి ఎంత గానో ఉపకరించే అవకాశం ఉందని పేటీఎం మాల్‌ చీఫ్‌ ఆపరేటింగ్‌ ఆఫీసర్‌ అమిత్‌ సిన్హా తెలిపారు. రిటైలర్ల అవసరాలు తీర్చేందుకు గాను రిటైలర్‌ ఇన్‌క్యుబేషన్‌ ప్రోగ్రామ్‌ను ప్రారంభించామని, వీరి కోసం 500 మంది సిబ్బంది పని చేస్తారని ఆయన చెప్పారు. ఈ బృందం కంపెనీ, భాగస్వామ్య రిటైలర్ల మధ్య ప్రత్యేక వారధిగా ఉంటుందని తెలిపారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు రిటైలర్ల నుంచి ఫీడ్‌బ్యాక్‌ తీసుకోవడమే కాకుండా వారు ఎదుర్కొంటున్న సవాళ్లు తీర్చడం, వృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. రిటైలర్లు, బ్రాండ్స్‌కు టెక్నాలజీ భాగస్వామిగా ఉండి వారు తమ ఆన్‌లైన్‌ స్టోర్లను ఏర్పాటు చేసుకునేందుకు దోహదపడాలని పేటీఎం మాల్‌ యోచిస్తోంది. పేటీఎం మాల్‌ ద్వారా వారు అదనంగా వ్యాపారాన్ని పొంది వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని కంపెనీ భావిస్తోంది.

2018 జూన్‌కల్లా నిఫ్టీ 11100

మరో మూడేళ్లు పతాక స్థాయిలోనే మార్కెట్‌ విలువలు

న్యూఢిల్లీ/ముంబై: భారత స్టాక్‌ మార్కెట్‌ చారిత్రక గరిష్ఠ స్థాయిలో ట్రేడవుతున్న నేపథ్యంలో షేర్ల విలువలు రానున్న మూడేళ్లకాలంలో పతాక స్థాయిలోనే ఉంటాయని ఎడెల్వీస్‌ సెక్యూరిటీస్‌ ఒక నివేదికలో తెలిపింది. వచ్చే జూన్‌ నాటికి నిఫ్టీ 11100 పాయింట్ల స్థాయికి చేరుతుందని అంచనా వేసింది. సరళతరం దిశగా వ్యవస్థాత్మక మార్పులు జరుగుతుండడం, గతంలోని రికార్డులను దాటిపోయి సంస్కరణలు అమలు జరుగుతూ ఉండడం మార్కెట్‌ జోరుకు దోహదపడుతున్నట్టు తెలిపింది. దీనికి తోడు భారత ఈక్విటీ మార్కెట్లోకి భారీ మొత్తంలో దేశీయ నిధులు వెల్లువెత్తడం కూడా దేశీ మార్కెట్‌ విలువలు స్థిరంగా ప్రభావితం చేస్తున్నట్టు పేర్కొంది. భారత మార్కెట్లపై మోజు రానున్నకాలంలోనూ పెరుగుతూనే ఉంటుందని, ఈ కారణంగా మరో మూడేళ్లపాటు మార్కెట్‌ విలువలు గరిష్ఠ స్థాయిల్లోనే ఉంటాయని ఎడెల్వీస్‌ సెక్యూరిటీస్‌ వ్యవస్థాత్మక ఈక్విటీల విభాగం రీసెర్చ్‌ హెడ్‌ ఆదిత్య నారాయణ్‌ అన్నారు. దేశీయంగా మంచి వృద్ధి కనిపిస్తున్నందువల్ల గతానికి భిన్నంగా భారత్‌ విదేశీ ఆధారనీయత తగ్గించుకుని దేశీయ ఆర్థిక వ్యవస్థగా పరివర్తన చెందుతుందని ఆ నివేదికలో అంచనా వేశారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఇప్పటికీ భారీగానే వస్తున్నప్పటికీ రానున్న కాలంలో భారత విజయపథంలో ఎఫ్‌డిఐ పాత్ర ఎగుడుదిగుడులుగా ఉండవచ్చునని, దీని వల్ల విదేశీ పరిణామాల ప్రభావం నుంచి భారత మార్కెట్‌, ఆర్థిక వ్యవస్థ తట్టుకుని నిలవగలుగుతాయని ఆ నివేదిక స్పష్టం చేసింది.

మార్కెట్‌ చైతన్యం తక్కువగా ఉండడం, నియంత్రణాపరమైన, వ్యాపార అవరోధాల కారణంగా భారత ఈక్విటీల్లోకి దేశీయ పెట్టుబడులే అధికంగా ఉంటాయని, దీని వల్ల యాజమాన్యాలు ఎఫ్‌పిఐల నుంచి స్టాక్‌లను చేతికి మారతాయని కూడా అంచనా వేసింది.



మార్కెట్లో మళ్లీ ర్యాలీ

అమెరికా, ఉత్తర కొరియా మధ్య సైనిక దాడుల ముప్పు ప్రస్తుతానికి తగ్గడం స్టాక్‌ మార్కెట్లకు ఊపిరులూదింది. గత కొన్ని రోజులుగా భారీ నష్టాలు నమోదు చేసి చారిత్రక గరిష్ఠ స్థాయి నుంచి దిగజారిన ఇండెక్స్‌లు మరోసారి ర్యాలీ సాధించాయి. స్టాక్‌ మార్కెట్లలో బుధవారం ఏర్పడిన ర్యాలీ నెల రోజుల్లోనే అతిపెద్దది. అలాగే మార్కెట్‌ లాభాల బాటలో పయనించడం వరుసగా ఇది రెండో రోజు. అంతర్జాతీయ ఉద్రిక్తతలు సడలడంతో పాటు యూరప్‌, బ్రిటన్‌ నుంచి వచ్చిన గణాంకాలు కూడా సానుకూలంగా ఉండడం ఇన్వెస్టర్లలో రిస్క్‌ తీసుకునే ధోరణిని పెంచింది. జిఎస్‌టి ప్రభావం వల్ల కొద్ది కాలంగా నష్టపోయిన కన్స్యూమర్‌ వస్తువుల కంపెనీల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్లు సాగి పునరుజ్జీవం సాధించడం కూడా మార్కెట్లకు కలిసి వచ్చింది. అయినప్పటికీ సోమవారం వెలువడిన గణాంకాల ప్రకారం ద్రవ్యోల్బణం పోటెత్తడం కొంత అప్రమత్త ధోరణికి కూడా కారణం అయింది. ఈ ఒక్కటి మినహా అన్నీ సానుకూల సంకేతాలే ఉండడంతో ఇన్వెస్టర్లు రిస్క్‌కు సిద్ధపడి కొనుగోళ్లు సాగించారు. ఫలితంగా సెన్సెక్స్‌ 321.86 పాయింట్లు లాభపడి 31770.89 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ నెల తొమ్మిదో తేదీ తర్వాత సెన్సెక్స్‌ ఈ స్థాయిలో ముగియడం ఇదే ప్రథమం. ఇంట్రాడేలో ఇండెక్స్‌ గరిష్ఠ స్థాయిలో 31805.99 కనిష్ఠ స్థాయిలో 31399.35 పాయింట్ల మధ్యన కదలాడింది. ఇదే జోరులో ఒకదశలో 9900 పాయింట్ల కీలక స్థాయిని దాటిన నిఫ్టీ చివరికి 103.15 పాయింట్ల లాభంతో 9897.30 వద్ద ముగిసింది. జిఎస్‌టి రేట్ల సవరింపు అవకాశాలున్నాయన్న సంకేతాలతో పాటు ఇన్వెస్టర్ల రిస్క్‌ సామర్థ్యం పెరగడం మార్కెట్లను పరుగులు తీయించిందని జియోజిత్‌ ఫైనాన్షియల్‌ సర్వీసెస్‌ చీఫ్‌ మార్కెటింగ్‌ స్ట్రాటజిస్ట్‌ ఆనంద్‌ జేమ్స్‌ అన్నారు.

అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం సోమవారం నాడు దేశీయ సంస్థలు నికరంగా 1619.17 కోట్ల రూపాయల విలువ గల షేర్లు నికరంగా కొనుగోలు చేయగా విదేశీ ఇన్వెస్టర్లు 1638.83 కోట్ల రూపాయల విలువ గల విక్రయాలు నిర్వహించారు. టాటా మోటార్స్‌ 3.57 శాతం లాభంతో సెన్సెక్స్‌లో భారీగా లాభపడిన స్క్రిప్‌గా నిలవగా సిప్లా, ఐటిసి, హెచ్‌యుఎల్‌, సన్‌ ఫార్మా కూడా మంచి లాభాలు సాధించాయి. రంగాలవారీగా ఎఫ్‌ఎంసిజి 2.49 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలవగా మెటల్స్‌, ఆటో, బ్యాంకింగ్‌, హెల్త్‌కేర్‌ రంగాలు లాభపడ్డాయి. మౌలిక వసతులు, యంత్రపరికరాల విభాగాలు నష్టపోయాయి.

కొచ్చిన్‌ షిప్‌యార్డ్‌ ఐపిఒ రికార్డు

న్యూఢిల్లీ : ఇటీవలే స్టాక్‌ మార్కెట్లోకి వచ్చి ఈ నెల 11న బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలలో లిస్టింగ్‌ అయిన కొచ్చిన్‌ షిప్‌యార్డ్‌ ఇష్యూ చారిత్రకమైనదని ప్రభుత్వం పేర్కొంది. 1442 కోట్ల రూపాయలు సమీకరించడం లక్ష్యంగా జారీ చేసిన ఈ ఇష్యూ 75 రెట్లు ఓవర్‌సబ్‌స్ర్కయిబ్‌ అయింది. మొత్తం దాఖలైన బిడ్‌ల పరిమాణం 1.11 లక్షల కోట్ల రూపాయలని, ఒక్క రిటైల్‌ ఇన్వెస్టర్ల నుంచే 20 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపింది. దశాబ్ది కాలంలో ఒక ఇష్యూకి రిటైల్‌ ఇన్వెస్టర్లు ఇంత భారీగా స్పందించడం ఇదే ప్రథమమని పేర్కొంది. అలాగే లిస్టింగ్‌ రోజున మార్కెట్‌ తిరోగమనంలో ఉన్నా ఈ షేరు మాత్రం 20 శాతం అధిక ధరకు లిస్టింగ్‌ అయింది. ఇది కూడా ఒక రికార్డు. 1972లో ఏర్పాటైన కొచ్చిన్‌ షిప్‌యార్డ్‌ నికర విలువ ఈ ఏడాది మార్చి నాటికి 2031 కోట్ల రూపాయలు కాగా 2016-17లో 2059 కోట్ల రూపాయల టర్నోవర్‌ సాధించింది. ఇష్యూ ద్వారా సమీకరించిన సొమ్ములో 961 కోట్ల రూపాయలు ప్రస్తుతం 2800 కోట్ల రూపాయల పెట్టుబడితో అమలులో ఉన్న రెండు విస్తరణ ప్రాజెక్టులకు వినియోగించుకుంటారని తెలిపారు.

ఇంజనీర్స్‌ ఇండియాలో తగ్గిన ప్రభుత్వ వాటా

ఇంజనీర్స్‌ ఇండియా బైబ్యాక్‌లో భాగంగా ప్రభుత్వం తన వాటాలు విక్రయించడంతో ఆ సంస్థలో ప్రభుత్వ వాటా 54.17 శాతానికి తగ్గింది. అంతకు ముందు ప్రభుత్వ వాటా 57.02 శాతం ఉండేది. ఒక్కోటి రూ.157 ధరకు 4.19 కోట్ల షేర్ల బైబ్యాక్‌ జూలై 25న ప్రారంభమై ఈ నెల ఏడో తేదీన ముగిసింది. బైబ్యాక్‌లో 99.96 శాతం ప్రభుత్వ వాటాలే ఉన్నట్టు ఇఐఎల్‌ తెలిపింది. షేర్ల బైబ్యాక్‌ మొత్తం విలువ 658.80 కోట్ల రూపాయలు.

అమ్మకానికి జిఎంఆర్‌ కాకినాడ విద్యుత్‌ ప్లాంట్‌

రూ. 410 కోట్లకు విక్రయించేందుకు సన్నాహాలు

హైదరాబాద్‌ (ఆంధ్రజ్యోతి బిజినెస్‌) : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వద్ద ఉన్న 220 మెగావాట్ల సామర్థ్యం గల గ్యాస్‌ ఆధారిత బార్జ్‌ మౌంటెడ్‌ విద్యుత్‌ ప్లాంట్‌ను విక్రయించనున్నట్లు జిఎంఆర్‌ గ్రూప్‌ తెలిపింది. సుమారు 6.3 కోట్ల డాలర్లకు (సుమారు 410 కోట్ల రూపాయలు) ఈ ప్లాంట్‌ను విక్రయించాలని చూస్తున్నట్లు పేర్కొంది. జిఎంఆర్‌ ఎనర్జీ లిమిటెడ్‌ (జిఇఎల్‌) త్వరలోనే కొనుగోలుదారుతో ఒప్పందం కుదుర్చుకోనుందని జిఎంఆర్‌ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ తెలిపింది. అయితే కొనుగోలుదారు ఎవరనే విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు. 220 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌ విక్రయానికి సంబంధించి జిఇఎల్‌ అవసరమైన ప్రక్రియను ప్రారంభించిందని ఒప్పందం కుదుర్చుకున్న వెంటనే ఈ డీల్‌ను ముగించనున్నట్లు తెలిపింది. 2001 నవంబరులో బార్జ్‌ మౌంటెడ్‌ పవర్‌ ప్లాంట్‌ కార్యకలాపాలు ప్రారంభం కాగా 2010 ఏప్రిల్‌లో దీన్ని కాకినాడకు తీసుకువచ్చింది. ఈ ప్లాంట్‌ నిర్వహణ కోసం జిఎంఆర్‌ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ గ్యాస్‌ కొరత కారణంగా 2013 నుంచి విద్యుత్‌ ఉత్పత్తిని నిలిపివేసింది. వాస్తవానికి ఈ ప్లాంట్‌ విలువ సుమారు 600 కోట్ల రూపాయలుగా (9 కోట్ల డాలర్లు) జిఎంఆర్‌ ఇన్‌ఫ్రా అంచనా వేసింది. అయితే గ్యాస్‌ కొరత, ఇతరత్రా అంశాల కారణంగా నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తుండటంతో ధర తక్కువైనా ఈ ప్లాంట్‌ను విక్రయించాలని కంపెనీ భావిస్తోంది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో జిఎంఆర్‌ ఎనర్జీ విభాగం 180 కోట్ల రూపాయల నష్టాలను మూటగట్టుకుంది. బుధవారం బిఎస్‌ఇలో జిఎంఆర్‌ ఇన్‌ఫ్రా షేరు 1.86 శాతం లాభంతో 16.40 రూపాయల వద్ద స్థిరపడింది.

ప్రారంభ సెషన్‌లో బలం

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ బహుళ దశమి **నక్షత్రం:** మృగశిర

పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు, మిథున, తుల రాశుల వారుఅప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 9897.30 (+103.15)

ట్రెండ్‌ మార్పు వేళలు : 11.54, 12, 12.43

ధోరణి : గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 11.45 వరకు అదే ధోరణి ప్రదర్శిస్తూ 12 గంటల నుంచి ముగింపు వరకు నిస్తేజంగా ట్రేడ్‌ కావచ్చు.

ట్రేడింగ్‌ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్‌ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్‌ పొజిషన్లు తీసుకుని 11.45 సమయానికి క్లోజ్‌ చేసుకోవాలి. 12 గంటల తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్‌ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్‌ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్‌ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 9940, 9975

మద్దతు స్థాయిలు : 9855 9820

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్‌ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్‌ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

9900 పైన మరింత అప్‌ట్రెండ్‌

టెక్‌ వ్యూ

నిఫ్టీ మరింత రికవరీలో ప్రారంభమై అప్‌ట్రెండ్‌లో పురోగమిస్తూ చివరికి 103 పాయింట్ల లాభంతో డే గరిష్ఠస్థాయిలో క్లోజయింది. 9700 వద్ద పునరుజ్జీవం సాధించిన ఇండెక్స్‌ రెండు సెషన్లుగా రిలీఫ్‌ ర్యాలీ సాధిస్తోంది. రానున్న కొద్ది రోజుల్లో నిరోధ స్థాయిల్లో స్వల్పకాలిక కన్సాలిడేషన్‌కు ఆస్కారం ఉంది. ఇప్పటికీ 20 డిఎంఎ కన్నా దిగువనే ఉంది. స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌ కోసం ఈ స్థాయి పైన నిలదొక్కుకోవాలి.

గురువారం స్థాయిలివే...

నిరోధం : 9900

మద్దతు : 9850

- మరింత రికవరీ సాధిస్తే ప్రధాన నిరోధం 9900 పైన నిలదొక్కుకోవాలి. ఆ పైన మాత్రమే మరింత అప్‌ట్రెండ్‌ ఉంటుంది. తదుపరి ప్రధాన నిరోధం 10000. ఆ పైన నిలదొక్కుకుంటే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌ ఏర్పడుతుంది.
- మైనర్‌ ఇంట్రాడే నిరోధం 9850 కన్నా దిగజారితే మైనర్‌ కరెక్షన్‌ సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 9800.
- బ్యాంక్‌ నిఫ్టీకి ప్రధాన నిరోధ స్థాయి 25600.

■ వి.సుందర్‌ రాజా

డొల్ల కంపెనీల కేసులో మరో రెండు కంపెనీల వాదన విననున్న శాట్‌

సెబి ఆదేశాల మేరకు డొల్ల కంపెనీల షేర్ల ట్రేడింగ్‌లో పరిమితులు విధిస్తూ స్టాక్‌ ఎక్స్ఛేంజీలు తీసుకున్న చర్యను సవాలు చేస్తూ హిట్‌కిట్‌ గ్లోబల్‌ సొల్యూషన్స్‌, శాంకో ఇండస్ట్రీస్‌ దాఖలు చేసిన పిటిషన్‌పై సెక్యూరిటీల అప్పిలేట్‌ ట్రిబ్యునల్‌ (శాట్‌) గురువారం విచారణ నిర్వహించనుంది.


పిహెచ్‌డిసిసిఐతో బిఎస్‌ఇ ఒప్పందం

బొంబాయి స్టాక్‌ ఎక్స్ఛేంజ్‌ (బిఎస్‌ఇ) పారిశ్రామిక చాంబర్‌ పిహెచ్‌డిసిసిఐతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం కింద దేశంలో నిరుద్యోగిత, వినియోగదారుల సెంటిమెంట్‌కు సంబంధించిన సమాచారాన్ని బిఎస్‌ఇకి పారిశ్రామిక చాంబర్‌ అందిస్తుంది. అలాగే భిన్న రంగాల్లో ఉభయసంస్థలు అధ్యయనం సాగిస్తాయి.

బులియన్‌

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్‌	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	28,830	29,840	29,700	28,805	--
క్రితం ముగింపు	30,050	--	29,900	29,020	--
22 క్యారెట్లు	29,230	27,700	27,590	28,655	27,480
క్రితం ముగింపు	29,450	--	27,780	28,870	27,690
వెండి (కిలో)	39,400	40,000	39,500	38,255	--
క్రితం ముగింపు	40,300	--	40,000	38,810	--

రిటైల్‌ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 నెక్‌ (100 గుడ్లు)



హైదరాబాద్‌	355.00	వరంగల్‌	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్‌	384.00
బెంగళూరు	380.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్‌ ధర (కిలో) రూ. వెన్‌కాబ్‌ బ్రాయిలర్‌ చికెన్‌



హైదరాబాద్‌	76.00	గోదావరి	77.00
కరీంనగర్‌	77.00	విజయవాడ	78.00
వరంగల్‌	76.00	గుంటూరు	78.00
మహబూబ్‌నగర్‌	76.00	ఒంగోలు	80.00
కర్నూలు	76.00	చిత్తూరు	84.00
విశాఖపట్నం	73.00	నెల్లూరు	84.00

ఫారెక్స్‌ (థామస్‌కుక్‌ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్‌ డాలర్‌	58.47	67.80
పౌండ్‌	75.24	87.26
యూరో	68.63	79.60
ఆస్ట్రేలియా డాలర్‌	45.79	52.98
బహ్రెయిన్‌ దినార్‌	158.43	181.47
కువైట్‌ దినార్‌	175.94	219.17
ఒమని రియాల్‌	155.32	177.41
సౌదీ రియాల్‌	15.43	18.29
సింగపూర్‌ డాలర్‌	42.76	50.64
యుఎఇ దిరమ్‌	15.91	18.60

ఎన్‌ఎస్‌ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా..

AARTIDRUGS 515.25(513.15)9027
AARTIIND 871.7(874.95)89364
ABAN 163.15(163.95)387498
ABB 1357.6(1349.95)47424
ABFRL 173.4(164.15)704092
ABGSHIP 12.35(12.05)14020
ACC 1811.2(1784.8)378840
ADANIENT 115.2(116.65)6940295
ADANIPORTS 397.55(396.2)2644234
ADANIPOWER 29.55(28.6)9643033
ADANITRANS 109.95(109.85)269345
AEGISCHEM 188.2(189.05)73872
AHLUCONT 277.9(265.25)18405
AIAENG 1399.05(1406.05)32738
AJANTPHARM 1253.35(1238.35)166166
AKZOINDIA 1782.85(1783.35)5991
ALBK 66.9(65.2)2328865
ALLCARGO 165.85(165.9)66389
ALOKTEXT 3(2.9)2109893
AMARAJABAT 813(811.25)346165
AMBUJACEM 270.05(265.1)1804763
AMTEKAUTO 27.85(25.35)1041855
ANANTRAJ 54.6(53.65)722401
ANDHRABANK 51.15(49.95)2812745
APARINDS 770.35(749.95)19005
APLLTD 515.3(521)25398
APOLLOHOSP 1159.45(1191.25)478904
APOLLOTYRE 272.7(262.9)4475188
ARVIND 376.3(370.95)927563
ASHIANA 176.3(171.75)24834
ASHOKA 190.75(188.3)319188
ASHOKLEY 104.75(104.75)10846570
ASIANPAINT 1141.3(1154)857454
ASTRAL 665.15(651.7)41841
ASTRAZEN 908.8(900.2)122463
ATUL 2116.25(2100.55)12623
AUROPHARMA 713.9(714.5)1698422
AVANTIFEED 1942.95(1898.5)313734
AXISBANK 499.5(491.75)5958229
BAJAJ-AUTO 2849.2(2831.6)129201
BAJAJCORP 409.55(410.95)13755
BAJAJELEC 315.45(304.75)172277
BAJAJFINSV 5356.8(5222.05)224358
BAJAJHIND 15.2(15.2)4344870
BAJAJHLDNG 2584.25(2555.7)99761
BALKRISIND 1552.6(1531.25)86387
BALLARPUR 14.9(14.9)593711
BALMLAWRIE 238.55(229.5)134683
BALRAMCHIN 167.15(169.3)1234196
BANKBARODA 147.15(142.25)25054671
BANKINDIA 147.05(144.95)5354114
BASF 1410.2(1422.5)7838
BATAINDIA 673.5(659.75)1249114
BBTC 919.5(889.2)163989
BEML 1717.2(1749.7)1259180
BERGEPAINT 246.6(247.4)295531
BFUTILITIE 339.4(337.2)192424
BGRENERGY 132.9(128.75)57573
BHARATFIN 823.45(802.75)1493694
BHARATFORG 1187.3(1180.8)745273
BHARTIARTL 407.75(408.55)3768547
BHEL 129.95(126.45)4813226
BHUSANSTL 73.25(65.65)4037615
BIOCON 328.4(349.3)10810055
BIRLACORPN 951.55(946.75)41400
BLISSGVS 166.8(163.15)178597
BLUEDART 4005.95(3943.9)8086
BLUESTARCO 702.2(705.6)30203
BOMDYEING 76(74.85)841476
BOSCHLTD 22309.9(22138.1)29738
BPCL 483.95(478.35)3202080
BRFL 132.85(131.3)24726
BRIGADE 268.05(263.8)38336
BRITANNIA 4299.95(4160)294698
CADILAHC 483.25(485.05)708832
CANBK 336.85(330.3)2236174
CANFINHOME 2968.85(2930.6)55456
CAPF 742.25(730.6)351842
CARERATING 1562.15(1557.9)15790
CASTEXTECH 6.4(6.15)525974
CASTROLIND 386.85(378.6)294372
CCL 279.3(277.7)147611
CEATLTD 1712.3(1698.1)889605
CENTRALBK 74.65(77.05)647159
CENTURYPLY 258.3(261.4)176343
CENTURYTEX 1213.05(1210.7)523834
CERA 2799.6(2775.05)7985
CESC 940.85(941.25)455554
CHAMBLFERT 140.45(137.65)976057
CHENNPETRO 390.75(378.05)1218652
CHOLAFIN 1160.25(1150.9)108506
CIPLA 590.45(570.05)1838012
CLNINDIA 591.9(589.95)14064
COALINDIA 237.95(238.15)7864893
COLPAL 1066.8(1047.1)158759
CONCOR 1230.4(1170.05)793455
COROMANDEL 449.05(425.35)293277
CORPBANK 45.95(45.95)302775
COX&KINGS 266.05(270.05)154951
CRISIL 1846.3(1844.65)14987
CUB 158.3(156.1)223905
CUMMINSIND 921(886.8)259570
CYIENT 499.9(490.9)14855
DABUR 309.05(307.1)920951
DALMIABHA 2610.15(2554.65)59024
DBCORP 365(372.55)324289
DBREALTY 37(36.7)423475
DCBBANK 185.2(181.15)2112350
DCMSHRIRAM 389.15(384.45)126098
DEEPAKFERT 367.7(345.65)631761
DELTACORP 169.75(167.95)2410726
DEN 81.45(81.55)89053
DENABANK 31.25(31.25)644790
DHANUKA 744.55(754.45)26893
DHFL 449(438.75)3625967
DISHTV 72.1(73.4)3409508
DIVISLAB 657.25(639.05)781871
DLF 180.8(181.65)14106982
DREDGECORP 579.75(575.95)65042
DRREDDY 2005.25(2002.05)662136
DYNAMATECH 2160.15(2144.05)1506
ECLERX 1281(1279.6)19502
EDELWEISS 248.35(239.8)3110270
EICHERMOT 30617(30385.6)39164
EIDPARRY 322.9(308.95)200321
EIHOTEL 130.8(130.3)42886
ELECTCAST 28.25(25.4)693937
ELGIEQUIP 223.4(223.4)7268
EMAMILTD 1124.55(1113.25)93104
ENGINERSIN 150.85(150.7)1483146
EROSMEDIA 191.25(193.4)520278
ESCORTS 639.2(611.55)2358212
ESSDEE 33.65(34.05)83103
ESSELPACK 257.35(259.8)88574
EVEREADY 302.9(304.75)59880
EXIDEIND 206.95(207.95)1656928
FCONSUMER 42.95(41.25)6534136
FDC 173.15(169.55)21596
FEDERALBNK 110.15(108.8)5493859
FINCABLES 527.3(510.4)235615
FINPIPE 589.45(585.9)20102
FLFL 321.45(315.3)364045
FORTIS 151.05(150)1717493
FSL 35.15(34.8)1238753
GAIL 371.2(372.5)2785422
GATI 112.9(109.1)295955
GDL 245(247.3)49801
GEPIL 671.6(673.25)10016
GESHIP 377(382)41371
GET&D 375.05(383.85)73150
GILLETTE 5354(5320)2404
GLAXO 2381.55(2402.75)11416
GLENMARK 621.6(629.8)1223973
GLOBOFFS 34.15(33.7)11639
GMDCLTD 140.3(137.45)356761
GMRINFRA 16.5(16.05)22701775
GODFRYPHLP 1041.8(909.75)1201615
GODREJCP 921.9(917.45)730081
GODREJIND 610.95(576.3)713943
GODREJPROP 514.8(509.85)203864
GPPL 141(140.35)265006
GRANULES 126.8(116.1)7518919
GREAVESCOT 148.6(149.25)123236
GREENPLY 276(274.9)23761
GRINDWELL 394(386.8)8969
GRUH 472.5(463.8)217512
GSFC 126.7(127.05)1225247
GSKCONS 5344.15(5366.3)2198
GSPL 184(183.95)414014
GUJFLUORO 752.65(748)47119
GUJGASLTD 777.85(764)43653
GULFOILLUB 834.1(819.1)10055
GVKPIL 12.8(12.55)11218090
HATHWAY 31.85(32)74275
HAVELLS 464.65(476.1)1532195
HCC 35.8(35.05)4130840
HCL-INSYS 44.65(43.35)1050578
HCLTECH 864.5(860.1)1125005
HDFC 1741.75(1713.95)3357599
HDFCBANK 1781.25(1757.2)1106708
HDIL 62.6(63.05)27492581
HEIDELBERG 119(118.1)78109
HEROMOTOCO 4022.1(3957.05)475186
HEXAWARE 264.45(263.5)909405
HFCL 15.85(15.85)2470662
HIMATSEIDE 342.45(332.25)115581
HINDALCO 233.6(229.15)10236544
HINDCOPPER 63(62)654004
HINDPETRO 436.4(438.6)3339664
HINDUNILVR 1186.35(1155.7)1366648
HINDZINC 290.9(281)2175340
HMT 32.95(33.05)2215
HMVL 269.35(267.05)6654
HONAUT 12768(12803.15)305
HOTELEELA 21(20.9)397243
HSIL 351.5(350.75)43221
HTMEDIA 86.85(86.65)97207
IBREALEST 230(227.75)7732352
IBULHSGFIN 1209.1(1175.75)1778177
ICICIBANK 294.95(291.8)8605873
ICRA 3952.2(3912.9)606
IDBI 53.25(52.3)5462764
IDEA 86.95(86.3)5457158
IDFC 56.75(54.7)8179989
IFBIND 654.35(666.95)2338
IFCI 23.05(23)7100298
IGARASHI 1003.75(994.35)13642
IGL 1274.35(1295.65)548009
IIFL 590.05(585.55)88565
IL&FSTRANS 79.4(78.05)392076
INDHOTEL 125.95(125.05)209026
INDIACEM 185(184.45)3271321
INDIANB 295.3(293.9)1230227
INDOCO 193.6(191.95)25314
INDUSINDBK 1647.2(1624.7)952709
INEOSSTYRO 860.6(849.35)14832
INFRATEL 382.9(379.85)1986044
INFY 975.2(981.45)3089040
INGERRAND 806.45(795.1)8261
INOXLEISUR 244.35(248.9)171670
INOXWIND 110.85(110.85)312446
INTELLECT 103.75(102.55)231949
IOB 22.75(22.65)591653
IOC 422.3(419.45)3852377
IPAPPM 300.7(292.45)21611
IPCALAB 416.95(417.6)228456
IRB 212.1(208.9)1541510
ITC 279.2(271.25)18692336
J&KBANK 81.25(75.2)532425
JAGRAN 172.95(168.5)76913
JAICORPLTD 75.05(71.95)429564
JBCHEPHARM 292.35(296.5)26934
JBFIND 166.05(170.2)187492
JCHAC 2016.45(2012.75)3996
JETAIRWAYS 587.05(564.7)2490425
JINDALPOLY 372.1(365.15)58500
JINDALSTEL 138.4(136.65)13003612
JISLJALEQS 94.95(95.25)7606433
JKCEMENT 1032.25(1037.4)19006
JKIL 205.95(187.25)1490938
JKLAKSHMI 418.55(421.2)32432
JKTYRE 152.35(151.7)4254424
JMFINANCIL 124.65(120.4)435182
JPASSOCIAT 23.9(22.95)134175944
JPINFRATEC 17.95(17.1)24496145
JPPOWER 5.9(5.65)5358819
JSWENERGY 64.6(64.2)13846685
JSWHL 1731.2(1735.7)11252
JUBILANT 697.95(678.25)254866
JUBLFOOD 1392.9(1370.7)2174134
JUSTDIAL 349.95(346.6)1220027
JYOTHYLAB 381.55(380.25)24745
KALPATPOWR 351.65(351.45)35288
KANSAINER 460.35(457.95)112082
KEC 286.55(286)404200
KESORAMIND 130.15(127.85)121514
KIRLOSENG 394.55(388.2)15374
KITEX 236.7(231.7)56115
KOLTEPATIL 166.85(162)193979
KOTAKBANK 1000.55(982.6)3147277
KPIT 112.7(111.65)421199
KRBL 473.15(447.65)188769
KSCL 564.4(537.5)1232109
KSK 7.1(7.2)293070
KTKBANK 145.65(142.7)1843078
KWALITY 136.6(136.75)2421327
L&TFH 176.5(172.2)5370263
LAKSHVILAS 177.5(170.9)892731
LAOPALA 472.1(467.4)8368
LAXMIMACH 6184.95(6176.25)12272
LICHSGFIN 659.55(657.2)2709789
LITL .9(.95)1791880
LT 1142.25(1146.9)2143899
LUPIN 961(966.85)1973545
M&M 1371.2(1355.75)744908
M&MFIN 424.2(425.15)1547785
MAGMA 175.9(175.6)208253
MAHINDCIE 236.55(238.7)43316
MAHLIFE 415.05(413.7)8489
MANAPPURAM 90.3(88.55)5181240
MANPASAND 802.85(802.5)59762
MARICO 315.95(318.35)1454928
MARKSANS 39.7(40.45)1607717
MARUTI 7701.15(7608.45)488766
MAYURUNIQ 334.4(340.15)55330
MCDOWELL-N 2548.45(2474.95)214620
MCLEODRUSS 175.35(174.1)144694
MERCK 1100(1127.6)47627
MHRIL 360.6(354.8)42040
MINDACORP 106.2(106.75)94358
MINDTREE 468(467.25)123268
MMTC 56.45(55.45)341805
MOIL 362.8(355.15)527806
MONSANTO 2484.95(2485.05)34253
MOTHERSUMI 331.75(323.55)3155231
MOTILALOFS 1106.95(1083.15)116759
MPHASIS 585.6(591.1)36492
MRF 65783(63770.65)15564
MRPL 124.45(121.1)2058579
MTNL 18.6(17.9)1205576
MUTHOOTFIN 453.75(453.9)400475
NATCOPHARM 763.45(738.45)561935
NATIONALUM 69.15(66.15)3932625
NAUKRI 953.9(969.05)431369
NAVKARCORP 195.25(195.75)12960
NCC 87.55(86.25)1579339
NETWORK18 53.4(51.55)503592
NHPC 31.1(31.15)3155001
NIITTECH 490.85(485.7)295394
NITINFIRE 4.8(4.75)1769689
NLCINDIA 96.55(96.95)172193
NMDC 121.15(120.95)2614358
NTPC 170.1(171.75)5757929
OBEROIRLTY 370.05(372.95)272734
OFSS 3562.75(3591.1)11764
OIL 286.45(280.05)358896
OMAXE 200.95(203.95)424883
ONGC 160.95(161.7)6213088
ORIENTBANK 124(118.6)3281831
ORIENTCEM 153.5(154.95)47329
ORISSAMINE 1733.75(1706)3103
PAGEIND 17071.35(16687.65)11120
PARSVNATH 20(21.45)2495790
PCJEWELLER 345.05(330.4)3099419
PEL 2748.85(2759.55)200956
PERSISTENT 625.2(610.35)230601
PETRONET 229.6(217.4)9606276
PFC 118.5(119)4413072
PFIZER 1787.25(1799.25)10717
PFS 36.65(37.1)2210125
PGHH 8191.85(8131.55)1630
PHOENIXLTD 524.65(509.3)197474
PIDILITIND 817.9(812.8)302585
PIIND 743(712.35)237315
PNB 147.55(143.2)8003091
POLARIS 240.8(235.25)48741
POWERGRID 220.7(222.75)2937370
PRAJIND 71.5(66.75)722665
PRESTIGE 266.6(259.95)367783
PRISMCEM 112.65(112.2)60178
PTC 115.9(113.25)1842425
PUNJLLOYD 19.85(19.3)1084507
PURVA 72.2(70.05)92909
PVR 1329.2(1288)363066
RADICO 161.5(144.3)2273167
RAIN 126.6(119.85)1848161
RAJESHEXPO 718.85(709.35)817719
RALLIS 225.95(229.9)238046
RAMCOCEM 693.5(673.8)174530
RAMCOSYS 358.2(360.9)26575
RATNAMANI 831.45(805.05)3102
RAYMOND 738.55(731.45)321891
RCF 93.95(94.55)4542031
RCOM 23.35(24.1)24419101
RDEL 53.35(52.6)1413445
RECLTD 164.15(166.85)4600403
REDINGTON 147.2(149.05)323391
RELAXO 492.95(491.5)8806
RELCAPITAL 791.2(774.2)4192133
RELIANCE 1566.1(1573.05)3103394
RELINFRA 494.35(489.55)2104952
RENUKA 16.7(16.7)1740099
REPCOHOME 697.05(667.95)297312
RIIL 414.9(409.55)149819
RKFORGE 563.05(538.1)44337
ROLTA 54.75(53.5)761949
RPOWER 40.65(40)4439909
RTNPOWER 5.95(6)1204362
RUCHISOYA 22.9(23.55)491308
SADBHAV 266.6(274.15)130755
SADBHIN 103.7(102.45)9106
SAIL 59.25(58.05)6459649
SANOFI 4104.35(4125.6)1097
SBIN 283.1(278.2)21074533
SCHAEFFLER 4396(4413.1)2235
SCHNEIDER 121.15(119.3)40938
SCI 84.4(83.1)639131
SHARDACROP 436(445.8)56246
SHILPAMED 576.65(580.2)16683
SHK 254.4(259.15)152641
SHOPERSTOP 338.2(339.05)17932
SHREECEM 17494.1(17544.15)15220
SHRIRAMCIT 2162.9(2101.85)14007
SIEMENS 1308.55(1289.15)156094
SIMPLEXINF 470.65(466.9)111493
SINTEX 33.95(31.75)48271754
SITINET 25.4(25.55)77825
SJVN 31.1(31.05)854033
SKFINDIA 1558.25(1529.15)1768
SMLISUZU 945.75(950.4)17628
SNOWMAN 50.8(49.95)299444
SOBHA 394.65(380.15)210889
SOMANYCERA 776.15(765.2)9234
SONATSOFTW 160.1(153.3)283794
SOUTHBANK 28(27.2)10937442
SPARC 369.55(335.1)1281558
SREINFRA 119.8(118.8)1403384
SRF 1484.55(1466.7)141826
SRTRANSFIN 978.1(973.4)452812
STAR 914.75(910.35)206016
STCINDIA 154.65(150.85)120771
SUNDARMFIN 1647.05(1639.6)12212
SUNDRMFAST 385.4(386.55)89047
SUNPHARMA 485.7(471.8)7588306
SUNTV 748.45(750.7)714027
SUPREMEIND 1076.8(1073.45)57817
SUVEN 157.25(160.3)191652
SUZLON 17.5(17.4)63981631
SWANENERGY 118.8(118.95)146329
SYMPHONY 1238.9(1237.55)43114
SYNDIBANK 64.7(63.35)2003442
SYNGENE 453.95(451.75)41390
TAKE 136.45(140.15)133958
TATACHEM 601.1(592)366767
TATACOFFEE 132.65(125.85)1791284
TATACOMM 628.55(628.4)1219867
TATAELXSI 1691.7(1646.9)352133
TATAGLOBAL 193.85(178.75)29191015
TATAMOTORS 389.25(375.4)11019760
TATAMTRDVR 231.6(226.45)1735121
TATAPOWER 82.05(79.55)11428360
TATASPONGE 831(827.2)158392
TATASTEEL 631.2(623.75)7330341
TBZ 102.5(99.05)488379
TCS 2492.35(2469.4)686670
TECHM 419.95(402.2)5407314
TECHNO 383.65(372.8)38252
TEXRAIL 88.2(85.7)349761
THERMAX 882.5(882.25)12150
THOMASCOOK 219.8(218.6)287011
TIDEWATER 5722(5659.3)1074
TIMKEN 697.2(684.35)19291
TITAN 627.7(630.4)2075867
TNPL 344.1(343.2)148714
TORNTPHARM 1323.95(1220.2)504711
TORNTPOWER 211.1(203.05)3546280
TREEHOUSE 15.35(15.7)49768
TRIDENT 80.2(75.9)683206
TRITURBINE 134.15(134.1)97811
TTKPRESTIG 6260.6(6280.1)1042
TTML 6.8(6.75)868449
TUBEINVEST 817.1(796.6)120479
TV18BRDCST 36.75(36.35)2153683
TVSMOTOR 585.3(553.85)2147466
TVSSRICHAK 3371.3(3300.3)11781
TVTODAY 244.45(245.75)46006
UBL 808.65(797.45)153191
UCOBANK 30.35(30.1)354314
UFLEX 412.2(401.4)187199
ULTRACEMCO 3941.3(3960.5)204377
UNICHEMLAB 250.25(242.65)37522
UNIONBANK 133.25(128.25)5140083
UNITECH 8.05(7.9)24682536
UPL 852.1(858.45)1197405
VAIBHAVGBL 520.6(512.05)10687
VAKRANGEE 456.15(448.65)570991
VEDL 297.2(289.15)10533440
VIDEOIND 20(19.45)3581751
VIJAYABANK 67.85(66.95)867451
VINATIORGA 1029.1(1017.55)19294
VIPIND 196.1(195.45)254014
VOLTAS 542.5(554.2)1450555
VRLLOG 332.7(326.9)42602
VSTIND 2811.25(2695.45)8467
VTL 1153.15(1162.35)16451
WABAG 632.4(620.95)287224
WABCOINDIA 5591.2(5626.8)1626
WELCORP 121.85(120.75)422597
WELSPUNIND 77.35(73.15)478071
WHIRLPOOL 1179.45(1166.3)21124
WIPRO 289.95(288.5)2011284
WOCKPHARMA 569.95(564.7)324457
WONDERLA 339.45(339.25)10286
YESBANK 1761.85(1778.5)3744611
ZEEL 518.7(517.2)1654668
ZEELEARN 42.4(41.3)126779
ZENSARTECH 794.95(787.15)4659
ZYDUSWELL 867.4(863.8)2618

బిఎస్‌ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 7.28(6.95)200
ADITYA SPIN. 8.9(9.07)240
AGRO TECH FO 506.8(510.05)186
AISHWARYA TE 4.14(3.95)7400
ALPHAGEO (I) 802.7(807.5)1471
ALU FLUORIDE 54.65(54.5)1389
AMAR RAJA BA 813.35(810.65)23537
ANDHRA BANK 51.2(49.95)186573
ANDHRA CEMEN 8.95(9.11)27626
ANDHRA PETRO 27.65(28.3)26452
ANJANI PORTL 204.55(207.75)1485
ASTRA MICRO 126(123.75)17475
AUROB.PHARMA 714.2(715.15)146087
AVANTEL LTD 220(211.25)3941
AVANTI FEEDS 1941.05(1901.1)45327
B.N.RATHI SE 32.5(32.45)1967
BALAJI AMINE 313.65(313.05)3160
BAMBINO AGRO 174.6(171.6)653
BARTRONICSIN 14(14.15)18469
BHAGIRA.CHEM 170(171)1453
BHAGYA INL 23.1(21.15)14676
BHARATFIN 820.75(802.8)69606
BNR UDYOG 40.25(37.1)11844
CAMBRIDGE 68(67.05)8025
CAT TECHN. .66(.63)11700
CCHHL 13.28(13.2)18941
CCL PRODUCTS 279(278.7)3144
CELESTIAL 22.45(22.4)7842
CIL SECURITS 31.15(34.6)9630
COROM INTER 448.4(425.5)27332
CUBEX TUBING 17.2(16.65)1280
CYIENT 499.85(492.2)2947
DANLAW TECH. 52.6(49)6906
DECAN CEMENT 1133(1120.3)945
DHAN ROTO SP 22.6(23.75)1255
DIAMONPOWER 23.65(22.65)37939
DIVI'S LAB. 656.4(639)95877
DIVYA.GRANIT 99.9(96.15)259
DQ ENT 12.1(12.5)9187
DR.REDDY'S 1998.8(2001.75)62361
EMPEE SUGARS 5.23(5.5)5213
EVEREST ORG. 94.2(94.4)656
FACOR ALLOYS 3.78(3.85)114643
FIRSTOBJ 15.35(15.75)7642
GATI LTD. 112.9(109.2)94694
GAYATRI BIO 11.4(12)15
GAYATRI PROJ 164.6(160.6)25391
GENNEX LAB 3.94(4.04)102077
GMR INFRASTR 16.4(16.1)7829443
GODAVARI DRU 36.5(35)200
GOLDST INFRA 118.25(112.65)6795
GOLDSTONE EN 11.01(10.49)43036
GRANULES (I) 126.55(116.45)681839
GVK POWERINF 12.76(12.55)1998553
HBL P SYS 45.7(44.9)29971
HERITGFOOD 1335.45(1261.25)13833
I.C.S.A. IND 2.8(2.7)450
INCAP LTD. 58.65(55.9)5066
IPAPPM 299.6(293.45)2241
IVRCL LTD 5.23(5.24)355868
KAKATIYA CEM 343.45(342.05)4892
KALLAM SPG. 27.5(28.1)27141
KARAN WOO-SN 1(1)100
KAVERI SEED 563.05(535.05)146736
KCP LTD 102.3(101.65)9891
KERNEX MICRO 32.6(32.6)9557
KNR CONST 220.6(220.35)17406
KREBS BIOCHM 92(92)2000
LANCO INFRA .87(.91)7163999
LOKESH MACH 81.3(79.25)10502
MADHUCON PRJ 28.9(27.55)19387
MOLD-TEK TEC 49.3(51.2)1202
MOSCHIP SEMI 44.35(44.25)19533
MSR INDIA 31.85(30.35)19800
N C L IND. 221.75(209.75)45426
NAGAR.AGRICH 36.05(32.1)32362
NATCO PHARM 765.7(739.3)124735
NCC 87.75(86.25)367445
NEHA INTER. 5.37(5.47)43146
NETTLINX LTD 100.85(102.95)16817
NEULAND LAB. 1279.8(1285.9)302
NIHAR INFO 15.6(15.1)1572
NILE LTD. 583.45(585.4)11351
NTL 4.32(4.25)2350
OIL COUNTRY 42.05(40.6)1740
PADMALAYA TE 7.13(7.5)19741
PALRED 91.75(88.75)1876
PANYAM CEMEN 62.15(59.15)6397
PENNAR STEEL 56.7(53.25)455486
PFL INFOTECH 5.77(5.77)2031
PHYTOCHEM I. 44.75(50.75)54462
PITTI LAMIN. 51.85(50.35)1762
POKARNA LTD 1229.35(1231.45)1393
PRAJAY ENGS. 8.04(7.86)29973
PREMIER EXPL 468.95(458.75)1827
PRISM CEMENT 112.5(112.15)11747
RAIN 126.75(120.15)355905
RAJ PACKAGIN 58.25(58.9)3574
RAJVIR IND 44.75(42.95)5
REG.CERAMIC 5.67(5.46)51
RESTILE CER. 4.94(5.35)12625
SAGAR CEM. 821.75(823.15)175
SAMKRG PIST. 264.5(254.1)7391
SAMPRE NUTRI 40.5(41.5)200
SANGHI IND. 80.7(77.95)180699
SATVAH.ISPAT 38.15(38.2)2735
SAVEN TECHNO 22.45(22.3)3576
SIBAR AUTO 15.21(14.49)10
SMPL 1.74(1.76)33389
SMS PHARMACE 71.95(72)5572
SREE RAYALA 125.9(123.3)734
STEEL EXCH 83.95(83)106138
SUJANA INDUS 1(1.02)80070
SURANATP 4.8(4.65)4000
SURYACHAKRA 1.24(1.18)86217
SURYAMBA SP 61.55(58.45)1051
SURYLAK.COTT 101.7(100.7)819
SUVEN LIFE S 157.55(160.2)43159
TAJ GVK HOTL 160.15(160.95)762
TANLA 32.2(31.85)43984
TRANSCORP IN 19.1(19.05)4934
TRANSGENE BI 2.28(2.18)8410
TRANSPORT CO 284.65(282.3)12270
USHER AGRO 6.9(6.76)9280
VICEROY HOTE 17(16.55)25627
VIJAY TEXTIL 58.8(56)26764
VIMTA LABS 133.35(129.85)2658
VIRAT CRANE 37.95(36.6)4364
VIRINCHI 80.65(81.05)37049
VISAKA IND. 510.3(511.5)22824
VISTA PHARMA 28.4(27.05)171513
VIVIMED LABS 104(101.55)84736
VST INDUS. 2821.2(2728)1339
WATERBASE 108.4(109.55)233356
XLENERGY 1.78(1.8)7728
YBRANTDIGI 6.77(6.92)135007
ZEN TECH 50.9(49.45)8161
ZENOTECH 46.1(46)5661

ఆంధ్రజ్యోతి బిజినెస్
నిజామాబాద్
గురువారం 17 ఆగస్టు 2017

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▲ 321.86	▲ 103.15	▼ 217	▼ 555	▼	▲
31770.89	9897.30	28,805	38,255	64.15	51.02
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)

ఆరోగ్య, గృహ బీమాపై కోటక్ జనరల్ ఇన్సూరెన్స్ దృష్టి

- ఈ ఏడాది రూ.200 కోట్ల ప్రీమియం టార్గెట్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సాధారణ బీమా వ్యాపారంలో తన వాటా పెంచుకునేందుకు కోటక్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందు కోసం త్వరలో మరిన్ని కొత్త పాలసీలు తీసుకురానున్నట్టు కంపెనీ ఎండి, సిఇఒ మహేశ్ బాల సుబ్రమణియన్ చెప్పారు. త్వరలో సైబర్ నేరాల నుంచి రక్షణ కల్పించే పాలసీతోపాటు హోమ్ అండ్ ఫైర్ పాలసీలు తీసుకు రానున్నట్టు తెలిపారు. కొత్త పాలసీలతోపాటు ఇప్పటికే ఉన్న పాలసీలను మరింత ఉధృతంగా మార్కెట్ చేయనున్నట్టు ఆయన చెప్పారు. దీంతో గత ఆర్థిక సంవత్సరం రూ.82 కోట్లున్న ప్రీమియం ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరం రూ.200 కోట్లకు చేరుతుందని, విక్రయించే పాలసీల సంఖ్యా లక్ష నుంచి మూడు లక్షలకు చేరతాయని భావిస్తున్నామని బాలసుబ్రమణియన్ చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం కంపెనీ ప్రీమియం ఆదాయంలో 85 శాతం మోటార్ ఇన్సూరెన్స్ పాలసీల ద్వారా సమకూరింది. ఈ సంవత్సరం ఆరోగ్య, గృహ బీమా పాలసీలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది.

మన దేశంలో సాధారణ బీమా కవరేజ్ చాలా తక్కువగా ఉంది. అయినా ఈ రంగానికి చెందిన 29 బీమా కంపెనీలు గత ఏడాది రూ.1.27 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం సమీకరించాయి. ప్రస్తుతం మన జనాభాల్లో 0.72 శాతం మందికి మాత్రమే సాధారణ బీమా పాలసీ కవరేజ్ ఉండడమే ఇందుకు ప్రధాన కారణమని బాలసుబ్రమణియన్ చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఎన్ని కంపెనీలు వచ్చినా వ్యాపారానికి కొదువలేదని చెప్పారు. మరో రెండేళ్లలో జనరల్ ఇన్సూరెన్స్ పాలసీల ద్వారా సమీకరించే ప్రీమియం ఆదాయం రూ.2 లక్షల కోట్లు మించుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది పంటల బీమా పథకం కూడా పరిశ్రమకు బాగా కలిసొచ్చిందని చెప్పారు. ఐసిఐసిఐ లాంబార్డ్‌తోపాటు ప్రభుత్వ రంగంలోని జిఐసి, ఎన్ఐసి కంపెనీల ఐపిఒల ప్రయత్నాలను బాలసుబ్రమణియన్ స్వాగతించారు. దీంతో పరిశ్రమలో పారదర్శకత పెరుగుతుందన్నారు.

కెవిబిలో ఆధార్ నమోదు విభాగం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ప్రైవేట్ రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి)... చెన్నైలోని నెల్సన్ మాణిక్యం రోడ్ శాఖలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) రీజినల్ ఆఫీస్.. అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డిఎం గజారే ప్రారంభించారు. భారత్‌లో ఈ తరహా సర్వీసును ప్రారంభించిన తొలి ప్రైవేట్ బ్యాంక్ తమదేనని కెవిబి తెలిపింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ వాణిజ్య బ్యాంకులు తమ శాఖల్లో అందుబాటులోకి తీసుకురావాలంటూ గత నెలలో యుఐడిఎఐ ఆదేశించింది.

రూ.1,500 కోట్ల విలువైన భూముల స్వాధీనం

- టిఎస్ఐఐసి వెల్లడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నుంచి స్థలాలు పొంది ఏళ్ల తరబడి నుంచి పరిశ్రమలు నిర్మించకుండా ఖాళీగా ఉన్న సుమారు రూ.1500 కోట్లకు పైగా ఖరీదైన భూ కేటాయింపులను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టిఎస్ఐఐసి) రద్దు చేసింది. స్వాధీనం చేసుకున్న ఈ భూములను కొత్త యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు కేటాయించేందుకు సన్నాహాలు చేస్తోంది. 2009 నుంచి 2014 వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం టిఎస్ఐఐసి అభివృద్ధి చేసిన స్థలాలను, ఖాళీ ప్లాట్లను పొందిన సంస్థలు, పారిశ్రామికవేత్తలు నిబంధనల మేరకు నిర్దిష్ట గడువులోగా పరిశ్రమలను ఏర్పాటు చేయకపోవటంతో అధికారులు గత ఏడాది షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సుమారు ఆరు నెలల నుంచి ఏడాదిపాటు గడువు పొడిగించిన పక్షంలో ప్రతిపాదించిన యూనిట్ల నిర్మాణ పనులు చేపట్టడానికి సిద్దంగా ఉన్నట్టు నోటీసులకు స్పందించి సుమారు 205 మంది పారిశ్రామికవేత్తలు, సంస్థలు అభ్యర్థనలు పంపించాయి.

గడువు పొడిగించినప్పటికీ సద్వినియోగం చేసుకోలేకపోయిన సంస్థలు, పారిశ్రామికవేత్తలకు కేటాయించిన దాదాపు 1200 ఎకరాల స్థలాల కేటాయింపులను రద్దు చేసినట్టు టిఎస్ఐఐసి అధికారులు ప్రకటించారు. ఈ భూముల విలువ సుమారు 1,500 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. 2009 నుంచి 2014 వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం, వేళాపాళా లేని విద్యుత్ కోతలు, ఆర్థిక సంక్షోభం, బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు అందకపోవడంతో తమకు కేటాయించిన స్థలాల్లో యూనిట్లను ఏర్పాటు చేయలేకపోయినట్టు ఆయా సంస్థలు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వానికి విన్నవించారు. ఆయా స్థలాలు పొందిన సంస్థలు, పారిశ్రామికవేత్తలు యూనిట్ల ఏర్పాటు చేయకపోవడంపై సహేతుక కారణం ఉన్నట్టు గుర్తించిన స్థలాలను మినహాయించారు.

బ్యాంకులే వడ్డీ రేట్లు తగ్గించాలి

మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు రెపో రేటు తగ్గింపు
ఎంపిసి మినిట్స్ విడుదల



ముంబై : మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి)లోని మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకే గత ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటును 0.25 శాతం మేరకు తగ్గించినట్టు ఎంపిసి మినిట్స్ ద్వారా వెల్లడైంది. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సారథ్యంలోని ఆరుగురు సభ్యుల ఎంపిసి ఈ నెల 1, 2 తేదీల్లో సమావేశమైన విషయం తెలిసిందే. ఇందులో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు రెపో రేటును 0.25శాతం మేర తగ్గించి 6 శాతానికి చేర్చారు. పరిశ్రమ, ఇతర స్టేక్‌హోల్డర్లు మరింత ఎక్కువగా వడ్డీ రేట్లను తగ్గించాలని ఓ వైపు కోరుతున్నప్పటికీ సభ్యుల నిర్ణయానికే ఆర్‌బిఐ గవర్నర్ ఓటు వేసినట్టు బుధవారంనాడు విడుదల చేసిన మినిట్స్ ద్వారా వెల్లడైంది. ఆరుగురు సభ్యుల్లో నలుగురు రెపో రేటులో 0.25 శాతం తగ్గింపునకు సూచించగా.. రవీందర్ హెచ్ ధొలాకియా మాత్రం 0.5 శాతం తగ్గించాలని కోరారు. మరో సభ్యుడు మైకేల్ దేవవ్రత పాత్ర (ఆర్‌బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) యథాతథ స్థితినే కొనసాగించాలని సూచించారు. కాగా సమావేశం సందర్భంగా పటేల్ మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న ఆహార ధరలు అసాధారణంగా ఉన్నాయని, రానున్న కాలంలో ఎగువకు కదిలేలా ఒత్తిడులకు అవకాశం ఉండవచ్చని హెచ్చరించారు. రెపో రేటు తగ్గించిన మేరకు బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడం చాలా ముఖ్యమని, దీని వల్ల ద్రవ్యోల్బణేతర వృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడానికి ఇంకా అవకాశాలున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు కొంత మేరకు తగ్గిన వడ్డీ రేట్లను తమ ఖాతాదారులకు బదిలీ చేశాయని, పాత రుణాలకు కూడా వడ్డీ రేట్లను తగ్గించేందుకు అవకాశం ఉందని ఆయన చెప్పారు.

మరికొంతకాలం రేట్ల తగ్గింపు ఉండదు : హెచ్ఎస్‌బిసి

ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలో మరి కొంతకాలం పాటు ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉండకపోవచ్చని బ్రిటిష్ బ్రోకరేజీ సంస్థ హెచ్ఎస్‌బిసి ఆర్థికవేత్తలు ఒక నోట్‌లో పేర్కొన్నారు. ఒక వేళ ఏడాది చివరినాటికి ద్రవ్యోల్బణం నాలుగు శాతంకన్నా దిగువ స్థాయికి చేరుకుంటే 0.25 శాతం రేట్ల తగ్గింపునకు అవకాశం ఉండవచ్చని తెలిపారు. కూరగాయల ధరల్లో పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరిగిందని నోట్‌లో పేర్కొన్నారు. ఇక ఏడో వేతన సవరణ సంఘం ఫలితంగా గృహ సూచీలో పెరుగుదల నెలకొందని, వచ్చే ఆరు నెలల్లో హెచ్ఆర్ఎ ప్రభావం మరింతగా ఉండవచ్చన్న అంచనాలు వెలువడుతున్నాయి. జిఎస్‌టి ప్రభావమూ ద్రవ్యోల్బణంపై పడినట్టు హెచ్ఎస్‌బిసి నోట్ పేర్కొంది.

ద్రవ్యోల్బణం మరింత దూసుకుపోతుంది...

- మోర్గాన్ స్టాన్లీ అంచనా

న్యూఢిల్లీ : రిటైల్, టోకు ద్రవ్యోల్బణాలు గడచిన జూలై నెలలో భారీగానే పెరిగాయి. అయితే ఇదే ట్రెండ్ రానున్న నెలల్లోనూ కొనసాగే అవకాశం ఉందని, ఇది వడ్డీ రేట్ల తగ్గింపునకు అవరోధంగా మారనుందని అంతర్జాతీయ ఫైనాన్షియల్ సర్వీసుల దిగ్గజం మోర్గాన్‌స్టాన్లీ నివేదిక స్పష్టం చేసింది. జూలైలో టోకు ధరల ద్రవ్యోల్బణం 1.88 శాతానికి, రిటైల్ ద్రవ్యోల్బణం 2.36 శాతానికి పెరిగిన విషయం తెలిసిందే. ఆగస్టు నెలలో వినియోగదారు ధరల సూచీ (సిపిఐ), టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం (డబ్ల్యుపిఐ)లు వరుసగా 3 శాతం, 2.1 శాతానికి పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఆహార ధరలు, అంతర్జాతీయ మార్కెట్లో కమోడిటీ ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ అంచనాకు వచ్చినట్టు తెలిపింది. గత పరపతి విధాన సమీక్షలో ఆర్‌బిఐ 0.25 శాతం రెపో రేటును తగ్గించిన విషయం తెలిసిందే. అయితే ద్రవ్యోల్బణ ఒత్తిడులు తగ్గితే మరింతగా వడ్డీ రేట్లను తగ్గించడానికి అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. కానీ తదుపరి పరపతి విధానంలో ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించకపోవచ్చని మోర్గాన్‌స్టాన్లీ అంటోంది.

బంగారు ఆభరణాల ఎగుమతులకు చెక్

22 క్యారెట్ల స్వచ్ఛత మించితే నిషేధం

న్యూఢిల్లీ : 22 క్యారెట్ల స్వచ్ఛతకు పైబడిన బంగారు ఆభరణాలు, పతకాలు, ఇతర ఆర్టికల్స్ ఎగుమతులపై ప్రభుత్వం నిషేధం విధించింది. అడ్డదారుల్లో ఎగుమతి ప్రోత్సాహకాలు పొందడానికి కొంత మంది ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి వారికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం తాజా నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) నోటిఫికేషన్ జారీ చేసింది. విదేశీ వాణిజ్య విధానంలో చేసిన సవరణల ప్రకారం.. డొమెస్టిక్ టారిఫ్ ఏరియా, ఎగుమతి నిర్దేశిత యూనిట్లు, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్కులు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్‌లు, బయో టెక్నాలజీ పార్కులు 8 క్యారెట్లు, అంతకు మించి 22 క్యారెట్ల వరకు మాత్రమే బంగారు ఆభరణాలు, ఇతర ఆర్టికల్స్‌ను ఎగుమతి చేయడానికి అనుమతి ఉందని డిజిఎఫ్‌టి పేర్కొంది. అంటే 22 క్యారెట్ల స్వచ్ఛతకు మించిన బంగారు ఆభరణాలు, పతకాలు, ఇతర ఆర్టికల్స్‌ను ఎగుమతి చేయడానికి అవకాశం లేదని తెలిపింది. కొంత మంది ఎగుమతిదారులు 22 క్యారెట్లకు మించిన ఆభరణాలకు కొంత విలువను జోడించి ఎగుమతులు చేస్తూ ఎగుమతి ప్రోత్సాహకాలు పొందుతున్నారని జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతి ప్రోత్సాహక మండలి (జిజెఇపిసి) అధికారి ఒకరు తెలిపారు.

వ్యూహాత్మక అమ్మకాలపై మంత్రుల అత్యున్నత స్థాయి సంఘం

- కేంద్ర కేబినెట్ నిర్ణయం

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ కంపెనీల్లో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నాయకత్వంలో అత్యున్నత స్థాయి కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. జైట్లీతోపాటు ఈ ప్రత్యామ్నాయ యంత్రాంగంలో రోడ్డు రవాణా మంత్రి, పాలనా వ్యవహారాల మంత్రి సభ్యులుగా ఉంటారు. ఏయే కంపెనీలు ఇందుకు అనుకూలం అన్నది పరిశీలించడంతో పాటు వాటికి సంబంధించిన విధివిధానాలను ఈ కమిటీ ఖరారు చేస్తుంది. వ్యూహాత్మక విక్రయంలో వాటాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి గల కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించే దశ నుంచి బిడ్లను ఆహ్వానించే దశ వరకు భిన్న దశల్లో అనుసరించడానికి కావలసిన నియమనిబంధనలు రూపొందిస్తుందని కేబినెట్ సమావేశం అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించిన విధాన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) నిర్ణయాలు ఆచరణీయం చేయడంలో భాగంగా కాలానుగుణంగా అనుసరించాల్సిన వ్యూహాన్ని, మార్పులను కార్యదర్శుల స్థాయి కీలక బృందం పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. వ్యూహాత్మక వాటాల విక్రయం విధివిధానాలను కాలానుగుణంగా సవరించుకోవడం వల్ల ఆ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు.

ఈ ఏడాది పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా 72,500 కోట్ల రూపాయలు సమీకరించాలన్నది లక్ష్యం కాగా అందులో 46,500 కోట్ల రూపాయలు మైనారిటీ వాటాల విక్రయం, 15,000 కోట్ల రూపాయలు వ్యూహాత్మక వాటాల విక్రయం ద్వారా సమీకరించనున్నారు.

ఈశాన్య రాష్ట్రాల పరిశ్రమలకు పన్ను మినహాయింపు

ఈశాన్య రాష్ట్రాలతోపాటు హిమాలయ రాష్ట్రాల్లో పరిశ్రమలకు పన్ను మినహాయింపును 2027 మార్చి వరకు పొడిగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. జిఎస్‌టి అమలు నేపథ్యంలో రిఫండ్ ద్వారా ఈ మినహాయింపును అమలు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలతోపాటు జమ్మూ కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఇంతకుముందు ఈ మినహాయింపును పదేళ్లపాటు పొందాయని, తాజాగా జిఎస్‌టి అమలు నేపథ్యంలో రిఫండ్ ద్వారా ఈ అవకాశాన్ని కల్పించనున్నట్లు వెల్లడించారు. దీంతో 4284 పరిశ్రమలు ప్రయోజనం పొందనున్నట్లు పేర్కొన్నారు.

మూతపడిన పరిశ్రమల్లో అక్రమాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): మూతపడిన పరిశ్రమల పేరుతో ఖాళీగా ఉన్న యూనిట్ నిర్మాణాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమాలను నియంత్రించేందుకు సంబంధిత శాఖలు, సంస్థల అధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. .మూతపడిన పరిశ్రమల భవనాల్లో ఇటీవలి కాలంలో పలురకాల అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నట్టు ప్రభుత్వం గుర్తించింది. ప్రధానంగా కల్తీ పదార్థాలను తయారు చేసి మార్కెట్ చేయడంతోపాటు ఫార్మా, ఫార్ములేషన్ కెమికల్ యూనిట్‌లలో డ్రగ్స్, అందుకు వినియోగపడే ముడి పదార్ధాలను రూపొందించేందుకు వినియోగిస్తున్నట్టు పోలీసుల తనిఖీల్లో వెల్లడైంది. ప్రధానంగా నాచారం, ఉప్పల్, ఇసిఐఎల్, కాటేదాన్, శంషాబాద్, జీడిమెట్ల, ఐడిఎ బొల్లారం తదితర ప్రాంతాల్లో ఏళ్ల క్రితం మూతపడిన పారిశ్రామిక నిర్మాణాలను అక్రమ కార్యకలాపాలకు నెలవుగా ఉన్నాయి.

వ్యయ నియంత్రణకు కార్పొరేట్ల మొగ్గు

న్యూఢిల్లీ : భారత కార్పొరేట్ కంపెనీలు ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోనే వ్యయ నియంత్రణకు భారీ లక్ష్యాలు నిర్దేశించుకున్నట్టు ఒక అధ్యయనంలో తేలింది. వివిధ కంపెనీలు వ్యయాలను 20 శాతం వరకు నియంత్రించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని తొలి ద్వైవార్షిక వ్యయ సర్వేలో తేలినట్టు డెలాయిట్ ప్రకటించింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వచ్చే 24 నెలల కాలంలో వ్యయ నియంత్రణ అమలుపరుస్తామని 76 శాతం కంపెనీలు చెప్పగా భారత్‌లో వాటి సంఖ్య 95 శాతం ఉన్నట్టు పేర్కొంది. వచ్చే రెండేళ్ల కాలానికి భారతీయ కంపెనీలకు అమ్మకాల్లో వృద్ధి సాధించడం, వ్యవస్థాత్మక నిర్వహణ, ప్రతిభను నిలబెట్టుకోవడం, లాభదాయకతే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించే అంశాలని 'అనిశ్చితిలో మనుగడ' పేరుతో రూపొందించిన ఆ నివేదికలో తెలిపారు. ఇండియా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా, హాంకాంగ్, సింగపూర్‌లకు చెందిన 299 వ్యాపారవేత్తలను సర్వేలో భాగంగా ప్రశ్నించారు. వృద్ధిని పెంచుకోవడానికి, పోటీ సామర్థ్యం సాధించడానికి వ్యయ నియంత్రణ అమలు పరచాలనుకుంటున్నట్టు వారు తెలిపారు.



దక్షిణ కొరియా టెక్స్‌టైల్స్ ప్రతినిధి బృందంతో మంత్రి కె తారక రామారావు

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టండి

దక్షిణ కొరియా కంపెనీలను కోరిన కెటిఆర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో కీలక పెట్టుబడిదారులుగా ఉండాలని దక్షిణ కొరియా టెక్స్‌టైల్ దిగ్గజాలను రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కె తారక రామారావు కోరారు. బుధవారంనాడిక్కడ కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి బృందంతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొపోతీ ఛైర్మన్, యంగోన్ కార్పొరేషన్ అధినేత కిహక్ సుంగ్ నేతృత్వంలోని బృందానికి మంత్రి కెటిఆర్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ స్వరూపం, మౌలిక సదుపాయాల కల్పన తదితర విషయాలను వివరించారు. సుమారు రెండు వేల ఎకరాల్లో విస్తరించనున్న టెక్స్‌టైల్ పార్క్ దేశీయ పరిశ్రమలతోపాటు అంతర్జాతీయ పరిశ్రమలకు కేంద్రంగా ప్రధాన వేదికగా మారనున్నదని చెప్పారు. పార్క్‌లో పెట్టుబడులకు ముందుకు వచ్చే కంపెనీలకు దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వలేనన్ని ప్రోత్సహకాలు సమకూర్చనున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఆయా కంపెనీలు కోరుకున్న విధంగా పార్కులో మౌలిక వసతులను కల్పించనున్నట్టు పేర్కొన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమల అవసరాల కోసం ఇక్కడి కార్మికుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా శిక్షణా సంస్థను నెలకొల్పనున్నట్టు చెప్పారు. దీంతో పలు అంతర్జాతీయ కంపెనీలకు తెలంగాణలో నైపుణ్యం కలిగిన కార్మికులు అందుబాటులో ఉంటారని తెలిపారు. వరంగల్ కాకతీయ పార్క్‌లో అవసరమైన పక్షంలో దక్షిణ కొరియా కంపెనీలకు ప్రత్యేకంగా కొంత స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. టెక్స్‌టైల్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తమను విశేషంగా ఆకట్టుకుందని దక్షిణ కొరియా ప్రతినిధి సుంగ్ అన్నారు.

టెక్స్‌టైల్ పార్క్‌కు అవసరమైన విద్యుత్, కార్మికుల లభ్యత, ప్రోత్సాహకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్‌లో విమానయాన సౌకర్యం గురించి మంత్రిని ఆరా తీశారు. దీనిపై స్పందించిన మంత్రి కెటిఆర్.. అంతర్జాతీయ స్థాయి యాంకర్ ఇన్వెస్టర్లను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి త్వరలోనే వరంగల్‌లో ఎయిర్ స్ట్రిప్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పరిశ్రమలు,ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, టెక్స్‌టైల్ డైరెక్టర్ శైలాజా రామయ్యర్, టిఎస్ఐఐసి సిఇఒ మధుసూధన్ పాల్గొన్నారు. కాగా దక్షిణ కొరియా ప్రతినిధుల బృందం గురువారం మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న టెక్స్‌టైల్స్ క్లస్టర్లను, స్థానికంగా పని చేస్తున్న పరిశ్రమలను పరిశీలించనున్నట్టు అధికారులు తెలిపారు.

మార్కెట్లపై జిఎస్‌టి ప్రభావం ఎలా ఉందంటే..

- భౌగోళిక ఉద్రిక్తతలు విషమిస్తే అమ్మకాల హోరు
- కోటక్ సెక్యూరిటీస్ ఎండి కమలేష్ రావు



జిఎస్‌టి అమల్లోకి వచ్చి నెలన్నర గడిచింది. స్టాక్ మార్కెట్‌పై ఇది ఎలాంటి ప్రభావం చూపించింది? కంపెనీల లాభాలను ఏ మేరకు దెబ్బతీసింది? మార్కెట్‌కు పొంచి ఉన్న ప్రమాదాలు ఏమిటి? అన్న విషయాలను కోటక్ సెక్యూరిటీస్ ఎండి, సిఇఒ కమలేష్ రావు 'ఆంధ్రజ్యోతి బిజినెస్'తో పంచుకున్నారు.

జిఎస్‌టి జూలై నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. దేశం ఇందుకోసం ఎంతోకాలంగా ఎదురుచూసింది. దీంతో దేశ పరోక్ష పన్నుల చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. అయితే జిఎస్‌టిపై వినియోగదారులు, వ్యాపారులు, చిన్న వ్యాపార సంస్థలు అనేక భయాలు వ్యక్తం చేశాయి. అయినా సరే ప్రస్తుత పరోక్ష పన్నుల వ్యవస్థలోని ఇబ్బందులను తొలగించి, పన్నుల విధానాన్ని సులభతరం చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టికి ఓటేశాయి.

తగ్గిన అమ్మకాల వృద్ధి రేటు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి కంపెనీలు తమ ఆర్థిక ఫలితాలు ప్రకటించే జూలై నుంచే జిఎస్‌టి అమల్లోకి వచ్చింది. దీనికి ముందు నుంచే హోల్‌సేల్ వ్యాపారస్తులు నిల్వలు తగ్గించుకునే ఉద్దేశంతో తుది ఉత్పత్తుల కొనుగోళ్లు తగ్గించేశారనే వార్తలు వినిపించాయి. జిఎస్‌టికి ముందు కొనుగోలు చేసిన వస్తువులపై చెల్లించే వ్యాట్‌పై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) లభించదనే ఉద్దేశంతో వీరీ పని చేసినట్టు సమాచారం. దీంతో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఆటోమొబైల్, కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీల ఆదాయం కొంత వరకు దెబ్బతింది. గణాంకాలను పరిశీలిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 221 బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల అమ్మకాలు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 2.6 శాతం మాత్రమే పెరిగాయి. ఇటీవలి కాలంలో నమోదైన తక్కువ వృద్ధి రేటు ఇదే.

లాభాలకూ దెబ్బ

అమ్మకాల వృద్ధి రేటు తగ్గడంతో ఆ ప్రభావం కంపెనీల లాభాలపైనా కనిపించింది. జిఎస్‌టికి ముందు కొన్ని కంపెనీల చానల్ పార్ట్‌నర్స్‌గా ఉన్న వారు సరుకులు వదిలించుకునేందుకు, భారీ డిస్కౌంట్‌లతో అమ్మకాలు జరిపారు. ఈ డిస్కౌంట్ అమ్మకాలతో వారికి వచ్చిన నష్టాలను కొన్ని కంపెనీలు భరించాయి. ఈ ప్రభావం కూడా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీల లాభాలను దెబ్బతీసింది.

మార్కెట్ సెంటిమెంట్

జిఎస్‌టితో తొలి త్రైమాసికంలో కంపెనీల లాభాల వృద్ధి రేటుకు గండిపడినా స్టాక్ మార్కెట్లో మాత్రం ఆ ప్రభావం కనిపించ లేదు. అందుకే జూలైలో సెన్సెక్స్, నిఫ్టీ జీవిత కాల గరిష్ఠానికి చేరాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో పాటు ఇంకా అనేక విషయాలు ఇందుకు దోహదం చేశాయి. దేశ, విదేశీ సంస్థాగత పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు దూకుడుగా పెట్టుబడులు పెట్టడం కూడా ఇందుకు కలిసొచ్చింది. జిఎస్‌టితో తొలి త్రైమాసికంలో కంపెనీల ఆర్థిక ఫలితాలు కొంత నిరాశ పరిచినా, అది తాత్కాలికమే. జిఎస్‌టి అమలులోకి వచ్చిన జూలై నెలలో అనేక రంగాల్లో వృద్ధి రేటు కనిపించడమే ఇందుకు ఉదాహరణ. ప్రయాణికుల కార్ల అమ్మకాలైతే జూలైలో భారీగానే పెరిగాయి. దీంతో తొలి త్రైమాసిక నష్టాలను చాలా కంపెనీలు మిగతా తొమ్మిది నెలల్లో భర్తీ చేసుకుంటాయనే అంచనాలు వినిపిస్తున్నాయి.

పొంచి ఉన్న ఉద్రిక్తతలు

మొత్తం మీద జిఎస్‌టి ప్రభావాన్ని స్టాక్ మార్కెట్ సానుకూలంగానే స్వీకరించింది. ప్రస్తుతం మార్కెట్ కొంత ఆటుపోట్లకు లోనవుతోంది. అయినా పెద్ద మొత్తంలో పెట్టుబడుల కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారు. సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్ సంస్థలే ప్రతి నెలా దాదాపు రూ.4,000 కోట్లు సమీకరిస్తున్నాయి. ఈ సంస్థలు ఈ నిధులను ఏదోలా స్టాక్ మార్కెట్లోనే ఇన్వెస్ట్ చేయాలి. అలా అని మార్కెట్‌కు రిస్కు లేదని చెప్పలేం. భారత-చైనా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలు, అమెరికా-ఉత్తర కొరియా ఉద్రిక్తతలను మార్కెట్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకోలేదు. ఈ రెండు విషయాల్లో ప్రస్తుతం 'మాట'ల యుద్ధమే కొనసాగుతోంది. పరిస్థితులు విషమించి యుద్ధ మేఘాలు ఏ మాత్రం వర్షించినా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు తప్పదు.



జలసౌధలో ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన మంత్రి హరీశ్‌రావు

జూన్ కల్లా ఎస్సారెస్పీ రెండో దశ పూర్తి

● సమీక్షలో అధికారులకు హరీశ్‌రావు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ రెండో దశ ప్రాజెక్టు పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. బుధవారం నాడిక్కడ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2 పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇకపై ప్రతివారం సమీక్షించాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ స్టేజ్-2 కింద రూ.1321 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,13,175 ఎకరాలకు, ఖమ్మం జిల్లా పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో 75,262 ఎకరాలకు, వరంగల్ జిల్లా వర్ధన్నపేట, పాలకుర్తి, డోర్నకల్ నియోజకవర్గాల్లో 1,09,512 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. వచ్చే ఏడాది కాళేశ్వరంతో ఎస్సారెస్పీని కనెక్ట్ చేస్తున్నందున ఈ లోగా శ్రీరాం సాగర్ రెండో దశ పనులు పూర్తి కావాలన్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌ఎండీకి ఎగువ, దిగువ ప్రాంతాల్లో కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. శ్రీరామ్ సాగర్ నీటిని ఇప్పటిదాకా చూడని జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గాలకు సాగునీరందించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్ రావు, ఈఎన్‌సీ (అడ్మిన్) నాగేందర్ రావు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీకి రోడ్‌మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ నియామకాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణితో సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఘంటా చక్రపాణి నేతృత్వంలోని టీఎస్‌పీఎస్సీ అధికారులు, సీఎస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కనీసం వారంలో ఒకసారి సమావేశమై ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ, గురుకుల విద్యాలయాల్లోనూ వేలాది మంది ఉపాధ్యాయుల నియామకాలు జరపాల్సి ఉన్నందున దానికి సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిని సీఎం ఆదేశించారు. ఈ మేరకు అధికారులంతా పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాగా టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటికే 58 నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను ముందుకు తీసుకుపోతున్నట్లు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు వివరించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటికే 5వేల మందికి పైగా నియామకం అయ్యారని, మరో నెలలో 12 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. న్యాయపరమైన వివాదాలు కూడా కొలిక్కి వచ్చినందున త్వరలోనే గ్రూప్-1, 2, ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు.

నియామకాలు 'ఉమ్మడి'గానా.. కొత్తజిల్లాల ప్రకారమా?

ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి.. బుధవారం సచివాలయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి, సీఎస్ ఎస్పీ సింగ్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, న్యాయ శాఖ కార్యదర్శి నిరంజన్‌రావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి రంజీవ్ ఆచార్య, జీఏడీ ముఖ్యకార్యదర్శి ఆధర్ సిన్హా తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియకు అవలంబించాల్సిన వ్యూహంపై చర్చించారు. శాఖల వారీగా ఉద్యోగాల భర్తీకి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది ఏర్పడే ఖాళీల వివరాలను కూడా ముందుగానే తీసుకొని నియామకాలు చేపట్టాలని నిర్ణయించారు. కాగా ఈ నోటిఫికేషన్లను.. రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జారీ చేయాలా? కొత్త జిల్లాల ప్రకారమా? అనే విషయంలో న్యాయ సలహాలు ఇవ్వాలని అధికారులను కడియం ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం జోనల్ వ్యవస్థను రద్దు చేసి కొన్ని పోస్టులను జిల్లా స్థాయికి, మరి కొన్ని పోస్టులను రాష్ట్రస్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ క్రమంలో జోనల్ వ్యవస్థపై నిర్ణయం వెల్లడి కాకుండా ఉద్యోగాల భర్తీ ఎలా? అనే అంశాన్ని సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో న్యాయ సలహాలు, నిబంధనలతో రావాలని న్యాయశాఖ అధికారులు, జీఏడీ అధికారులను కడియం ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు 21న మరోసారి సమావేశం నిర్వహించనున్నట్టు కడియం చెప్పారు.

9 నోటిఫికేషన్లకు పరీక్షలు అక్టోబరులో

పంద్రాగస్టు సందర్భంగా విడుదల చేసిన 2,345 పోస్టుల భర్తీకి 9నోటిఫికేన్లు జారీ చేసిన టీఎస్పీఎస్సీ వాటి పరీక్ష తేదీలను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈ నెల 21న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, రేడియాలాజికల్ ఫిజిక్స్, ఫిజిసిస్ట్‌లో లెక్చరర్లు, అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్ పోస్టుల భర్తీకి అక్టోబరు 8న పరీక్ష నిర్వహిస్తారు.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ట్యూటర్ల భర్తీకి అక్టోబరు 14న, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ (స్పెషలిస్ట్) పోస్టుల భర్తీకి అక్టోబరు 22న పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి అక్టోబరు 14న, సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అక్టోబరు 22న, బీట్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి అక్టోబరు 29న పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొంది.

మమ్మల్ని బద్నాం చేస్తున్నరు

● గతంలోనే మాకు రూ.1.8 లక్షల వరకు వచ్చేవి: ఘంటా



భారీగా వేతనాలు పెరిగాయని మీడియాలో ఫొటోలతో వార్తలు ప్రచురించి తమను బద్నాం చేస్తున్నారని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి అన్నారు. బుధవారం జరిగిన సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ.80 వేల వేతనం ఉన్నప్పుడే అలవెన్సులతో కలిపి రూ.1.8లక్షల వరకు వేతనం వచ్చేదని, కొత్తగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పే స్కేల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులకు వర్తింపజేసిందన్నారు. ఇప్పటికే కేంద్ర సర్వీసుల్లో పనిచేస్తున్న సివిల్ సర్వీస్ అధికారులు, జడ్జీలు, పీఎస్సీలకు వర్తింపజేశారని, తాజాగా ప్రభుత్వ అలవెన్సులు, బేసిక్ కలిపి గుండుగుత్తగా రూ.2.25లక్షలు చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వివరణ ఇచ్చారు. పేస్కేల్స్ వల్ల రూ12 నుంచి రూ.15 వేల వరకే పెరిగి ఉంటుందని, కానీ ఈ అంశాన్ని పక్కనబెట్టి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో చిలువలు పలువలు చేయటం సరైందికాదన్నారు. కాగా బుధవారం జరిగిన సమీక్ష టీఎస్‌పీఎస్సీపై జరిగింది కాదని, నోటిఫికేషన్ల జారీ అనంతరం తలెత్తుతున్న సమస్యలు, నిబంధనలకు సంబంధించి జీవోల పరంగా సమస్యలపై జరిగిందన్నారు. సీఎం ఉద్యోగ ప్రకటన జారీ నేపథ్యంలో ఖాళీల భర్తీకి రోడ్‌మ్యాప్ వేసేందుకు సమావేశం జరిగినట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఇండెంట్లు, అర్హతలు, జీవోల ప్రకారమే తాము నోటిఫికేషన్లు జారీ చేసి, ఖాళీలను భర్తీచేస్తామన్నారు.

తెలంగాణకు 653 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రానున్నాయి. ఇప్పటికే సుమారు రూ.547 కోట్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం మరో రూ.653 కోట్లను ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. పథకం పరిధిలోకి ఎస్సారెస్పీ-2, దేవాదుల, బీమా, వరద కాలువ, పెద్దవాగు, ర్యాలివాగు, మత్తడివాగు, కొమరంబీం, పాలెంవాగు, గొల్లవాగు వంటి 11 ప్రాజెక్టులను చేర్చారు. ఈ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.1100 కోట్లను కేంద్రం ఇవ్వనుంది. ఇప్పటికే ఇందులో కొంత మొత్తాన్ని విడుదల చేసింది. త్వరలోనే మిగిలిన మొత్తాన్ని విడుదల చేసే అవకాశం ఉంది. కొన్ని ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను ఇంకా కేంద్రానికి పంపించలేదు. సమాచారాన్ని పంపించిన వెంటనే కేంద్రం నిధుల విడుదలకు సంబంధించిన చర్యల్ని తీసుకుంటుంది. నాబార్డ్ కూడా కొంత రుణాన్ని సమకూర్చడానికి ముందుకు వచ్చింది. ఈ రుణ విడుదలపై కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వాల్సి ఉంది. ఈ పథకం కింద పైన పేర్కొన్న 11 ప్రాజెక్టులతో పాటు మరో 28 ప్రాజెక్టులని చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలని కేంద్రానికి పంపించింది. వీటిని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వాటి డీపీఆర్‌లను కేంద్రానికి సమర్పించాల్సి ఉంది. డీపీఆర్‌లను పరిశీలించిన అనంతరం వాటికి ఎంత ఆర్థిక సాయం చేస్తారో కేంద్రం వెల్లడించనుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం ప్రకటించినపుడు నాబార్డుకు 9086 కోట్లు సేకరించుకొనే అవకాశం ఇచ్చారు. అందులో గరిష్ఠంగా రూ.2414 కోట్లు ఆంధ్రా పోలవరం కింద దక్కించుకుంది.

22న ఘనంగా రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు

● రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.10 కోట్లు 10 ఎకరాల స్థలం: నాయిని



హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతోంది. గ్రామీణ ప్రాంత పేద రెడ్డి విద్యార్థులకు నగరంలో వసతి కల్పించి, విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో 1917లో రాజాబహదూర్ వెంకట్రామి రెడ్డి నగరంలో రెడ్డి హాస్టల్‌ను స్థాపించారు. శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నెల 22న కొత్వాల్ వెంకటరామిరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. బుధవారం సచివాలయంలో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.10 కోట్లు, 10 ఎకరాల స్థలం మంజూరు చేశామన్నారు. 22న ఈ స్థలంలో హాస్టల్ కాంప్లెక్స్ తదితర భవనాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అబిడ్స్‌లో 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న హాస్టల్‌లో ప్రస్తుతం వెయ్యి మందికి పైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, జస్టిస్ జీవన్ రెడ్డితో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇక్కడ వసతి పొందడం విశేషం. విలేకరుల సమావేశంలో చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, ఓఎస్డీ దేశపతి, హాస్టల్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు జగదీశ్వర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు. తమ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరని, మరో పదేళ్ల సీఎంగా కేసీఆరే ఉంటారని నాయిని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రెడ్డి కులస్థులు కుట్ర చేస్తున్నారని ప్రభుత్వంలోని కొందరు బహిరంగంగా చర్చించుకుంటున్నారని విలేకరులు చెప్పగా.. అసెంబ్లీలో చాలా మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, రెడ్డి కులస్థులు అన్ని పార్టీల్లో ఉన్నారని, తమ ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరమూ కాదన్నారు.

నల్లగొండ.. తెలంగాణలో అంతర్భాగం కాదా?

● జిల్లాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర: జూపల్లి



శ్రీనివాస్‌గౌడ్, మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): "నల్లగొండ జిల్లా తెలంగాణలో అంతర్భాగం కాదా? అక్కడి వాళ్లు రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన లేదా? డిండికి నీళ్లు ఇవ్వద్దా? పాలమూరు ప్రాజెక్టులపై అనవసర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారు? ఈ రెండు జిల్లాల ప్రజల మధ్య విద్వేషాలు ఎందుకు రెచ్చగొడుతున్నారు?" అని కాంగ్రెస్‌నేతల్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన మహబూబ్‌నగర్ జిల్లా టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే పచ్చగా మారుతోందన్నారు. పాలమూరు జిల్లాలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వాళ్లంతా తెలంగాణ ద్రోహులే అన్నారు. బుధవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు రావాల్సిన నీటిని ఆంధ్రాకు తరలించుకుపోతున్నా నోరు మెదపని కాంగ్రెస్, టీడీపీ నేతలు ఇప్పుడు జిల్లాలమధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనిచూస్తున్నారన్నారు. కాగా, "పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ కాదు.. ఓపెన్ టేబుల్‌చర్చ పెట్టండి. దమ్ముంటే ప్రజల్లోకి రండి. అక్కడ చర్చిద్దాం. వాళ్లే నిర్ణయిస్తారు" అని కాంగ్రెస్ నేతలకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి సవాల్ చేశారు.

ప్రీపెయిడ్ కరెంట్...!

● ప్రభుత్వ ఆఫీసుల తిక్క కుదిర్చేందుకే

● డిస్కంల వినూత్న ఆలోచన

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రీ పెయిడ్.. ఈ మాట ఇప్పటిదాకా సెల్ ఫోన్ కంపెనీల సేవలకే ఉండేది. కాలక్రమంలో టీవీ కనెక్షన్లకు విస్తరించింది. ఇక ముందు కరెంట్ బిల్లుల విషయంలో కూడా ఈ విధానం అమలు చేయాలని డిస్కంలు నిర్ణయించాయి. కరెంట్ వాడుకోవడమే తప్ప.. బిల్లు కట్టడం ఎరుగని సర్కారీ ఆఫీసులను గాడిలో పెట్టేందుకే ఈ కొత్త విధానం అమలు చేయనున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ ప్రీ పెయిడ్ మీటరింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించాయి. తొలి దశలో ప్రయోగాత్మకంగా ఎస్పీడీసీఎల్ పరిధిలోని కార్యాలయాలన్నింట్లో అమలు చేయనున్నారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో 19 వేల సింగిల్‌ఫేజ్, 6500ల త్రీ ఫేజ్ ప్రభుత్వ కనెక్షన్లు ఉన్నాయి. మూడు నెలల్లో 600 సింగిల్‌ఫేజ్ కనెక్షన్లకు ప్రీపెయిడ్ మీటర్లు పెట్టారు. నెలరోజుల్లో అన్నీ కనెక్షన్లకు ప్రీ పెయిడ్ మీటర్లు పెడతామని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఒకరు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్పీడీసీఎల్(హైదరాబాద్) పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు రూ.1566.55 కోట్లు బాకీ పడగా... ఎన్పీడీసీఎల్(వరంగల్) పరిధిలోని ప్రభుత్వ ఆఫీసుల బాకీ రూ.849.67 కోట్లు. వెరసి మొత్తం రూ.2416.22 కోట్లు.

పైసలైపోగానే కట్

ప్రీ పెయిడ్ మీటరింగ్ విధానంలో ప్రభుత్వ కార్యాలయాలు ముందస్తుగా బిల్లు చెల్లించాలి. సగటున ఆర్నెల్ల కాలంలో ఎంత కరెంట్ వాడారో అంతే మొత్తంలో నెల బిల్లును అడ్వాన్స్‌గా కట్టి... మీటర్‌ను చార్జ్ చేసుకోవాలి. కట్టిన డబ్బుకు కరెంట్ అంతా వాడుకోగానే మీటర్ దానంతటదే ఆగిపోతుంది. అయితే మీటర్‌లో అమర్చిన ఓ ప్రత్యేక బటన్ ద్వారా 48 గంటలపాటు అత్యవసర ప్రాతిపదికన కరెంట్ సరఫరా అవుతుంది. ఈ లోపులో మీటర్‌ను తిరిగి రీచార్జ్ చేసుకోవాలి. లేకపోతే కరెంట్ సరఫరా ఉండదు.

డబుల్ మోడ్

కొత్తగా కార్యాలయాలకు పెట్టే మీటర్లు డబుల్ మోడ్ (ప్రీపెయిడ్/పోస్ట్ పెయిడ్)లో పనిచేస్తాయి. ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం ప్రీ పెయిడ్ విధానమే అమల్లో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రయోగాత్మకంగా ఎస్పీడీసీఎల్ పరిధిలో ఈ మీటర్లను బిగించి... కాలక్రమంలో ఎన్పీడీసీఎల్‌కు విస్తరించనున్నారు. ఆ తర్వాత సాధారణ వినియోగదారులకు కూడా విస్తరింపజేస్తామని తెలిపారు.

డిగ్రీలో డిటెన్షన్..!

సమాలోచనలు చేస్తున్న ఉన్నత విద్యామండలి

● రెండు సెమిస్టర్లలో 50 శాతం మార్కులు తప్పనిసరి

● లేకుంటే మళ్లీ అదే తరగతి చదవాల్సిందే..

హైదరాబాద్, అగస్టు 16 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కోర్సుల్లోనూ డిటెన్షన్ విధానం అమలు చేసేందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించి ఉన్నత స్థాయిలో సమాలోచనలు చేస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే ఇకపై డిగ్రీలో పై తరగతికి వెళ్లాలంటే తప్పకుండా తగినన్ని మార్కులు సాధించాల్సిందే. లేదంటే మళ్లీ అదే తరగతి చదవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. డిటెన్షన్ విధానానికి మొదటి రెండు సెమిస్టర్లలో కలిపి కనీసం 50శాతం మార్కుల నిబంధన పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. 50శాతం కన్నా తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను పై సెమిస్టర్‌కు అనుమతించకుండా డిటెయిన్ చేయాలని నిర్ణయించారు. ఈ విధానాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిపై ఉన్నత విద్యామండలి అధికారులు ఇటీవల పలు వర్సిటీల వీసీలతో సమావేశమై చర్చించారు. డిటెన్షన్ విధానం అమలుపై గతేడాది నుంచే ఆలోచనలు చేస్తున్నారు. 2016-17 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో సీబీసీఎస్(చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్)ను అమలు చేశారు. ఈ విధానంలో భాగంగా ప్రతి సంవత్సరం రెండు సెమిస్టర్లను నిర్వహించనున్నారు. వాస్తవానికి డిటెన్షన్ విధానం అనేది సీబీసీఎస్ ప్రాథమిక నిబంధనల్లో ఒకటి. అయితే మన అధికారులు మాత్రం మొదటి ఏడాది డిటెన్షన్ విధానాన్ని పక్కన పెట్టారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని దీనిపై విస్తృతంగా ఆలోచనలు చేయాలని, పలు మార్పులతో ప్రవేశపెట్టాలని గతంలో నిర్ణయించి వాయిదా వేశారు. అందుకు అనుగుణంగానే దీనిపై చర్చలు జరిపి ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి కూడా పంపించినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అమలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ విధానం అమలు చేయడం వల్ల డిగ్రీ రెండు, మూడు సంవత్సరాల్లో ఉన్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికీ ప్రస్తుతం ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులపై ప్రభావం పడనుంది. డిటెన్షన్ విధానం అమలు చేయాలనే నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు, అధ్యాపకులు ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానం అమలు చేస్తే విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అంచనా వేస్తున్నారు.

అయోమయం.. గందరగోళం

డిగ్రీ అడ్మిషన్లలో లోపించిన స్పష్టత

● మూడో విడత కేటాయింపు జరిగినట్లా..? లేదా..?

● కళాశాలలకు అందని జాబితా

● ప్రవేశాల నిలిపివేతపై విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): డిగ్రీ కోర్సుల్లో ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ అంతా గందరగోళంగా మారింది. అసలు సీట్లు కేటాయించారో..? లేదో తెలియని పరిస్థితి నెలకొనడం గమనార్హం. ఇటీవల అధికారులు డిగ్రీలో ప్రవేశాలకు గానూ మూడో దశ సీట్లను కేటాయించినట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అలాట్‌మెంట్ లెటర్లు కూడా జారీ చేశారు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. కేటాయించిన కాలేజీలో అడ్మిషన్ తీసుకునేందుకు వెళ్లిన విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది. సీట్ల కేటాయింపుపై దోస్త్ కన్వీనర్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని, విద్యార్థుల జాబితా కూడా అందలేదని ఆయా కాలేజీల యాజమాన్యాలు తేల్చి చెబుతున్నాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అసలు తమకు సీటు వచ్చినట్లా..? లేనట్లా..? ఒక వేళ సీటు వస్తే అది ఉన్నట్లా..? లేనట్లా..? అనే ప్రశ్నలకు సమాధానం తెలియక సతమతమవుతున్నారు. అలాట్‌మెంట్ లెటర్లతో కాలేజీలు, నాంపల్లిలోని డిగ్రీ కార్యాలయం, మాసబ్‌ట్యాంక్‌లోని దోస్త్ కన్వీనర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసున్నారు. అయితే, మూడో దశ కౌన్సెలింగ్‌లో పలు సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఈ సీట్ల కేటాయింపును రద్దు చేయాలని అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. మళ్లీ సీట్లను కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

నేటి నుంచి రూబెల్లా టీకాల కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రూబెల్లా వ్యాధి నివారణ కోసం టీకాలిచ్చే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా గురువారం ప్రారంభం కానుంది. ఐదు వారాలపాటు కొనసాగనున్న కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సున్న పిల్లలకు టీకాలు వేస్తారు. అన్ని వైద్యశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో ఈ టీకాలు ఇవ్వనున్నారు. రాజ్ భవన్ స్కూల్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి గురువారం పిల్లలకు టీకాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. స్కూళ్ల బయట ఉన్న పిల్లలకు కూడా ఈ టీకాలను వేయడానికి వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది.

ఆస్పత్రిలో చందూలాల్

● వైరల్‌ఫీవర్, కిడ్నీ వ్యాధితో కిమ్స్‌లో చేరిన మంత్రి

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: వైరల్ ఫీవర్, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 4 రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన మంత్రిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌లో చేర్పించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చందూలాల్ 2 నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తుండటంతో వైరల్ ఫీవర్‌కు గురైనట్లు తెలిసింది. అయితే, మంత్రి కోలుకుంటున్నారని, గురువారం డిశ్చార్జి చేసే అవకాశముందని కిమ్స్ వైద్యులు తెలిపినట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న చందూలాల్ అనారోగ్యం వల్లే మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనలేకపోయారు. చందూలాల్ ఆరోగ్యంపై జరిగిన ప్రచారంలో నిజంలేదని, రెండు రోజుల్లో ములుగు నియోజక వర్గంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి పీఏ ప్రవీణ్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

టాటా సంస్థ ఉద్యోగులకు రిమాండ్

ఆదిభట్ల : టాటా సంస్థ ఎదుట ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న ఆరుగురు ఉద్యోగులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల ఐటీ జోన్ పరిధిలోని టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ సంస్థ ఎదుట ఆ సంస్థకు చెందిన ఉద్యోగులు వారం రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న విషయం విదితమే. ఆరుగురు ఉద్యోగులు సమీర్‌ముల్లా, మహేష్‌కుమార్, బ్రహ్మావరపు రామాంజనేయులు, బికన్‌సదానంద్, కొత్తగళ్ల రాజ్‌కుమార్, సుచర్‌వట్టప్పస్వామి శివకుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

దండకారణ్యంలో నక్సల్బరీ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం జరిగి యాభై ఏళ్లు పూర్తయిన సందర్భంగా దండకారణ్యంలో సీపీఐ(మావోయిస్టు) పార్టీ రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించింది. దండకారణ్యంలో ఆదివాసీలతో 50 ఏళ్ల నక్సల్బరీ సందర్భాన్ని వేడుకగా నిర్వహించుకున్నామని ఆ పార్టీ దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ వెల్లడించింది. అమరుల కుటుంబానికి చెందిన ఓ యువ మావోయిస్టుతో అమరుల స్మారక స్థూపావిష్కరణ చేయించామని తెలిపింది. తెలుగు, హిందీ, గోండి ఇతర భాషల్లో నేతలు ప్రసంగించారని, దండకారణ్య చేతన్ నాట్యమంచ్ నేతృత్వంలో పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని కమిటీ పేర్కొంది. కాగా, వేడుకలు ముగియగానే చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆదివాసీ గ్రామాలపై విరుచుకుపడి, అక్రమ అరెస్టులు చేసిందని దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ తెలిపింది. వారిని విడుదల చేయాలని కోరింది.

కర్ణాటక వాటర్‌షెడ్ ఫలితాలపై అధ్యయనం

హైదరాబాద్, ఆగస్ట్ 16(ఆంధ్రజ్యోతి): వాటర్‌షెడ్ కార్యక్రమాల ఫలితాల అధ్యయనానికి తెలంగాణకు చెందిన 35 మంది అధికారుల బృందం కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనుంది. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా అధికారులు కామరాజ్‌నగర్ జిల్లా హరావేలోని సుజల వాటర్‌షెడ్ పథకాన్ని సందర్శిస్తారని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ తెలిపారు. ఈ పర్యటన అనంతరం మరికొన్ని జిల్లాల అధికారులను కూడా కర్ణాటక తదితర రాష్ట్రాలకు పంపిస్తామన్నారు.

బిడ్డింగ్ ద్వారానే సౌర విద్యుత్ కొనుగోళ్లు

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా పోటీ విధానంలోనే సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. తాత్కాలిక, దీర్ఘకాలిక అవసరాలకు 5 మెగావాట్లు ఆపైన ప్రాజెక్టు నుంచి సౌర విద్యుత్ కొనుగోలు చేయాలంటే పోటీ బిడ్డింగ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా 2022 నాటికి 1.75 లక్షల మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం సాధించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా జీఎస్టీలోనూ సోలార్‌ప్యానళ్లు, బ్యాటరీలకు భారీగా రాయితీలు ప్రకటించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సౌర విద్యుత్ యూనిట్‌కు రూ.2.50 లోపే లభ్యమవుతున్న నేపథ్యంలో పోటీ బిడ్డింగ్‌తో ఈ ధర మరింత తగ్గే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోంది. సంప్రదాయేతర ఇంధన వనరులను పెంపొందించుకునే చర్యల్లో భాగంగా కాలం చెల్లిన 37 వేల మెగావాట్ల థర్మల్ కేంద్రాలను మూసేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే చైనా, దక్షిణ కొరియా, తైవాన్, జర్మనీ దేశాలు గ్రీన్‌పవర్ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో భారత్‌లోనూ థర్మల్ విద్యుత్ కేంద్రాలను తగ్గించుకోవాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు.

19న బ్రాహ్మణసదన్‌కు శంకుస్థాపన



హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో బ్రాహ్మణసదన్ నిర్మించనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు కేవీ.రమణాచారి తెలిపారు. ఈ నెల 19న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు బుధవారం ఆయన పేర్కొన్నారు. సూర్యాపేటలో జాతీయ రహదారికి ఆనుకుని ఎకరా విస్తీర్ణంలో బ్రాహ్మణ సదన్‌ను నిర్మిస్తామన్నారు. స్థానిక వైద్యుడు ఎ.రామయ్య బ్రాహ్మణసదన్ నిర్మాణానికి ఈ స్థలాన్ని విరాళంగా అందజేశారని తెలిపారు. స్థలాలను సమకూర్చడానికి దాతలు ముందుకొస్తే అన్ని జిల్లాల్లో బ్రాహ్మణసదన్‌లు నిర్మిస్తామన్నారు. సూర్యాపేటలో బ్రాహ్మణ సదన్ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి జీ.జగదీశ్వర్‌రెడ్డి, మండలి డిప్యూటీచైర్మన్ నేతి విద్యాసాగర్‌తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

'ప్రజోపయోగ సేవ'గానే రవాణారంగం

హైదరాబాద్, ఆగస్ట్ 16(ఆంధ్రజ్యోతి): మోటారు రవాణా రంగాన్ని పబ్లిక్ యుటిలిటీ సర్వీస్(ప్రజోపయోగ సేవ)గా మరో ఆరు నెలల పాటు గుర్తిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. వాస్తవానికి పారిశ్రామిక వివాదాల చట్టం ప్రాతిపదికన మోటారు రవాణా రంగాన్ని పబ్లిక్ యుటిలిటీ సర్వీస్‌గా గుర్తిస్తూ 6 నెలల పాటు వర్తించేలా తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వ్యవధి ఈనెల 22తో ముగియనుంది. ఈ క్రమంలో రవాణా రంగాన్ని పబ్లిక్ యుటిలిటీ సర్వీస్‌గా కొనసాగించడం అవసరమని భావించిన ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

వెంకయ్యకు 21న పౌరసన్మానం

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు ఈ నెల 21న పౌర సన్మానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం తరఫున రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ బుధవారం ప్రకటించారు. సన్మానం తర్వాత పక్కనే ఉన్న దిల్‌కుషా అతిథి గృహంలో విందు కూడా ఏర్పాటు చేశారు. ఈ నెల 11న వెంకయ్యనాయుడి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం కేసీఆర్ తొలుత నిర్ణయించారు. అయితే, అనివార్య కారణాలతో ఆ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఇప్పుడు సన్మానంతో వెంకయ్యను సముచితంగా గౌరవించాలని, తర్వాత పసందైన విందు భోజనం ఇవ్వాలని నిర్ణయించారు.

అణచివేతలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ

- దామోదర్‌రెడ్డి అరెస్టుపై మండిపడ్డ కాంగ్రెస్
- పోలీసు చర్యలను ఖండించిన ఉత్తమ్, జానా



హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఆశలు, ఆశయాలతో ఉద్యమించి తెలంగాణ తెచ్చుకుంటే, నేడు కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అణచివేతకు, నిర్బంధానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి వేసిందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సూర్యాపేటలో మంగళవారం పోలీసులు అరెస్టు చేయడంతో అస్వస్థతకు గురైన మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డిని బుధవారం టీపీసీసీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, పార్టీ నేతలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, ఇందిర తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్, జానారెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా దామోదర్‌రెడ్డి దీక్ష చేస్తుంటే పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మానవత్వం లేకుండా వాహనాల్లో పడేసి సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోలీసులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కాగా ఈ విషయమై గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, ఇందిరా శోభన్, కైలాష్ మాట్లాడుతూ పోలీసులు తెలంగాణలో అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు.

కాపులను బీసీల్లో చేర్చితే యుద్ధమే: కృష్ణయ్య



హైదరాబాద్ ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కాపులను బీసీల్లో చేర్చితే యుద్ధమేనంటూ చంద్రబాబు సర్కారును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. బుధవారం సచివాలయంలోని మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. కాపులను బీసీల్లో కలపాలంటే కుల వివక్ష అయినా ఉండాలని, లేదంటే విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కరువై ఉండాలన్నారు. వీటి ఆధారంగా కాపులను బీసీల్లో చేర్చాలా, వద్దా అన్న విషయం తేలుస్తుందన్నారు. కానీ సీఎం, మంత్రులు కాపులను బీసీల్లో చేర్చుతామని ప్రకటించడం సరైనది కాదన్నారు.

సచివాలయానికి సీఎం రాకపోవడం.. ఇంటికి పెద్ద దిక్కు లేనట్టు ఉంది: చాడ

హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సచివాలయానికి సీఎం రాకపోవడంతో ఇంటికి పెద్ద దిక్కు లేనిదిగా తయారైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలోని మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 1400 మంది అమరులయ్యారని సీఎం ఉద్యమ సమయంలో ప్రకటించారని కానీ అధికారంలోకి వచ్చాక 400 మందే అమచరులయ్యారని చెబుతున్నారని మిగతా 1000 మంది ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు.

పంద్రాగస్టు వేడుకల్లో హిందూత్వ శక్తుల దౌర్జన్యం: తమ్మినేని



హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఒక ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హిందూత్వ శక్తులు దౌర్జన్యానికి పాల్పడ్డాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలోని ఐలాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ యాకుద్దీన్ జెండా ఆవిష్కరణ చేశారని, ఆయనపై ఏబీవీపీ, భజరంగ్‌దళ్‌తో పాటు బీజేపీ నేతలు దాడి చేశారని ఆరోపించారు. కాగా, తిరుమలాయపాలెం ఘటనపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా, సామాజిక సంఘాల ఐక్యవేదిక(టీ-మాస్ ఫోరం) రాష్ట్ర కమిటీ నేతలు డిమాండ్ చేశారు.

ఐటీఐఆర్ అటకెక్కించిన కేటీఆర్: దాసోజు




హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్(ఐటీఐఆర్)ను ఐటీ మంత్రి కేటీఆర్ అటకెక్కించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ కుమార్ ఆరోపించారు. వాస్తవానికి ఇది పూర్తయితే రాష్ట్రంలో 70 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమించి రాష్ట్రం సాధించుకుంటే టీఆర్ఎస్ ప్రభుత్వం వాటికి అవకాశం లేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపిస్తోందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో రూపొందిందని, ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం రూ.13 వేల కోట్లు కావాలన్నారు.

'ముస్లిం కోటా' విస్మరించిన సీఎం: టీపీసీసీ

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు విస్మరించి వారి ప్రాపకం కోసం నిజాం నవాబును పొగుడుతున్నారని పీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తరమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నాంపల్లి హజ్‌హౌజ్‌లో హజ్‌యాత్రకు వెళ్లే బృందానికి సీఎల్పీ నేత కె.జానారెడ్డి, శాసనమండలిలో కాంగ్రెస్‌పక్ష నేత షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ తదితరులతో కలిసి వీడ్కోలు పలికారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీల భర్తీకి ముందుగానే ముస్లింలకు 12% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అందరినీ క్రమబద్ధీకరించాలి: రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లక్షల సంఖ్యలో ఉన్న వాళ్లని కాదని కేవలం ఒక శాఖలో పనిచేసే వారి సర్వీసును మాత్రమే విలీనం పేరుతో క్రమబద్ధీకరించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందన్నారు. అన్ని రంగాల్లోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సిందేనని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్‌కు బుధవారం ఆయన లేఖ రాశారు. అటవీ శాఖ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు.

కమీషన్లపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదు

- సర్కారుపై జేఏసీ చైర్మన్ కోదండరాం ధ్వజం



ఖమ్మం అర్బన్/వనపర్తి/హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదని జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం దుయ్యబట్టారు. పూర్తిస్థాయి ఉద్యోగాల భర్తీ డిమాండ్‌తో దసరా తరువాత ఉద్యమ కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరుద్యోగ సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాల భర్తీపై శ్రద్ధ లేదని ఆరోపించారు.

ఆ అధికారం కుంతియాకు ఎక్కడిది?

- 2019 వరకు టీపీసీసీ టీమ్ ఎలా కొనసాగుతుంది!
- తెలంగాణకు ఏనాటికైనా సీఎం అవుతా: వెంకట్‌రెడ్డి



నల్లగొండ/యాదాద్రి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కోమటిరెడ్డి బ్రదర్స్ మళ్లీ నోరు విప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్‌చార్జి రామచంద్ర కుంతియా లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 2019 వరకు టీపీసీసీలో మార్పులుండవని, అధ్యక్షుడిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డే ఉంటారని, అప్పటివరకు ఇన్‌చార్జిగా తానే కొనసాగుతానని కుంతియా ప్రకటించడాన్ని తప్పుబట్టారు. అసలు ఆ విషయం ప్రకటించే అధికారం కుంతియాకు ఎక్కడిదని ప్రశ్నించారు. నల్లగొండ ఎమ్మెల్యే, సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మర్రిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. కుంతియా ప్రకటనతో అయ్యేదేమీ లేదన్నారు. తాను త్వరలోనే పార్టీ అధినేత్రి సోనియాను, రాహుల్‌గాంధీని కలిసి యువరక్తానికి పీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని కోరతానని తెలిపారు. అంతేకాదు.. తెలంగాణకు తాను ఏనాటికైనా ముఖ్యమంత్రిని అవుతానని అన్నారు. ఇక ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష ఉద్యోగాలంటూ మరోసారి జాతీయ జెండా సాక్షిగా నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. కాగా పీసీసీ అధ్యక్షుడినిగానీ, ఇన్‌చార్జినిగానీ కొనసాగించే విషయాన్ని సోనియా లేదా రాహుల్ మాత్రమే చెబుతారు తప్ప.. కుంతియా కాదని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను కేవలం 8 నెలలకే మార్చలేదా? అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలతో కలిసి ఉద్యమించి, పదవులను త్యజించిన వారికే అధిష్ఠానం పార్టీ బాధ్యతలను అప్పగిస్తుందని ఆయన అన్నారు.

బీజేపీలోకి డీఎస్ చిన్న కొడుకు?



- అమిత్ షా సమక్షంలో చేరిక!
- అరవింద్ పత్రికా ప్రకటనపై చర్చ

నిజామాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ చిన్న కుమారుడు అరవింద్ బీజేపీలో చేరుతున్నారా? డీఎస్ కుటుంబం కమలం పార్టీవైపు మొగ్గు చూపుతోందా? బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాను ఎందుకు కలిశారు? అరవింద్ పత్రికా ప్రకటన అంతరార్థం ఏమిటి? ఈ ప్రశ్నలు.. వీటిపై చర్చ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయస్థాయి ఇంగ్లిష్ పత్రిక, మరో పత్రికలో అరవింద్ ఒక ప్రకటన ఇచ్చారు. జాతి మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వెంట నిలవాలన్నది ఆ ప్రకటన. దీంతో వివిధ పార్టీల నేతలు విస్మయానికి గురయ్యారు. కాంగ్రెస్‌లో దీర్ఘకాలం పనిచేసిన డీఎస్ పార్టీ నుంచి వీడి రెండేళ్ల క్రితం టీఆర్ఎస్‌లో చేరారు. మొదట ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడుగా పనిచేసిన ఆయన తర్వాత రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. జిల్లాకు వచ్చినప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇటీవల జరిగిన సీఎం కేసీఆర్ సభలో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలకు దూరంగా ఉండి వ్యాపారం చేస్తున్న అరవింద్ పత్రికా ప్రకటనతో తెరపైకి వచ్చారు. డీఎస్ కుటుంబం బీజేపీవైపు మొగ్గు చూపుతుందా అని చర్చ సాగుతోంది. డీఎస్ ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మంత్రిగా ఉన్న సమయంలో కూడా అరవింద్ రాజకీయాల్లోకి రాలేదు. పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ నిజామాబాద్ మేయర్‌గా పని చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు హైదరాబాద్‌లో ఆయనను అరవింద్‌ను కలిసినట్లు ఆ పార్టీ జిల్లా నేతలు ధృవీకరిస్తున్నారు. సెప్టెంబర్‌లో అమిత్‌షా మళ్లీ రాష్ట్రానికి వస్తున్నారు. 10, 11, 12 తేదీల్లో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తారని పార్టీ నేతలు తెలిపారు. ఆ సమయంలో చేరికలు ఉంటాయని, అరవింద్ విషయం అప్పుడు తేలుతుందని బీజేపీ నేతలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు ని'బంధనాలు'

(మొదటి పేజీ తరువాయి)

లేదు. దీంతో ఇది ఎప్పటికయ్యేను అన్న ఆందోళన మాదిగలు, ఇతర ఎస్సీ ఉపకులాల్లో నెలకొంది. మరోవైపు వర్గీకరణ చేయాలంటూ అసెంబ్లీలో తీర్మానాలు చేసి పంపించిన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలపైనే దాన్ని నెగ్గించుకునే భారం పడినట్టయింది. రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు ఇటీవల ఎస్సీ వర్గీకరణ అంశంపై పార్లమెంట్‌లో ప్రశ్న లేవనెత్తారు. "ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ రాష్ట్రాల నుంచి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వినతులు వచ్చాయా? వస్తే దాని వివరాలేమిటి? రాష్ట్రాలు కోరినట్టుగా ఎస్సీ వర్గీకరణ చేయడానికి ఇప్పుడున్న రాజ్యాంగ నియమాలు అనుమతిస్తాయా?" అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర సామాజిక మంత్రిత్వ శాఖ మంత్రి విజయ్ సంప్లా రాజ్యసభలో ఈ ప్రశ్నకు బదులిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచే వినతులు వచ్చాయని వివరించారు. ఇప్పుడున్న రాజ్యాంగ నియమాలు ఎస్సీ వర్గీకరణను అనుమతించవంటూ తేల్చిచెప్పారు. దానర్థం.. రాజ్యాంగం సహకరిస్తేనే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని. అది జరగాలంటే వర్గీకరణకు అడ్డుగా ఉన్న రాజ్యాంగ నియమావళిని సవరించక తప్పదనే! ఉమ్మడి రాష్ట్రంలో 1994 నుంచే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతోంది. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. 2000 నుంచి 2004 నవంబరు దాకా ఎస్సీ వర్గీకరణను అమలు చేశారు. అయితే, సర్కారుకు ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం లేదని, రాజ్యాంగం అందుకు అనుమంతించడం లేదంటూ 2007లో సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. దీంతో వర్గీకరణ అమలు ఆగిపోయింది. మాదిగలు మళ్లీ ఉద్యమం చేస్తే.. నాటి యూపీఏ ప్రభుత్వం మాదిగల డిమాండ్‌ను పరిశీలన చేసేందుకు జస్టిస్ ఉషామెహ్రా కమిషన్‌ను నియమించింది. వర్గీకరణ డిమాండ్ సహేతుకమైనదేనని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలంటూ జస్టిస్ ఉషా మెహ్రా 2008 మేలో కేంద్రానికి సిఫారసు చేశారు. ఆమె సిఫారసుకు అనుగుణంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ని సవరించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. రాష్ట్ర విభజన అనంతరం, ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాయి. ఈ ప్రక్రియ చేపట్టాలంటే మూడింట రెండొంతుల రాష్ట్రాల మద్దతు అవసరం. పార్లమెంట్‌లోనూ ఆ స్థాయి మద్దతు ఉండాలి. కేంద్ర ప్రభుత్వంలో మొన్నటి వరకు కీలక మంత్రిగా ఉన్న ఎం.వెంకయ్య నాయుడు ఈ విషయంపై ప్రత్యేక చొరవచూపారు. పలమార్లు ఈ అంశాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. కాగా వర్గీకరణ అంశంపై ఏపీ చెందిన ఓ ఎంపీ జూలై 25న లోక్‌సభలో ఓ ప్రశ్న లేవనెత్తారు. దీనిపై కేంద్ర మంత్రి విజయ్ సంప్లా ఒక ప్రకటన చేస్తూ.. వర్గీకరణకోసం రాజ్యాంగ సవరణ చేయాలని అసెంబ్లీ తీర్మానాలు, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ సిఫారసులు, పార్టీల వినతులు ఉన్నాయన్నారు. అయితే, ఇప్పటి వరకు ఈ అంశంపై ఏ నిర్ణయం తీసుకోలేదని, అందరి అభిప్రాయాలు తీసుకోవాలని కేంద్రం నిర్ణయించిందని చెప్పారు. ఇప్పుడు ఇదే మంత్రి ఇప్పుడున్న రాజ్యాంగ నియమాల ప్రకారం వర్గీకరణ జరగదంటూ రాజ్యసభలో వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. వర్గీకరణ డిమాండ్‌ను సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ మంత్రి, ఇతర సహాయ మంత్రులు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నారన్న విమర్శలున్నాయి. వర్గీకరణ దళితుల మధ్య చీలిక తీసుకొస్తుందని, ఇది అంబేడ్కర్ ఆశయాలకు విరుద్ధమన్న వాదనను వారు వినిపిస్తున్నారు.

కేంద్రంతోనే తేల్చుకుంటాం: మందకృష్ణ

ఇప్పుడున్న రాజ్యాంగ నియమావళి ప్రకారం వర్గీకరణ సాధ్యంకాదని రాజ్యసభలో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాధానంపై ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న రాజ్యాంగ నియమాలు అంగీకరించవు కాబట్టే రాజ్యాంగ సవరణ చేయాలని రెండు తెలుగు రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు, తాము కోరుతున్నామని.. ఆ విషయం గురించి కేంద్రం ఎందుకు మాట్లాడటం లేదంటూ ఆయన మండిపడ్డారు. ఈ అంశంపై 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడారు. "ఇప్పటి వరకు 125కిపైగా రాజ్యాంగ సవరణలు చేశారు. ఇందులో కొన్ని అసెంబ్లీ తీర్మానాలకు అనుగుణంగా, కొన్ని కమిషన్‌ల సిఫారసుల ఆధారంగా, మరి కొన్ని రాజకీయపార్టీల ఒత్తిడి మేరకు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగ సవరణ చేయాలని రెండు రాష్ట్రాల అసెంబ్లీలు తీర్మానం చేశాయి. జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ సిఫారసు చేసింది. ప్రధాన రాజకీయ పార్టీలు కూడా రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రానికి లేఖలు ఇచ్చాయి. ఈ విషయం గురించి కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఎందుకు ప్రస్తావించదు. రాజ్యాంగ సవరణ ద్వారానే జీఎస్టీ అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీ కమిషన్‌కు చట్టబద్ధత వచ్చింది. అలాంటప్పుడు ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ సవరణ అవసరమన్నది గుర్తించకపోవడం, దాన్ని ప్రస్తావించకపోవడం చాలా బాధాకరం. ఈ చర్య అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఇవ్వకపోవడమే. కేంద్ర కమిషన్ నివేదికలను పట్టించుకోకపోవడమే. దీనిపై మేం కేంద్రంతోనే తేల్చుకుంటాం. వర్గీకరణకు మద్దతు ఇచ్చిన బీజేపీ నేతలే దీనికి సమాధానం చెప్పాలి" అని ఆయన అన్నారు.

హైదరాబాద్ కలెక్టర్‌గా యోగితారాణా

- నిజామాబాద్‌లో అత్యుత్తమ పనితీరు
- ప్రధాని చేతుల మీదుగా ఎక్సలెన్సీ అవార్డు
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో కీలకపాత్ర




హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ యోగితారాణాను హైదరాబాద్ కలెక్టర్‌గా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిజామాబాద్ జిల్లాలో సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన యోగితారాణా గతంలో ప్రధాని చేతుల మీదుగా తెలంగాణ స్టేట్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. యోగితారాణాకు గతంలో హైదరాబాద్‌లో పనిచేసిన అనుభవం ఉంది. 2011, ఏప్రిల్ 28 నుంచి ఏడాదిపాటు హైదరాబాద్ జేసీగా పనిచేశారు. హైదరాబాద్ కలెక్టర్‌గా ఉన్న రాహుల్ బొజ్జా ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడంతో.. జాయింట్ కలెక్టర్ ప్రశాంతికి ఇన్‌చార్జి కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు యోగితారాణా రాకతో ఆమెను రిలీవ్ చేశారు. నిజామాబాద్ కలెక్టర్‌గా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో యోగిత కీలకపాత్ర పోషించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో నిజామాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపారు. సివిల్ సర్వీసెస్ డేను పురస్కరించుకుని ఈ ఏడాది ఏప్రిల్ 21న ప్రధాని చేతుల మీదుగా 'ప్రధాన మంత్రి అవార్డు ఫర్ ఎక్సలెన్సీ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-2017' అవార్డు అందుకున్నారు. అలాగే సీఎం చేతుల మీదుగా ఉత్తమ కలెక్టర్ అవార్డును కూడా అందుకున్నారు.

ఇక, నిజామాబాద్ జాయింట్ కలెక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం తొలిసారిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ కలెక్టర్లుగా నియమించిన విషయం తెలిసిందే. అలా జేసీగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడ్డి పదవీ కాలం 2017 జనవరి 31వ తేదీతో పూర్తికాగా... ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం పదవీ కాలాన్ని రెండేళ్లు పొడిగించింది. తాజా ఉత్తర్వులతో ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ చరిత్రలో తొలిసారిగా రిటైర్డ్ అయిన అధికారి... జిల్లా కార్యనిర్వహక మెజిస్ట్రేట్ హోదాలో పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

రాష్ట్రానికి దోమ కాటు

(మొదటిపేజీ తరువాయి)



ఈ సర్వేలో పాల్గొన్నారు. ముఖ్యంగా దోమల ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఈ సర్వేను నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఏడాది కొత్తగూడెం, భూపాలపల్లి, ఖమ్మం, హైదరాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాలో దోమల తీవ్రత ఎక్కువగా ఉంటుందని తేల్చారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో పగటి పూట, మిగతా ఐదు జిల్లాలో రాత్రి వేళలో దోమల సమస్య ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. అలాగే 36 మునిసిపాలిటీల్లో కూడా దోమల ప్రభావం ఎక్కువగా ఉంది. రాష్ట్రంలోని సుమారు 358 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అప్రమత్తంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3,72,931 శాంపిళ్ల రాపిడ్ డెంగీ పరీక్షలను నిర్వహించారు. ఇందులో 385 మందికి డెంగీ సోకినట్టు స్పష్టమైంది. మలేరియా వ్యాధితో 1472 మంది బాధపడుతున్నట్టుగా గుర్తించారు. దోమల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యల్ని తీసుకుంటున్నారు. దోమల నివారణకు అశ వర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. వీరి సాయంతో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. దోమల బారి నుంచి కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు. జూన్‌లో యాంటీ డెంగీ కార్యక్రమాలను, జూలైలో అవగాహన చర్యలను తీసుకున్నారు. ఈ రెండు నెలల్లో వారానికి ఒకసారి యాంటీ లార్వా ఆపరేషన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. కాగా ప్రస్తుత దోమల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో పలు చోట్ల రక్తశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. డెంగీ వంటి వ్యాధులు సోకిన సమయంలో ఈ రక్తశుద్ధి కేంద్రాల వల్ల చికిత్సకు అవకాశం ఉంటుంది. నిర్మల్, భద్రాచలం, కొత్తగూడెం, తాండూరు, సిద్దిపేట, కామారెడ్డి, బాన్సువాడ, యాదాద్రి, సూర్యాపేట, వనపర్తి, నాగర్‌కర్నూలు, గద్వాల, భూపాలపల్లి, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, జనగాం, మహబూబాబాద్, ఆర్మూర్, బోధన్‌లో రక్తశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 4.89 లక్షల దోమ తెరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెలలో ప్రారంభించి అక్టోబరు నాటికి పూర్తిచేస్తారు. ఊరిలో ఒక్కరికి మలేరియా వచ్చినా.. ఊరంతా దోమ తెరలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిరుడు 2.62 లక్షల దోమ తెరలను సరఫరా చేశారు.

ఈ ఏడాది డెంగీ ప్రధానంగా నమోదవుతున్న జిల్లాల వివరాలు

జిల్లా పేరు	డెంగీ కేసులు
ఖమ్మం	184
హైదరాబాద్	71
మేడ్చల్	22
భద్రాద్రి	21
నిజామాబాద్	13
మహబూబ్‌నగర్	11
భూపాలపల్లి	8
కరీంనగర్	7
పెద్దపల్లి	6

రాష్ట్రంలో నమోదైన మలేరియా, డెంగీ కేసులు

ఏడాది	మలేరియా	డెంగీ
2012	2927	962
2013	3433	345
2014	5222	694
2015	11880	1830
2016	3575	4037
2017	1472	385

దోమ తెరలు.. తేలిక రంగు దుస్తులు!

- దోమల బెడదను తప్పించే సూచనలు

దోమలను పారదోలడానికి కాయిల్స్, లిక్విడ్‌ల వంటివాటిని వాడితే మన ఆరోగ్యానికే దెబ్బ. అవి దోమల పని పట్టడంతో పాటు మన ఆరోగ్యానికీ పొగబెడతాయని వైద్యులు చెబుతున్నారు. వాటిని వాడే బదులు దోమ తెరలను వాడమంటున్నారు.

- సాధారణంగా దోమలు నడుం కింద భాగంలో.. మరీ ప్రత్యేకించి పాదాల మీదే ఎక్కువగా వాలి, కుడతాయి. కాబట్టి పాదాల దాకా ఉండేలా దుస్తులు ధరిస్తే మంచిది.
- ముదురు రంగులకు దోమలు త్వరగా ఆకర్షితమవుతాయి. కాబట్టి, పల్చనైన, తేలికపాటి రంగుల దుస్తులు ధరించండి.
- ఇంట్లోగానీ, ఇంటి చుట్టుపక్కల గానీ నీరు నిల్వ ఉండకుండా చూసుకోండి.
- కొన్ని రకాల మొక్కలు ఉన్న చోటకు దోమలు రావు. ఉదాహరణకు.. సిట్రొనెల్లా మొక్క.
- డీఈఈటీ కలిగి ఉన్న లోషన్లుగానీ, స్ప్రేలుగానీ పూర్తిగా నిరపాయకరం. చిన్నపిల్లలు కూడా వాడొచ్చు. వాటిని చర్మంపై రాసుకుంటే దోమలు కుట్టవు. అలాగే.. నిమ్మ నూనె, యూకలిప్టస్ ఆయిల్ వంటివి కూడా దోమకాట్ల నుంచి రక్షిస్తాయి.

పోలీసులు కొట్టకపోతే బాధితులకు ఒకే దెబ్బలెలా?

- తప్పు చేయకుంటే ఎస్సైని ఎందుకు సస్పెండ్ చేశారు?
- నేరెళ్ల ఘటనలో అదనపు ఏజీని నిలదీసిన హైకోర్టు
- ఎస్సై సస్పెన్షన్‌పై కౌంటర్ వేయండి
- హోంశాఖ ముఖ్య కారదర్శికి, డీఐజీకి ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, రామచంద్రాపురం గ్రామాల్లో దళితుల మీద పోలీసుల దాడి వ్యవహారంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసుల కస్టడీలో హింసించకపోతే గాయపడిన ఆరుగురు వ్యక్తులకు ఒకేరకమైన దెబ్బలు ఎలా తగిలాయని నిలదీసింది. పోలీసులు తప్పుచేయకపోతే ఎస్సైని ఎందుకు సస్పెండ్ చేశారని ప్రశ్నించింది. నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి పంపినపుడు వారికి తగిలిన గాయాలను వారెంట్‌లో నమోదు చేయాలంటూ జైలు సూపరింటెండెంట్ ఎందుకు తిప్పిపంపారని ప్రశ్నించింది. జైలు సూపరింటెండెంట్ వద్దనున్న రికార్డులను.. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిందితులకు అందించిన చికిత్స వివరాలను తీసుకుని కోర్టు పరిశీలనకు ఇవ్వాల్సిందిగా హోం శాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశించింది. ఈ వ్యాజ్యంలో నార్త్ జోన్ డీఐజీని సుమోటోగా ఇంప్లీడ్ చేసిన ధర్మాసనం.. ఏ కారణాలతో ఎస్సైని సస్పెండ్ చేశారో వివరిస్తూ కౌంటర్ వేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బాధితుల ఆరోగ్యం బాగుంది: అదనపు ఏజీ

నేరెళ్ల గ్రామంలో దళితులపై దాడి కేసుల దర్యాప్తును సీబీఐకి లేదా ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించాలని కోరుతూ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరపున అదనపు ఏజీ జె.రామచంద్రరావు వాదనలు వినిపించారు. కోర్టు ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి డాక్టర్లతో కమిటీ వేశామని, ఆ కమిటీ బాధితులకు వైద్యపరీక్షలు చేసి నివేదిక ఇచ్చిందని తెలిపారు. కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం.. వారి ఆరోగ్యం సాధారణంగానే ఉందన్నారు. పోలీసు కస్టడీలో వారికి గాయాలు కాలేదన్నారు. ఈ కేసు వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందన్నారు. ఈ దశలో కల్పించుకున్న ధర్మాసనం.. డాక్టర్లు ఇచ్చిన నివేదికలో ఆరుగురు నిందితులకూ కుడి కాలు, కుడికాలి మడంపై దెబ్బలు ఉన్నట్లు ఉందని, పోలీసు కస్టడీలో కొట్టకపోతే నిందితులందరికీ ఒకేరకమైన దెబ్బలు ఎలాతగులుతాయని ప్రశ్నించింది. పోలీసులు తప్పు చేయకపోతే... ఎస్సైని ఎందుకు సస్పెండ్ చేశారని నిలదీసింది. దీనికి అదనపు ఏజీ.ఈ ఘటనలో ఎస్సై కొంచెం అతిగా స్పందిచినందునే సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

పోలీసులపై కేసులు పెట్టాలి

పిటిషనర్ తరపున.. న్యాయవాది వి.రఘునాథ్ వాదనలు వినిపించారు. అదనపు ఏజీ వాదనలు సత్యదూరంగా ఉన్నాయన్నారు. ఈ కేసులో అసలు నిందితుడు ఎస్పీ అని.. ఆయన ప్రోత్సాహంతోనే దళితలను అరెస్టు చేసి కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారని కోర్టుకు తెలిపారు. ఘటన జరిగిన నలభై రోజుల తర్వాత వైద్య పరీక్షలు చేసినా ఇంకా గాయాలు ఉన్నట్లు నివేదికలో ఉందన్నారు. ఈ వ్యాజ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.



ఆఫీసు బేరర్లను తొలగించండి..!



● సుప్రీం కోర్టుకు సీవోఏ మధ్యంతర నివేదిక

న్యూఢిల్లీ: బీసీసీఐ పగ్గాలను పూర్తిగా తమ చేతికే అందించాలని కమిటీ ఆఫ్ అడ్మిస్ట్రేటర్స్ (సీవోఏ) సుప్రీం కోర్టును కోరింది. సంస్కరణల అమలుపై కోర్టుకు సమర్పించిన ఐదో మధ్యంతర నివేదికలో ఆఫీసు బేరర్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టింది. లోధా కమిటీ సిఫారసుల అమల్లో విఫలమైన బోర్డు తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా, కార్యదర్శి అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరిలను తొలగించాలని కోర్టుకు విజ్ఞప్తి చేసింది. తదుపరి ఎన్నికలు జరిగేంత వరకు బోర్డు పరిపాలన, కార్యనిర్వహణ అధికారాలను తమకే అప్పగించాలని వినోద్ రాయ్, డయానా ఎడుల్జీ సభ్యులుగా ఉన్న సీవోఏ.. సుప్రీంను కోరింది. సీఈవో రాహుల్ జోహ్రీ లాంటి ప్రొఫెషనల్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను కూడా తమకిందకే తీసుకురావాలని తెలిపింది. 26 పేజీల నివేదికలో లోధా సంస్కరణ అమల్లో విఫలమైన ఖన్నా, అమితాబ్, అనిరుధ్‌లను మాజీ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్, కార్యదర్శి అజయ్ షిర్కే తరహాలో తొలగించాలని సీవోఏ పేర్కొంది. ఆరు నెలలు దాటినా కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో వీరు విఫలమయ్యారని.. అందుకే వీరిపై వేటు వేయడం సరైనదే అని అభిప్రాయపడింది. జూలై 26న జరిగిన బీసీసీఐ ఏజీఎంలో సీఈవో, లీగల్ టీమ్‌ను సమావేశం నుంచి బయటకు వెళ్లమని కోరిన ఆఫీసు బేరర్లు.. కోర్టు ఆదేశాలను తప్పుదోవ పట్టించారని పేర్కొంది. ఆఫీసు బేరర్లపై అనర్హత, అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటును బీసీసీఐ పట్టించుకోవడం లేదని తెలిపింది. బోర్డు తీరు లోధా సిఫారసులకు వ్యతిరేకంగా ఉందని ఎస్‌జీఎంలో డీడీసీఏ అడ్మినిస్ట్రేటర్, రిటైర్డ్ జస్టిస్ విక్రమ్‌జిత్ సేన్ అభ్యంతరం వ్యక్తం చేసిన దాన్ని కూడా కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. కొత్త అంబుడ్స్‌మన్ నియామకంతో పాటు పరస్పర విరుద్ధ ప్రయోజనాల అంశంపై సవరణలు, నిధుల పంపిణీలో కొత్త నిబంధలను అమలు చేయడంలో బోర్డు విఫలమైందని సీవోఏ.. సుప్రీం కోర్టుకు నివేదించింది.

ఫిట్‌నెస్ టెస్ట్‌లో యువీ, రైనా ఫెయిల్..!

● 'యో-యో' ప్రమాణాలు అందుకోని వైనం

న్యూఢిల్లీ: శ్రీలంకతో జరగనున్న వన్డే సిరీస్‌కు యువరాజ్ సింగ్, సురేష్ రైనాలను పక్కనబెట్టడానికి వారిద్దరూ ఫిట్‌నెస్ టెస్ట్‌లో విఫలం కావడమే ప్రధాన కారణమని సమాచారం. నేషనల్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన 'యో-యో' ఎండ్యూరెన్స్ పరీక్షలో వీరు తగిన ప్రమాణాలను అందుకోలేదని తెలిసింది. భారత జట్టుకు ఎన్నో ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహి స్తున్నారు. అందులో యో-యో ఎంతో ముఖ్యం. ఇంతకుముందు 'బీప్' టెస్టులు నిర్వహించే వారు. కానీ జట్టు ఫిట్‌నెస్ పెరగడంతో ఇప్పుడు యో-యోను ప్రమాణంగా తీసుకుంటున్నారు. ఈ టెస్ట్ పాస్ కావాలంటే కనీసం 19.5 స్కోరును సాధించాలి. విరాట్ కోహ్లి అయితే ఇందులో 21 స్కోరు సుయానాసంగా పొందుతాడట..! కానీ, సీనియర్లు యువీ, రైనా కేవలం 16 స్కోరు మాత్రమే సాధించారట. అందుకే వారిని లంక సిరీస్‌కు పక్కన బెట్టారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిట్‌నెస్ విషయంలో కోహ్లి, కోచ్ రవిశాస్త్రి, చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌లు ఏమాత్రం రాజీపడడం లేదన్నాయి.

హారికకు మరో గెలుపు



అబుదాబి: భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక.. అబుదాబి అంతర్జాతీయ చెస్ ఫెస్టివల్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. రెండో రౌండ్ గేమ్‌లో అజర్‌బైజాన్ గ్రాండ్ మాస్టర్ రవూఫ్ మమెదేవ్‌పై హారిక నెగ్గింది. తెల్లపావులతో ఆడిన హారిక 56 ఎత్తుల్లో మమెదేవ్ ఆట కట్టించింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన భారత ప్లేయర్.. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచి ఉచ్చులో బిగించింది.

కాస్పరోవ్‌ను నిలువరించిన ఆనంద్



సెయింట్ లూయిస్ (అమెరికా): భారత గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిడ్జ్ చెస్ టోర్నీలో రెండో రోజు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మంగళవారం ఆడిన మూడు గేముల్లో ఆనంద్ ఒకటి గెలిచి, రెండు డ్రా చేసుకున్నాడు. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చిన రష్యా చెస్ దిగ్గజం గ్యారీ కాస్పరోవ్‌ను ఆరో గేమ్‌లో ఆనంద్ నిలువరించడం విశేషం. తొలుత నాలుగో రౌండ్‌లో ఇవాన్ నెపొమ్నియాచి (రష్యా)తో ఆనంద్‌కు డ్రా ఎదురైంది. ఈ గేమ్‌లో నల్లపావులతో ఆడిన ఆనంద్ 43 ఎత్తుల తర్వాత ప్రత్యర్థితో పాయింట్ పంచుకున్నాడు. ఇక ఐదో రౌండ్‌లో ఆనంద్ 62 ఎత్తుల్లో నవర డేవిడ్ (చెక్‌రిపబ్లిక్)పై విజయం సాధించాడు. తర్వాత ఆరో రౌండ్‌లో తెల్లపావులతో ఆడిన ఆనంద్ 31 ఎత్తుల తర్వాత కాస్పరోవ్‌తో డ్రాకు అంగీకరించాడు. కాగా, ఐదో రౌండ్‌లో 54 ఏళ్ల కాస్పరోవ్ రష్యా యువ గ్రాండ్ మాస్టర్ ఇవాన్ నెపొమ్నియాచి చేతిలో ఓడడం గమనార్హం. ప్రస్తుతం మరో మూడు రౌండ్లు మిగిలున్న ఈ టోర్నీలో ఆనంద్ 5 పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. నెపొమ్నియాచి 8 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

పేస్ జోడీ అవుట్

న్యూఢిల్లీ: సిన్సినాటి ఓపెన్‌లో భారత వెటరన్ డబుల్స్ ఆటగాడు లియాండర్ పేస్ ఆరంభం రౌండ్‌లోనే వెనుదిరిగాడు. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో పేస్-అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) జోడీ 6-2, 6-7, 6-10తో ఫెలిసియానో లోపెజ్-మార్క్ లోపెజ్ (స్పెయిన్) ద్వయం చేతిలో పరాజయం పాలైంది. గంటా 21 నిమిషాల పోరులో పేస్ జోడీ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చింది. మరో భారత ఆటగాడు రోహన్ బోపన్న-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జోడీకి తొలి రౌండ్‌లో బై లభించింది.

ఫిట్‌గా ఉంటేనే..

● ఫిట్‌నెస్‌తోనే మనుగడ ● వచ్చే వరల్డ్‌కప్‌నకు ఇదే కీలకం ● లంకపై కోహ్లీసేన ఆట అమోఘం
● అన్ని విభాగాల్లోనూ అదరగొట్టింది ● టీమిండియా కోచ్ రవిశాస్త్రి

ముంబై: శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసేందుకు కేవలం 11 రోజులే తీసుకున్న భారత్.. అన్ని విభాగాల్లోనూ పూర్తి ఆధిపత్యం చూపిందని కోచ్ రవిశాస్త్రి అంటున్నాడు. ధవన్, హార్దిక్, సాహా అద్భుతంగా రాణించారని ప్రశంసించాడు. వరల్డ్‌కప్‌నకు ప్రాధాన్యం ఉన్నా.. భారత్‌కు నిజమైన సవాల్ ఎదురయ్యేది టెస్టు ఫార్మాట్‌లోనే అని చెబుతున్నాడు. ఫిట్‌గా ఉన్న ఆటగాళ్లకే మనుగడ ఉంటుందని స్పష్టం చేశాడు. వచ్చే ప్రపంచకప్‌నకు జట్టు ఎంపిక విషయంలో ఇదే ప్రధానమవుతుందన్న శాస్త్రి.. జట్టు ప్రదర్శన, భవిష్యత్ కార్యాచరణ, ఆటగాళ్లతో తన అనుబంధం గురించి వివరించాడు. ఈ వివరాలు అతని మాటల్లోనే..

భారత్‌దే ఆధిపత్యం

శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో టీమిండియా అమోఘంగా రాణించింది. సొంతగడ్డపై చివరగా లంక ఇంత ఘోరంగా ఎప్పుడు ఓడిపోయిందో చెప్పండి. అయితే, ఇక్కడ మాట్లాడుకోవాల్సింది వాళ్ల గురించి కాదు. మన జట్టు గురించి. టీమిండియా ఇక్కడ ఎలాంటి ఆధిపత్యాన్ని చూపిందో చెప్పుకోవాలి. ఈ సిరీస్‌లో భారత్ అత్యల్ప స్కోరు (487)... ప్రత్యర్థి అత్యధిక స్కోరు కంటే వంద పైచిలుకు ఎక్కువే. వంకపెట్టలేని బ్యాటింగ్ మనది. ముఖ్యంగా.. శిఖర్ ధవన్ టైమింగ్‌ను చూసి ఎంతో ఆనందపడ్డా. పుజారా కలల ఫామ్‌లో ఉన్నాడు. మొత్తంగా ఐదుగురు ఆటగాళ్లు సెంచరీలు చేయడం.. పదిమంది 50 ప్లస్ స్కోర్లు చేయడం గొప్ప విషయం.

ఫలితాలు ముఖ్యం కాదు

గెలుపోటములు ఆటలో భాగమని నేను నమ్ముతా. ఒకవేళ మ్యాచ్‌లో ఓడినా.. తమ శక్తిమేరకు పోరాడామని భావిస్తే కుర్రాళ్లు తలెత్తుకొని మైదానం నుంచి వస్తారు. ఇక్కడ క్రమశిక్షణే ముఖ్యం. దాన్ని ఈ సిరీస్‌లోనే గమనించొచ్చు. రెండో టెస్టులో హార్దిక్ రెండు, మూడో మ్యాచ్‌లో షమి ఒక నోబాల్ మినహా మనవాళ్లు ఎక్కడా పొరపాటు చేయలేదు. సిరీస్‌లో ఎన్ని క్యాచ్‌లు జారవిడిచాం? రెండేనా? మనం ముందు కెళ్లడానికి ఇలాంటి సమష్టి ప్రదర్శనలే కీలకం.



హార్దిక్

హార్దిక్ సూపర్

హార్దిక్ టెస్టు క్రికెట్‌కు కొత్తే అయినా.. అతడు దేన్నయినా వేగంగా నేర్చుకుంటాడు. ఉదయం ఆట మొదలవక ముందు అరుణ్‌తో కలిసి కట్టర్లను ప్రయోగించడం నేర్చుకొని.. అదేరోజు ఆటలో వాటిని అమలు చేసేవాడు. విరాట్ చెప్పినట్టు.. ఈ సిరీస్‌లో గొప్ప సానుకూలాంశం అతనే. మూడో టెస్టులో అతని సెంచరీ గంటలో మ్యాచ్ దిశను మార్చేసింది. ఇద్దరు పేసర్లు ఉన్నప్పుడు పాండ్యాతో జట్టులో కచ్చితంగా సమతుల్యం లభిస్తుంది. అదే సమయంలో షమి, ఉమేష్ కూడా అద్భుతంగా రాణిస్తున్నారు. కీపర్ సాహా ఎంతో మెరుగయ్యాడు. అతను.. ధోనీ అడుగు జాడల్లో నడుస్తున్నాడు.

ఫీల్డింగ్‌పై దృష్టి

ఫీల్డింగ్ విభాగంపై మరింత దృష్టి పెడుతున్నాం. ఎందుకంటే 2019 వరల్డ్‌కప్‌ను జట్టును ప్రకటించాల్సి వచ్చినప్పుడు మనం ప్రపంచంలోనే అత్యుత్తమ ఫీల్డింగ్ బలంతో ముందుకెళ్లాలి. అందుకే, అత్యంత ఫిట్‌గా ఉన్న ఆటగాళ్లే మనుగడ సాధించగలుగుతారు. జట్టుతో కలిసి ముందుకెళ్తారు. వరల్డ్‌కప్ జట్టు ప్రాధాన్యతల్లోనూ అదే కీలకం.

నడిపించేది నాయకుడే

ఏ జట్టునైనా కెప్టెన్ టీమ్ అని చెబుతుంటా. కోహ్లి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టక ముందు ఇది ధోనీసేన. ప్రస్తుతం జట్టులో ఉన్న కొంతమంది ప్రతిభావంతులను ధోనీ తీర్చిదిద్దాడు. ఎప్పుడైనా జట్టుకు కెప్టెనే లీడర్. ఆ పాత్రకు కొనసాగింపు కోచ్. జట్టుకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉండేలా చూసే బాధ్యత కోచ్‌ది. మైదానంలో ఉత్తమ ప్రదర్శన చేయడం కెప్టెన్ విధి. గతంలో డైరెక్టర్‌గా ఉన్నప్పుడూ నేను ఈ సూత్రాలనే పాటించా. నాతో పాటు ఎవరేం చేసినా.. అంతిమంగా కెప్టెన్ తన జట్టుతో ఏం చేశాడన్నదే ముఖ్యం. జట్టులో ఒకరిపై మరొకరికి విశ్వాసం కీలకం. అది ఉండేలా చూసుకోవడం నా బాధ్యత.

వరల్డ్ కప్ కాదు టెస్టులే ముఖ్యం..

వరల్డ్‌కప్‌నకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దాన్ని గౌరవించాల్సిందే. అదే మన లక్ష్యం అయితే ఇక్కడ మరో విషయం కూడా గుర్తుంచుకోవాలి. ఒకవేళ భారత్ ఆటపై నిజమైన ఆధిపత్యం చూపించాలంటే మాత్రం దానికి టెస్టు క్రికెట్‌లో వచ్చే ఫలితాలే అంతిమం అవుతాయి. ఇప్పుడైతే వరల్డ్ కప్, టెస్టు క్రికెట్ రెండూ వేర్వేరు లక్ష్యాలు. రెండింటికీ ప్రత్యేక స్థాయిలో సన్నద్ధం కావాలి. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా లాంటి దేశాలు ఆటను ఎలా అవగతం చేసుకుంటున్నాయో చూడండి. అత్యుత్తమ స్థాయిలో టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాయి. అందులో నైపుణ్యం కనబరుస్తూనే తాము కోరుకున్నవి చేస్తున్నాయి. వరల్డ్‌కప్ ప్రతీ నాలుగేళ్లకోసారి వస్తుంది. ప్రపంచం, అభిమానుల కోణంలోంచి దానికి ఉండే ప్రాముఖ్యత ఏమిటో మనకు తెలుసు. అయితే, ప్రస్తుత జట్టుకు నిజమైన పరీక్ష మాత్రం టెస్టు క్రికెట్టే. వచ్చే ఏడాది ఎక్కువ టెస్టులు ఆడబోతున్నాం.

నమ్మకం కుదిరింది..

ఆటగాళ్లకు నాపై పూర్తి విశ్వాసం ఏర్పడిందో లేదో వారినే అడగాలి. అయితే, మా అందరి మధ్య నమ్మకం కుదిరిందని మాత్రం కచ్చితంగా చెప్పగలను. గతంలో డైరెక్టర్‌గా ఎలా వ్యవహరించానో ఇప్పుడూ ఆటగాళ్లతో అలానే ఉంటున్నా. అందరితో పరిచయం ఉండడం వల్ల వాళ్లు ఏ విషయంలోనైనా నాతో స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. వంద శాతం అనలేను గానీ నేను చెప్పేది కూడా వారు అర్థం చేసుకుంటున్నారు. ప్రస్తుత జట్టులో ప్రతి ఒక్కరికీ తగిన బాధ్యత ఉంటుంది. దాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిందే. ఇది ప్రతి రోజూ జరిగేలా చూడడంతో పాటు జట్టు అవసరాల కోసం మరేదైనా చేయడం నా విధి. ప్రస్తుత జట్టు ఒత్తిడిని ఇష్టపడుతుంది. దాన్ని సవాల్‌గా చూస్తుంది.

రాకాసి బంతికి క్రికెటర్ బలి

● పాక్ క్లబ్ ఆటగాడి దుర్మరణం
● హెల్మెట్ లేకపోవడమే కారణం
● క్రికెట్‌లో మరో విషాదం



కరాచీ: క్రికెట్‌లో మరో విషాదం చోటు చేసుకుంది. రాకాసి బంతి మరో యువ ఆటగాడి ప్రాణాన్ని బలిగొంది. దేశవాళీ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ఓ క్లబ్ క్రికెటర్ తలకు బలంగా తగిలిన బౌన్సర్ అతడి ప్రాణాలను హరించింది. పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం రోజే ఈ విషాదం చోటు చేసుకుంది. ఓ క్లబ్ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న జుబెయిర్ అహ్మద్ తలకు బంతి గట్టిగా తగలడంతో అతడు ప్రాణాలు విడిచాడు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ట్వీట్‌ను బట్టి అర్థమవుతోంది. అహ్మద్ మృతికి ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు డీన్ జోన్స్ సంతాపం వ్యక్తం చేశాడు. ఆట సమయంలో తగిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశాడు. 2014లో ఆస్ట్రేలియా ప్లేయర్ ఫిల్ హ్యూస్ కూడా రాకాసి బంతికి బలయ్యాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో దేశవాళీ మ్యాచ్‌లో బంతి.. హ్యూస్ తల వెనుక భాగంలో బలంగా తగిలింది. దీంతో అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.



వైస్ కెప్టెన్సీ గొప్ప గౌరవం

పల్లెకెలె: తనను టీమిండియాకు వైస్ కెప్టెన్‌గా నియమించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని సీనియర్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ అన్నాడు. శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌లో కోహ్లీకి రోహిత్ డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. 'భారత్‌కు వైస్ కెప్టెన్‌గా ఉండడం గొప్ప గౌరవం. ఒక్కప్పుడు భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తే చాలులే అనే విధంగా నాలో ఆలోచనలు సాగుతూ ఉండేవి. ఇప్పుడు ఉపసారథ్యం దక్కడం మంచి అనుభూతినిస్తోంది. పదేళ్ల కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. అనుభవం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నేను బాగా రాణించాలని కోరుకుంటున్నాను. ఒక క్రికెటర్‌గా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడంపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నా. మన బలాన్ని నమ్ముకుంటే మంచి క్రికెట్ ఆడగమ'ని రోహిత్ చెప్పాడు.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ X తమిళ్ తలైవాస్ రాత్రి 8.గం	గుజరాత్ X బెంగాల్ రాత్రి 9.గం



టైటాన్స్ రైడర్ నీలేష్‌ను పట్టేసిన గుజరాత్

తెలుగు జట్టుకు ఏడుపే..

● టైటాన్స్ ఏడో పరాజయం ● గుజరాత్ చేతిలో చిత్తు
● స్టీలర్స్-తలైవాస్ మ్యాచ్ టై

అహ్మదాబాద్: చెత్తాటతో తెలుగు టైటాన్స్ నిరాశ పరుస్తూనే ఉంది. రోజురోజుకూ తీసికట్టు ఆటతీరుతో అభిమానులకు నిర్వేదాన్ని మిగులుస్తోంది. ప్రొ కబడ్డీ లీగ్ ఐదో సీజన్‌లో తెలుగు జట్టు ఏడో ఓటమిని మూటగట్టుకుంది. అన్ని విభాగాల్లోనూ తీవ్రంగా విఫలమైన టైటాన్స్ బుధవారం జరిగిన ఇంటర్ జోన్ మ్యాచ్‌లో 19-29తో ఆతిథ్య గుజరాత్ ఫార్చ్యూన్‌జెయింట్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. టైటాన్స్ ఈ మ్యాచ్‌లో సమష్టి వైఫల్యం చెందింది. కెప్టెన్ రాహుల్ కేవలం మూడే పాయింట్లతో పూర్తిగా నిరాశ పరిచాడు. 13 సార్లు రైడ్‌కు వెళ్లిన అతను మూడు సార్లే పాయింట్‌తో తిరిగొచ్చాడు. మూడు సార్లు టాకిల్ చేయబోయి విఫలమయ్యాడు. ఆల్‌రౌండర్ రాకేశ్ కుమార్ (2), రోహిత్ రాణా (1), నీలేష్ సాలుంకె (1), విశాల్ (2) అందరూ చేతులెత్తేశారు. వరుస విజయాలతో దూసుకెళ్తున్న పటిష్ట జెయింట్స్‌పై అసలు ప్రణాళికే లేనట్టుగా ఆడింది టైటాన్స్. డూ ఆర్ డై రైడ్‌లో వికాస్ కుమార్ డబుల్ పాయింట్‌తో రాహుల్‌సేనదే ఆరంభం అయినా.. తర్వాత మొత్తం ప్రత్యర్థి ఆధిపత్యమే నడిచింది. సచిన్ కుమార్ (11 పాయింట్లు), గుజరాత్ సారథి సుఖేష్ హెగ్డే (7) వరుస రైడ్ పాయింట్లతో చెలరేగుతుంటే తెలుగు ఆటగాళ్లు చేష్టలుడిగిపోయారు. సమన్వయం లేని టాకిల్స్‌తో పాయింట్లు చేజార్చుకున్నారు. రైడర్లు ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించలేకపోయారు. తొమ్మిదో నిమిషంలో ఆలౌటై 3-12తో వెనుకబడ్డ టైటాన్స్ ఏ దశలోనూ పుంజుకోలేకపోయింది. కాగా, అంతకుముందు హరియాణా స్టీలర్స్-తమిళ్ తలైవాస్ మ్యాచ్ 25-25తో టైగా ముగిసింది.

అమ్మాయిలు 'ఐఐటీ' కొట్టేలా స్కీమ్!



- సీబీఎస్ఈ 'ఉడాన్'తో పెరుగుతున్న అమ్మాయిల సంఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 16: ఐఐటీల్లో అబ్బాయిలకు సమానంగా అమ్మాయిలకు సీట్లు కేటాయించాలన్న ఉద్దేశంతో ఐఐటీలు ఇటీవల వారికి ప్రత్యేక కోటాను కేటాయించాయి. ఇక, ఆ చర్యలకనుగుణంగా అమ్మాయిలు జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ)లో ప్రతిభ కనబరిచేలా సీబీఎస్ఈ ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. 'ఉడాన్' అనే ఇనిషియేటివ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా 70 శాతానికి పైగా మార్కులు వచ్చిన ఇంటర్ విద్యార్థినులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు స్టడీ మెటీరియల్‌ను కూడా అందజేస్తోంది. 'న్యూ ఇండియా' అనే దృక్కోణంలో ప్రారంభించిన ఉడాన్ ద్వారా ఇప్పటికే 135 మంది జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించారు. 60 నగరాల్లో వర్చువల్ తరగతులనూ నిర్వహిస్తోంది సీబీఎస్ఈ. అమ్మాయిలు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండానే జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించేందుకు కోచింగ్ ఇస్తున్నామని, ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్లలో స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నామని సీబీఎస్ఈ చైర్మన్ ఆర్కే చతుర్వేది తెలిపారు. ప్రస్తుతం ఐఐటీల్లో ప్రవేశాలు పొందుతున్న వారిలో 75 శాతానికిపైగా అబ్బాయిలేనని, అమ్మాయిల సంఖ్య పెంచేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ.6 లక్షల లోపు ఆదాయమున్న కుటుంబాల్లోని విద్యార్థినులకే దీనిని వర్తింపజేస్తున్నామన్నారు.

బాతు పిల్లల.. కోడి!!



ఎమ్మా అనే కోడి ఇటీవల బాతుగుడ్లను పొదిగింది. తర్వాత వచ్చిన బాతు పిల్లలు ఎంచక్కా ఎమ్మా వెన్నంటే ఇలా తిరుగుతున్నాయి. జర్మనీలోని అల్తెమ్ వాల్ధహుసేన్ పట్టణంలో ఈ విచిత్రం చోటు చేసుకుంది.



ఇందిర క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న రాహుల్‌గాంధీ, సీఎం సిద్దరామయ్య, పరమేశ్వర్, కె.సి.వేణుగోపాల్.

క్యాంటీన్... క్యాంపెయిన్!

- నానమ్మ బదులు... అమ్మ!.. రాహుల్ ప్రసంగంలో తడబాట్లు
- బెంగళూరులో 'ఇందిర క్యాంటీన్ల'కు శ్రీకారం

బెంగళూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అవి ఇందిరమ్మ క్యాంటీన్లు. ప్రజలకు తక్కువ ధరకే మంచి ఆహారం అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం బెంగళూరులో వాటిని ఏర్పాటు చేసింది. మంగళవారం కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ వీటిని ప్రారంభించారు. 'పథకం' ఉన్నది ప్రచారానికే అన్నట్లుగా... క్యాంటీన్‌కు బదులు 'క్యాంపెయిన్' (ప్రచారం) అని రెండుసార్లు దాదాపుగా అనేశారు. పొరుగునే తమిళనాట జయలలిత ప్రారంభించిన 'అమ్మ క్యాంటీన్' ప్రభావం వల్ల కాబోలు... నానమ్మ 'ఇందిర'ను మరిచిపోయి, 'అమ్మ క్యాంటీన్' అనేశారు. రాహుల్ మాట్లాడిన 5 నిమిషాల్లోనే పలు తప్పులు చేశారు. ఇందిర క్యాంటీన్లతో సిద్దరామయ్య సర్కారు పేదలకు మేలు చేస్తోందని ప్రశంసించారు. "కర్ణాటకలో పౌరులెవ్వరూ ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అమ్మ...' అని, ఒక్కక్షణం ఆగి 'ఇందిర క్యాంటీన్' ఏర్పాటు చేసిందని రాహుల్ తెలిపారు. అప్పటికి సరిదిద్దుకున్నప్పటికీ... ఆ తర్వాత మళ్లీ మళ్లీ అలాంటి తప్పులే చేశారు. కర్ణాటకలోని ప్రతి నగరంలో అనే బదులు... "బెంగళూరులోని ప్రతి నగరంలో ఇలాంటి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని సీఎం సిద్దరామయ్య తెలిపారు" అని చెప్పారు. బెంగళూరులోని మొత్తం 198 వార్డుల్లో ఇందిర క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. వీటిలో రూ.5కు టిఫిన్, పది రూపాయలకు భోజనం అందిస్తారు. జయనగర్‌లోని కనకపాళ్యలో రాహుల్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. భోజనం రుచి చూసి... చాలాబాగుందని ప్రశంసించారు.

జాత్యహంకారం బుసలు

(మొదటి పేజీ తరువాయి)

సమర్థించిన 11 రాష్ట్రాల కాన్ఫెడరేట్ ఆర్మీకి 1862 నుంచి కమాండర్‌గా వ్యవహరించిన వ్యక్తే ఈ రాబర్ట్ ఈ లీ. అందుకే ఆయన్ను అమెరికన్లు జాత్యహంకారానికి, బానిసయుగానికి చిహ్నంగా భావిస్తారు. నిజానికి చార్లెట్స్‌విల్లేకి.. రాబర్ట్ లీకి ఏ సంబంధమూ లేదు. అయినాగానీ.. చార్లెట్స్‌విల్లే పార్కులో ఉన్న లీ విగ్రహాన్ని ఒక వ్యాపారవేత్త ఇవ్వగా 1924లో ఏర్పాటు చేశారు. లీ మాదిరిగా కాన్ఫెడరేట్ ఆర్మీని నడిపిన మరి కొందరి ప్రముఖుల విగ్రహాలూ వివిధ రాష్ట్రాల్లో ఉన్నాయి. రెండేళ్ల కిందటి వరకు ఈ స్మారకాల జోలికి వెళ్లే అధికారం స్థానిక ప్రభుత్వాలకు లేదు. 2015లో డాన్‌విల్లే సర్క్యూట్ కోర్టు తీర్పుతో స్థానిక ప్రభుత్వాలకు నిర్ణయాధికారం లభించింది. నిజానికి అప్పటి నుంచి కొన్ని చోట్ల అలాంటి విగ్రహాలను తొలగించినా మితవాద గ్రూపులు కిక్కురుమనలేదు. అన్నా వినపడేంత గట్టిగా అనలేదు. కానీ, ట్రంప్ వచ్చాక పరిస్థితి మారింది. ఈ క్రమంలో.. చార్లెట్స్‌విల్లేలో లీ విగ్రహాన్ని తొలగించాలన్న ప్రతిపాదన ఆ నగర పాలకమండలి ఉపాధ్యక్షుడు వెస్ బెల్లమీ నుంచి వచ్చింది. "చార్లెట్స్‌విల్లేతో లీకి ఎంటువంటి చారిత్రక సంబంధం లేదు. లీ విగ్రహం ఉంటే చాలా మంది ప్రజలు పార్కుకు రావాలంటేనే అసౌకర్యంగా భావిస్తున్నార"ని ఆయన పేర్కొన్నారు. "జాత్యంహకారానికి, అసహనానికి, శ్వేత జాతి ఆధిపత్యానికి నిదర్శనం కాబట్టి ఆ విగ్రహాన్ని తొలగించాల్సిందే"నని చరిత్ర పరిశోధకుడు జాన్ మేసన్ కూడా ఆయనకు మద్దతు ప్రకటించారు. అంతే.. ట్రంప్ రాకతో తమకొక ఆలంబన దొరికినట్టు భావిస్తున్న మితవాద శ్వేతజాతి దురహంకారులు జూలు విదిల్చారు. 'యునైట్ ద రైట్' పేరుతో ఆగస్టు 11, 12 తేదీల్లో నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. మితవాదుల్లో కూడా.. ఆల్ట్ రైట్ (ఆల్టర్నేటివ్ రైట్) వర్గంవారు, నియోనాజీలు, కు క్లక్స్ క్లాన్ సభ్యులు ఇలా రకరకాల వారున్నారు. 'శ్వేతజాతి విశిష్టత'ను మనసావాచా నమ్మి దాన్ని కాపాడేందుకు కర్మణా 'హత్యలు' సైతం చేసేంత క్రూరులు కొందరు వీరిలో ఉన్నారు. వీరంతా జూలై నుంచే నిరసనలు నిర్వహిస్తున్నారు. కానీ, అవన్నీ చిన్నపాటి నిరసనలు. 'యునైట్ ద రైట్' పిలుపుతో ఆగస్టు 11, 12 తేదీల్లో తలపెట్టినది భారీ నిరసన. అయితే.. వారి నిరసనలను వామపక్ష వర్గాలు, పౌర హక్కుల సంఘాలు, బ్లాక్ లైవ్స్ మేటర్స్ (నల్లజాతివారివీ ప్రాణాలే) గ్రూపు వంటివి తొలి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలోనే వారి నిరసన ప్రదర్శనకు ప్రతిగా వీరూ నిరసనలకు దిగడంతో హింస చెలరేగింది. ఘర్షణల్లో ఒక మహిళ మరణించగా, 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇదే సమయంలో శ్వేత జాతీయుల వ్యతిరేక వర్గంపైకి ఒక కారు దూసుకెళ్లడంతో మరో 15 మంది గాయాలపాలయ్యారు. వర్జీనియా అలజడి దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఉత్తర కరోలినాలో కాన్ఫెడరేట్‌కు చెందిన మరో కమాండర్ విగ్రహాన్ని నిరసనకారులు పడగొట్టారు. మేరీలాండ్‌లోని పెద్ద నగరమైన బాల్టిమోర్‌లో కూడా రాత్రికి రాత్రి భారీ యంత్రాలతో కాన్ఫెడరేట్ కమాండర్ల విగ్రహాలను తొలగించారు. మరికొన్ని నగరాలు సైతం ఇదే బాట పడుతున్నాయి. విద్వేష సెగ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ స్మారక భవనాన్నీ తాకింది. దుండగులు వాషింగ్టన్‌లోని లింకన్ స్మారక భవనంలోని ఓ స్తంభంపై పెయింట్ స్ప్రేతో అసభ్య రాతలు రాశారు. కాగా.. పెరుగుతున్న విద్వేష దాడులతో ఇప్పటికే భయాందోళనలకు గురవుతున్న భారతీయులు తాజా పరిణామాలతో మరింత భయపడుతున్నారు.



బాల్టిమోర్‌లో కాన్ఫెడరేట్ కమాండర్ల విగ్రహాలను తొలగిస్తున్న దృశ్యం

లెఫ్ట్-రైట్..ఇద్దరిదీ తప్పే: ట్రంప్

వర్జీనియా హింసపై ఇరు పక్షాలనూ తప్పుబట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వైఖరి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ట్రంప్ వ్యాఖ్యలు నియో-నాజీ గ్రూపులు, జాత్యంహకారులకు మద్దతుగా ఉన్నాయని అమెరికాలోని భారతీయులు సైతం తూర్పారబట్టారు. అయితే, ఇరు పక్షాలలోని అతివాదులు హింసకు కారణమని పేర్కొన్న ట్రంప్ తన అభిప్రాయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. లెఫ్ట్-రైట్.. ఇరు పక్షాల్లోనూ చెడ్డ వాళ్లు ఉన్నారు, ఎప్పుడూ కథకు రెండువైపులూ ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు.

ఒబామా 'ట్విటర్ రికార్డ్!

చార్లట్స్‌విల్లేలో హింసను ఖండిస్తూ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. ట్విటర్ చరిత్రలో ఎన్నడూ లేనట్లు 5 రోజుల్లో 12.86 లక్షల రీట్వీట్‌లు, 32.23 లక్షల లైకులతో రికార్డు సృష్టించింది. "ఎవరూ పుట్టుకతో మరొకరిని రంగు, మతం ఆధారంగా ద్వేషించరు. మనుషులు పెరిగే కొద్దీ దీన్ని నేర్చుకుంటున్నారు. ఎవరైనా ద్వేషించడం నేర్చుకోగలిగినప్పుడు.. ప్రేమించడం కూడా నేర్చుకోగలరు. ద్వేష భావం కన్నా ప్రేమే మనుషుల గుండెల్లోంచి సహజంగా వస్తుంది" అంటూ నెల్సన్ మండేలా వ్యాఖ్యలను ఒబామా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

పంట రుణం వడ్డీ 7 శాతమే!

- ఆధార్ మాత్రం తప్పనిసరి

న్యూఢిల్లీ, ఆగస్టు 16: ఈ ఏడాది కూడా రైతులు ఏడు శాతానికే రూ.3 లక్షల్లోపు పంట రుణాలు పొందవచ్చని రిజర్వు బ్యాంకు ప్రకటించింది. అయితే, రుణానికి ఆధార్ అనుసంధానం తప్పనిసరని స్పష్టం చేసింది. సకాలంలో రుణం తిరిగి చెల్లించిన వారికి ఎప్పటిలాగే మూడు శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని వివరించింది. ఈ మేరకు బుధవారం బ్యాంకులకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. సొంత వనరులతో గ్రామీణ ప్రాంతాల్లో పంట రుణాలను అందజేసే ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులకు రెండు శాతం వడ్డీ సొమ్మును సబ్‌వర్షన్ కింద ఆర్‌బీఐ ఇవ్వనుంది. గోదాముల్లో దాచుకున్న పంట మీద తీసుకున్న రుణాలపై ఆరు నెలల పాటు వడ్డీ రాయితీ వర్తిస్తుంది. కానీ, రైతుకు తప్పనిసరిగా కిసాన్ క్రెడిట్ కార్డు ఉండాలి. రైతుల రుణాలు రీషెడ్యూల్ చేసే బ్యాంకులకు మొదటి ఏడాది 2 శాతం వడ్డీని సర్కారు చెల్లిస్తుంది. బంగారం మీద రుణాలు నిజమైన రైతులకే దక్కేట్లు బ్యాంకులు చూడాలి. అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులు అడగవచ్చు.

కాన్‌స్టంట్ అటెండెంట్ అలవెన్సు పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు కాన్‌స్టంట్ అటెండెంట్ అలవెన్సును కేంద్రం పెంచింది. ఇప్పటిదాకా ఈ అలవెన్స్ కింద రూ.4,500 ఇస్తుండగా.. ఆ మొత్తాన్ని 6,750 కి పెంచింది. ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారి ఇతరులపై ఆధారపడే రిటైర్డ్ ఉద్యోగులకు ఈ కాన్‌స్టంట్ అటెండెంట్ అలవెన్సు ను ఇస్తారు. ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. జూలై 1, 2017 నుంచి పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొంది.

మీ 'ఆధార్' ఉందా? తెలుసుకోండి ఇలా..



- ఇప్పటివరకు 81 లక్షల కార్డుల రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులు 81 లక్షలకు పైగా రద్దు/డీయాక్టివేట్ అయిన సంగతి తెలుసా? మరి మీ కార్డు ఉందో, లేదో సరి చూసుకున్నారా? వివిధ కారణాల వల్ల విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) ఆయా కార్డులను రద్దు/డీయాక్టివేట్ చేసింది. ఇవి రాష్ట్రాల వారీగా ఎన్ని, ఏ ఏ కారణాలు అని విడిగా వివరించకపోయినా.. మొత్తం ఇప్పటివరకు భారీసంఖ్యలో కార్డులు రద్దయిన విషయాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి పీపీ చౌధురి గత వారం రాజ్యసభకు వెల్లడించారు. ఒకరే రెండు కార్డులు తీసుకోవడం, చిన్న పిల్లలకు వేలి ముద్రలు లేని ఆధార్ తీసుకుని.. మళ్లీ వేరొకటి తీసుకోవడం, పాతది పోతే తెలియక కొత్త కార్డు తీసుకోవడం వంటి కారణాలతో ఇవి డీయాక్టివేట్ అవుతుంటాయి.

ఆధార్ ఉన్నదీ, లేనిదీ తెలిసేదెలా?

- యూఐడీఏఐ వెబ్‌సైట్ హోంపేజీలోకి వెళ్లండి.
- 'ఆధార్ సర్వీసెస్' కింద 'వెరిఫై ఆధార్ నంబర్' అని కనిపిస్తుంది.
- 'వెరిఫై ఆధార్ నంబర్'ను క్లిక్ చేస్తే కొత్త పేజీకి డైరెక్ట్ అవుతారు.
- అక్కడ మీ ఆధార్ నంబర్, కాప్చా ఎంటర్ చేసి 'వెరిఫై' పై క్లిక్ చేయాలి.
- ఆకుపచ్చ రంగులో 'టిక్' మార్కు వస్తే.. మీ ఆధార్ యాక్టివ్‌లో ఉన్నట్టే!

రద్దయితే ఏం చేయాలి?

ఒకవేళ మీ ఆధార్‌నంబర్ ఇన్‌యాక్టివ్/రద్దయిన పక్షంలో వెంటనే మీరు సమీపంలోని ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లాలి. వెంట ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లడం తప్పనిసరి. అక్కడ ఆధార్ అప్‌డేట్ ఫారంలో మీ వివరాలు నింపాలి. బయోమెట్రిక్స్ వెరిఫై చేసి అప్‌డేట్ చేస్తారు. ఇందుకు రూ.25 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కోసం సరైన మొబైల్ నంబర్‌ను పేర్కొనడం తప్పనిసరి. యూఐడీఏఐ డేటాబేస్‌లోని ఆధార్ నంబర్, బయోమెట్రిక్స్‌ను వెరిఫై చేసి అప్‌డేట్ చేసేందుకు విధిగా ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. రికార్డుల్లో సంబంధిత ఆధార్ నంబర్‌పై ఉన్న బయోమెట్రిక్స్‌తో.. తాజాగా మీరిచ్చిన బయోమెట్రిక్స్ వివరాలను నమోదు కేంద్రం అధికారులు వెరిఫై చేస్తారు. రెండూ సరిపోలితే వివరాలు అప్‌డేట్ చేస్తారు.

చైనా మొబైల్స్‌తో డేటా చోరీ?

- బడా కంపెనీలపై కేంద్రం అనుమానం
- 'యాపిల్' సహా షియోమీ, వివో, శాంసంగ్, ఒప్పోలకు నోటీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: తక్కువధరకే ఎక్కువ ఫీచర్లతో పలు చైనా కంపెనీలు భారత మార్కెట్లో ఫోన్లను విడుదల చేస్తున్నాయి. దీంతో చాలా మంది ప్రజలు వాటివైపే మొగ్గు చూపుతున్నారు. అయితే, ఫోన్లు కొనే వినియోగదారులూ తస్మాత్ జాగ్రత్త! ఆయా కంపెనీలు మీ సమాచారాన్ని తస్కరించొచ్చు! మీ ఫోన్లోని కాంటాక్ట్ లిస్ట్, మెసేజ్‌లను దొంగచాటుగా తీసేసుకోవచ్చు! ఈ విషయం స్వయంగా కేంద్రం చెబుతోంది! పలు పెద్ద కంపెనీలు వినియోగదారుల సమాచారాన్ని దొంగిలిస్తున్నట్టు కేంద్రం అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే దిగ్గజ మొబైల్ సంస్థ 'యాపిల్' సహా షియోమీ, వివో, ఒప్పో, జియోనీ వంటి ఫోన్లకు బుధవారం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నోటీసులు జారీ చేసింది. అంతేకాదు, ఈ వ్యవహారంలో శాంసంగ్, మైక్రోమాక్స్ వంటి మరో 21 కంపెనీలకూ నోటీసులిచ్చింది. "కంపెనీలకు 28 వరకు సమయమిస్తున్నాం. ఆలోగా వినియోగదారుల సమాచార భద్రతకు సంస్థలు తీసుకుంటున్న చర్యలను వెల్లడించాలి" అని ఆ శాఖ అధికార వర్గాలు ప్రకటించాయి. కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని తేలితే భారీ జరిమానా విధిస్తామని ఓ అధికారి హెచ్చరించారు. కాగా, అంతకుముందు చైనా ఫోన్లు వినియోగదారుల సమాచారాన్ని లీక్ చేస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో దీనిపై సమీక్ష నిర్వహించిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక, ఇటీవల సరిహద్దుల్లోని డోక్లాంపై సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

భారత్-చైనా సైన్యాధికారుల భేటీ

- లడఖ్ చొరబాట్లపై విస్తృత చర్చ
- బ్రిగేడియర్ ర్యాంకు అధికారుల హాజరు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: చైనా సైనికులు లడఖ్‌లో చొరబాటుకు యత్నించిన దరిమిలా తలెత్తిన ఉద్రిక్తతలను చల్లార్చేందుకు భారత్-చైనా సైన్యాధికారులు బుధవారం భేటీ అయ్యారు. లేహ్‌లోని చుసుల్ సెక్టారులో జరిగిన ఈ సమావేశానికి బ్రిగేడియర్ ర్యాంకు అధికారులు హాజరయ్యారు. లడఖ్‌లోని పాంగాంగ్ సరస్సు తీరంలో ఫింగర్ ఫోర్, ఫింగర్ ఫైవ్ ప్రాంతాల్లోకి మంగళవారం ఉదయం 6 గంటలు-9 గంటల మధ్య చైనా సైనికులు చొరబడేందుకు యత్నించారు. ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసు (ఐటీబీపీ)కి చెందిన జవాన్లు వారిని అడ్డుకున్నారు. మానవహారంగా ఏర్పడి వారు ముందుకు రాకుండా నిరోధించారు. దాంతో చైనా సైనికులు రాళ్లు రువ్వారు. భారత జవాన్లూ ప్రతిదాడికి దిగారు. రెండు వైపులా సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే రెండు పక్షాలూ బ్యానర్ డ్రిల్ నిర్వహించి.. ఎవరి స్థానాలకు వారు చేరుకున్నారు. బుధవారంనాటి సరిహద్దు సిబ్బంది నిర్వహణ (బీపీఎం) భేటీలో ఈ అంశాన్ని భారత సైన్యాధికారులు ప్రస్తావించారు. దీనితో పాటు చైనా సరిహద్దు పొడవునా ప్రశాంతత నెలకొల్పడంపై చర్చించారు. నిజానికి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సరిహద్దు పొడవునా డోక్లాం సహా పలు చోట్ల చైనా సైనికులకు భారత జవాన్లు మంగళవారం మిఠాయిలు పంచారు. కాగా..లడఖ్‌లో భారత భూభాగంలోకి తమ సైనికులు చొరబడి భారత బలగాలతో ఘర్షణ పడిన విషయం తమకు తెలియదని చైనా విదేశాంగ ప్రతినిధి హు చున్‌యింగ్ బుధవారం బీజింగ్‌లో తెలిపారు. 'దీనిపై నాకెలాంటి సమాచారం లేదు. ఎల్‌ఏసీ పొడవునా మా సైనికులు పహరా కాస్తుంటారు. ఎల్‌ఏసీకి, ఇతర ఒప్పందాలకు భారత్ కట్టుబడి ఉండాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు. గతంలో కూడా తన సైనికులు చొరబడినప్పుడల్లా చైనా ఇలాగే బుకాయించింది. డోక్లాం సంక్షోభం మొదలై రెండు నెలలు గడిచిన నేపథ్యంలో దీని పరిష్కారం దిశగా పురోగతి ఉందా అని అడుగగా.. చున్‌యింగ్ పాత పాటే పాడారు. అయితే దౌత్య మార్గాల ద్వారా చర్చలు కొనసాగుతున్నాయని చైనా అంగీకరించడం గమనార్హం. ఇంకోవైపు.. చైనా చొరబాట్లపై స్పందించేందుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ నిరాకరించారు.

సోషల్‌సైట్లపై కఠిన చర్యలు


- బ్లూవేల్ లింకులు తీసేయకపోతే చర్యలు తప్పవు: రవిశంకర్ ప్రసాద్
- కేరళలో మరో 'బ్లూవేల్' మరణం?

న్యూఢిల్లీ, ఆగస్టు 16: బ్లూవేల్ చాలెంజ్‌తో రోజుకో ప్రాణం పోతుండడంపై కేంద్రం సీరియస్ అయింది. ప్రాణాంతక ఆట లింకులను తొలగించకపోతే కఠిన చర్యలు తప్పవని సామాజిక మాధ్యమాలను హెచ్చరించింది. బుధవారం కేంద్ర న్యాయ, ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆయా సంస్థలను హెచ్చరించారు. బ్లూవేల్ గేమ్ వల్ల బాలలు, యువత ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు పెరిగిపోతున్నాయని, పలు విభాగాలు ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని ఆయన అన్నారు. బ్లూవేల్ లింకులను తొలగించాల్సిందిగా ఇప్పటికే సోషల్ సైట్ దిగ్గజాలకు నోటీసులిచ్చామని ఆయన గుర్తు చేశారు. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మైక్రోసాఫ్ట్, యాహూ సహా పలు సోషల్‌సైట్ దిగ్గజాలకు ఆగస్టు 11న ఐటీ శాఖ ఈ వ్యవహారంపై నోటీసులు జారీ చేసింది. కాగా, కేరళలో మరో అనుమానాస్పద బ్లూవేల్ చాలెంజ్ మరణం నమోదైంది. సావంత్ అనే 22 ఏళ్ల యువకుడు గత నెలలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, ప్రస్తుతానికి దీనిని బ్లూవేల్ మరణంగా ధ్రువీకరించలేమని పోలీసులు చెప్పారు. ఇక, జూలైలో బ్లూవేల్ చాలెంజ్‌తో మనోజ్ సీ మను(16) ఆత్మహత్య చేసుకున్నాడు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

ట్రావెల్ గైడ్



మాన్‌సూన్ మస్తీ

చిటపట చినుకులు పడుతున్నప్పుడు.. ప్రకృతిని ఎంజాయ్ చేసే కిటుకులు తెలిసుండాలి. వర్షాకాలంలో కొన్ని ప్రదేశాలు... రెట్టించిన అందంతో కనిపిస్తాయి. వానజల్లులతో తడిసి ముద్దయిన కొండలు తమ జోరును.. జలపాతాల హోరులో తెలియజేస్తాయి. మన దేశంలో గోవా మొదలు రాజస్థాన్ వరకు, కేరళ నుంచి సిక్కిం దాకా.. మాన్‌సూన్ డెస్టినేషన్స్‌గా పేరొందిన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని..

గ్యాంగ్‌టక్, సిక్కిం

హిమాలయాల నడుమ సిక్కిం ఉంది. ప్రపంచంలోని మూడవ అత్యంత ఎత్తయిన శిఖరమైన కాంచనజంగ [redacted] ఇక్కడే ఉంది. సిక్కిం రాజధాని [redacted] ప్రధానమైన టూరిస్టు స్పాట్ [redacted] పేరొందింది. [redacted] ల్లోని శివాలిక్ కొండల వల్ల అక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదం [redacted] ఉంటుంది. వానల్లో ఇవి మరింత అందం [redacted] కనిపిస్తాయి. [redacted] అయితే రోడ్డు మార్గంలో ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తం [redacted] ఉండాలి.

కూర్గ్, కర్ణాటక

కూర్గ్ అందమైన హిల్ స్టేషన్ మాత్రమే కాదు హనీమూన్ డెస్టినేషన్ కూడా. చుట్టూ పచ్చటి ప్రకృతి, కొండలు, జలపాతాలు, కాఫీ తోటలతో చూడడానికి ఎంతో అద్భుతం [redacted] కనిపిస్తుంది. ముల్లాన్‌గిరి, [redacted] ర్ణం, బందీపూర్ నేషనల్ పార్కులు ఇక్కడ చూడాల్సిన ముఖ్యమైన ప్రాంతాలు.

గోవా

మాన్‌సూన్ సీజన్‌లో [redacted] ను చూడటం అనేది ఒక అందమైన అనుభవం. [redacted], కర్ణాటక సరిహద్దుల్లోని దూద్‌సా [redacted] ఫాల్స్ రెయినీ సీజన్‌లో నయ [redacted] జలపాతాన్ని తలపిస్తుంది. ఈ జలపాతాన్నే 'సీ ఆఫ్ మిల్క్' అని పిలుస్తుంటారు. ఇక్కడికి సమీపంలో ఎన్నో వన్య మృ [redacted] సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. 'ల్యాండ్ ఆఫ్ బీచెస్' [redacted] ప్రసిద్ధి చెందిన [redacted] లో కలన్ [redacted] బీచ్, బా [redacted] బీచ్, వ [redacted] బీచ్, అంజునా బీచ్, మిరామర్ బీచ్, కాండోలిమ్ బీచ్‌లు ప్రసిద్ధి చెందినవి. పై [redacted] ఈ సీజన్‌లో [redacted] లో పర్యాటకుల తాకిడి తక్కువ [redacted] ఉంటుంది. దీంతో ప్రశాంతం [redacted] ఈ బీచ్‌లన్నీ చుట్టేయొచ్చు. [redacted] లు అద్దెలు కూడా తక్కువ [redacted] ఉంటాయి.

రాణీ ఖేత్, ఉత్తరాఖండ్

ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ హిల్‌స్టేషన్ రాణీ ఖేత్. చుట్టూ కొండలతో ఈ ప్రాంతం ఆహ్లాదకరం [redacted] ఉంటుంది. ఎటు చూసినా చిక్కటి అడవి పరుచుకుని ఉంటుంది. ఇక్కడి నుంచి హిమాలయ పర్వతాలను చూడొచ్చు. ఉత్తరాఖండ్‌లో చూడాల్సిన హిల్‌స్టేషన్స్‌లో నైనిటాల్, ముస్సోరి, రిషికేశ్, కుసాని, చాంబా కూడా ఉన్నాయి. ఇక్కడ జిమ్ కార్బెట్ నేషనల్ పార్కు ఉంది. వాహనంలో తిరు [redacted] అడవంతా చుట్టేయొచ్చు. మాన్‌సూన్ సీజన్‌లో ఎలిఫెంట్ సఫారీ కూడా ఉంటుంది. ఉత్తరాఖండ్‌లోని డియోరియా తాల్ సరస్సును తప్పకుండా చూడాలి. ఎందుకంటే వర్షాకాలంలో అందులోని నీరు ఎమరాల్డ్ గ్రీన్‌లో ఉండి పొంగిపొర్లుతూ ఉంటాయి. ఈ సరస్సులో దేవతలు స్నానం చేశారని చెబుతారు.

జాగ్రత్తలు

- రెయిన్‌కోట్ [redacted] తప్పని సరి [redacted] తీసుకెళ్లాలి.
- తొందర [redacted] ఆరిపోయే తేలికపాటి బట్టలు వేసుకోవాలి.
- మాన్‌సూన్ సీజన్‌లో ఈశాన్య ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం సర్వసాధారణం. అందుకే వర్షం కురుస్తుందని తెలిసినపుడు అక్కడికి వెళ్లకుండా ఉండడం మంచిది.
- వర్షాల సీజన్‌లో జలుబు, జ్వరాలు రావడం కామన్. వీటి బారినపడితే ప్రయాణం సాఫీ [redacted]. తినే ఆహారం, తా [redacted] నీళ్ల వీటి వల్లే ఆరో [redacted] దెబ్బతినే ప్రమాదం ఎక్కువ. అందుకే ఈ రెండు విషయాల్లో జా [redacted] లు తప్పకుండా పాటించాలి.





సెలబ్ సూత్ర

లైఫ్

ఇవాళ హిందీ చలనచిత్ర సీమలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న హీరోయిన్ల పేర్లు చెప్పమంటే, అనుష్క శర్మ పేరు ముందు వరుసలో ఉంటుంది. ఎంచుకొనే సినిమాలు, పాత్రల దగ్గర నుంచి ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీతో అనుష్క శర్మ స్నేహం దాకా ప్రతీదీ ఆమె గురించి ఆసక్తిని రేపేవే! ఇవాళ ప్రతి హిందీ సినీ దర్శకుడూ అనుష్కను తమ సినిమాలో తీసుకోవాలని అనుకుంటున్నాడంటే అతిశయోక్తి కాదు. అయితే, నిజజీవితంలో మాత్రం అనుష్క వేరు. దాపరికం లేకుండా లొడలొడా మాట్లాడడం ఆమె లక్షణం. ఆ మాటల్లో ఏ మాత్రం కృత్రిమత్వం లేకపోవడం మరో విశేషం. ప్రస్తుతం చిత్ర నిర్మాణంతో కూడా బిజీగా మారిన ఆమె, తన మనసుకు పెద్దగా ఇష్టం లేకుండానే స్టార్ హీరోయిన్ అయ్యాననీ, ఈ హోదాను అంతగా ఇష్టపడననీ నిర్మొహమాటంగా చెప్పేస్తారు. నిరంతరం మానసిక ప్రశాంతత కోసం ప్రయత్నిస్తుంటానని చెప్పే అందాల తార అనుష్కకు జీవితం, జీవన విధానం గురించి కొన్ని బలమైన అభిప్రాయాలున్నాయి. వాటిలో కొన్ని...



అదే పట్టుకొని వేళ్లాడకండి!

anushka sharma

- అసలు నేనెప్పుడూ సినిమా నటిని అవుతానని అనుకోలేదు. ఇంతియాజ్ అలీ వల్ల నటినయ్యా. 'జబ్ ఉయ్ మెట్' సినిమా చూసినప్పుడు నా మనసులో తొలిసారి [redacted] ఆ ఆలోచన వచ్చింది. అప్పట్లో మా నాన్న [redacted] కి ఉద్యో [redacted] రీత్యా రాజస్థాన్ లోని నలన్‌కు బదలీ అయింది. నేను ఆయనను కలవడానికి వెళ్ళాను. అక్కడ ఓ డొక్కు థియేటర్‌లో, ప్లాస్టిక్ కుర్చీలలో కూర్చొని ఆ సినిమా చూశా. ఆ సినిమా చూశాక, నటిని కావాలని నా మనసులో ఆలోచన వచ్చింది.
- జీవితంలో ఎప్పుడూ మనకంటూ ఒక ఆలోచన, లక్ష్యం ఉండాలి. వాటికి త [redacted] ముందుకు వెళ్ళాలి. మన మనసు ఎక్కడ ఉంటుందో ఆ పనే చేయాలి. అప్పుడే ప్రశాంతం [redacted] ఉండ [redacted].
- ఈ రం [redacted] నుంచి నేను ఏం కోరుకుంటున్నానో, నాకు మొదటి నుంచీ స్పష్టత ఉంది. పరిస్థితులు మారినా, అవకాశాలు పెరిగినా నా వైఖరిలో మార్పు ఏమీ లేదు. ఎవరికైనా అది చాలా ముఖ్యం. పక్కవాళ్ళు ఏదో చేస్తుంటే, వాళ్ళకు అదేదో బా [redacted] కలిసొచ్చిందని మనమూ అది చేయాలని అనుకోకూడదు.
- ఏదైనా ఒక మార్గం ఎంచుకొని, దానిలో ముందుకు వెళ్తున్నప్పుడు అటూ, ఇటూ దృష్టి మరల్చకూడదు. ఇంకా చెప్పాలంటే, మనం చేరదలుచుకున్న [redacted] ్యానికి మనమే బాట వేసుకుంటూ వెళ్ళాలి.
- ప్రతి రం [redacted] లో, మరీ ముఖ్యం [redacted] సినిమా రం [redacted] లో అయితే చుట్టూ ఉన్న వాతావరణం, పరిస్థితులు మనల్ని ఎప్పటికప్పుడు అభద్రతా భావానికి లోనయ్యేలా చేస్తాయి. అలా [redacted] ఎక్కడైనా పోటీ తప్పదు. అయితే, వాటిని చూసి భయపడకూడదు. అదే సమయంలో వాటిని చూసి, మన మనసు మార్చుకోకూడదు. నేనైతే, వాటిని పట్టించుకోకుండా నా మార్గంలో ముందుకు వెళతా. నా లక్ష్యం మీదే [redacted] పెడతా!
- నిజానికి, చాలా సందర్భాల్లో మనలో అభద్రత కలు [redacted] తుంది. అది సహజం. నాకూ అభద్రత కలిగింది. అయితే, దాని వల్ల మన నిర్ణయాలు ప్రభావితం కాకుండా చూసుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే, అభద్రతా భావం అనేది మన మనసులోనే పుట్టే విషయం. దాన్ని పట్టుకొని వేళ్లాడడమా, లేక పట్టించుకోకుండా ధైర్యం [redacted] ముందుకు సా [redacted] మా అన్నది మన చేతిలో పని. దాన్నే పట్టుకొని వేలాడితే, మనం తప్పుడు నిర్ణయాలు తీసుకొనే ప్రమాదం ఉంది. ఎందుకంటే, అభద్రతా భావనలో ఉన్నప్పుడు భయంతో నిర్ణయాలు తీసుకుంటాం.
- ఎవరు విజయాల్లో ఉంటే, వారి [redacted] ంచి ప్రపంచం మాట్లాడుకుంటుంది. అది సర్వసాధారణం. ప్రతిదానికీ పక్కవాళ్ళతో పోల్చుకోకండి. ప్రపంచం మన పక్కవాళ్ళ [redacted] ంచి మాట్లాడుకుంటోందని, వాళ్ళలా మనం మారాలనుకోవడం మూర్ఖత్వం. మనం మనలా ఉండడం ద్వారా మన ప్రత్యేకతను కాపాడుకోవాలి. ఉనికిని చాటుకోవాలి.
- ఎప్పుడూ మన [redacted] ంచి మనం [redacted] ప్పలు చెప్పుకోకూడదని నేను నమ్ముతాను. మన [redacted] ంచి, మన పనితనం [redacted] ంచి ఎదుటివాళ్ళు చెప్పాలే తప్ప, మన డప్పు మనం కొట్టుకోవడంలో అర్థం లేదు.
- జీవితంలో మనం చేసే ప్రతి కొత్త పనీ, చేపట్టే ప్రతి కొత్త బాధ్యతా మనకు కొత్త పాఠాలు నేర్పుతుంది. చిత్ర నిర్మాణంలోకి వచ్చాక నేను మారాను. ఒకప్పుడు కొద్ది పాటి కష్టానికే, వెంటనే కుంగిపోయేదాన్ని. కానీ, ఇప్పుడు ఎన్ని కష్టనష్టాలు వచ్చినా, వెంటనే మళ్ళీ పైకి లేచే లక్షణం అలవడింది. ఇప్పుడు ఎలాంటి పరిస్థితి ఎదురైనా, తట్టుకో [redacted] న్నా.



లైఫ్ లెసన్

భండారు అచ్చమాంబకు ఇద్దరు పిల్లలు కానీ చిన్నప్పుడే చనిపోయారు. ఆ కడుపు కోత భరించలేనిది. ఆ తీరని బాధ చెప్పరానిది. కొన్ని రోజుల పాటు ఏడుస్తూనే ఉంది అచ్చమాంబ.

అచ్చమైన ధైర్యం... అచ్చమాంబ!





ఓ రోజు ఆమె తమ్ముడు- కొమర్రాజు లక్ష్మణరావు వచ్చాడు. "అక్కా! సంస్కృతంలో నాగోజీ భట్టు అని ఒక కవి ఉన్నాడు. ఆయనకు కూడా ఇద్దరు పిల్లలు. ఇద్దరూ ఒకేసారి మరణించారు. భోరున ఏడ్చాడు భట్టు.. నీలాగే. కానీ త్వరగానే తేరుకున్నాడు. తన కొడుకు పేరిట 'శబ్దేందు శేఖరం' అనే గ్రంథాన్నీ, కూతురు పేరుతో 'మంజూష' అనే పుస్తకాన్నీ రచించాడు. సాహిత్యంతో సాంత్వన పొందాడు. నువ్వూ కలం పట్టి రచనల్లో నీ పిల్లల్ని చూసుకో" అన్నాడు కొమర్రాజు.

ఆ మాటలు అచ్చమాంబపై బలంగా పనిచేశాయి.

ఆ మాటకొస్తే ఆమెకు కష్టాలేమీ కొత్తకావు.

◆ ◆ ◆

అచ్చమాంబ 1874లో పుట్టింది కృష్ణా జిల్లా నందిగామలో. ఆమెకు ఆరేళ్ల వయసులోనే తండ్రి కొమర్రాజు వెంకటప్పయ్య కన్నుమూశాడు. తల్లి గంగమాంబకి ఏ దిక్కూ లేకపోయింది. దాంతో సవితి తమ్ముడు భండారు మాధవరావు పంచన చేరక తప్పలేదు. అందుకే పిల్లల్ని తీసుకొని నల్గొండ జిల్లా దేవరకొండకి వెళ్లిపోయింది. మాధవరావుకు అప్పటికే భార్య చనిపోయింది.

అచ్చమాంబకి 12 ఏళ్ల వయసులోనే పెళ్లయింది. ఎవరితో? మాధవరావుతో. రెండో భార్యగా! చిన్నారి పొన్నారి చిట్టి పాపాయి ఇప్పుడు ఇల్లాలు. ఇంటికి పెద్ద. ఆడుకోవాల్సిన వయసులో నెత్తిన పడ్డ బాధ్యతలు. అయినా మోసిందామె.

అంతలోనే మాధవరావు నాగపూర్‌కు మకాం మార్చాడు. భర్తతో పాటు అచ్చమాంబ మరాఠా ప్రాంతానికి చేరుకుంది. చిన్నపిల్ల అయ్యుండి, సంసార బరువులు మోస్తూనే.. ఆ తెలుగేతర ప్రాంతాలలో ఎన్నో నేర్చుకుంది. మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, హిందీ భాషలపై పట్టు సాధించింది. భక్తి సాహిత్యాన్నీ, సంఘ సంస్కరణ సాహిత్యాన్నీ చదివింది.

కాలం హాయిగా [redacted] స్తున్న సమయంలో అచ్చమాంబకు ఇద్దరు పిల్లలు పుట్టారు, గిట్టారు.

◆ ◆ ◆

తమ్ముడి మాటల సారం అర్థమైంది అచ్చమాంబకు. 'నిజమే కదా! ముందో వెనుకో.. అందరం వెళ్లిపోవాల్సిన వాళ్లమే! నాలా [redacted] కష్టాలతో, కన్నీళ్లతో, పుట్టెడు దుఃఖంతో ఉన్న అభాగినులెందరో! నేను పెదవి మాటున బాధను అదిమిపట్టి, కన్నీటి సా [redacted] రెప్పల చెలియలి కట్ట దాటకుండా [redacted] ప్పట పట్టి.. స్త్రీలందరికీ బలాన్నిస్తే.. అది కదా జీవితం' అనుకుంది అచ్చమాంబ.

అంతే! ధైర్యవంతులైన, అసామాన్యులైన, స్వదేశాభిమానులైన జీవిత యుద్ధంలో పోరాడిన స్త్రీల జీవిత చరిత్రలను రాయాలనుకుంది. భారతీయ చారిత్రక, పౌరాణిక స్త్రీలు మొదలుకొని పాశ్చాత్య నారీమణుల వరకు అక్షర బద్ధం చేయాలనుకుంది.

ఇరవైఏడేళ్ల వయసులో అంటే 1901లో 'అబలా సచ్చరిత్ర రత్నమాల' అనే గ్ర [redacted] న్ని రచించింది. అసలు ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రను తొలిసారి తెలు [redacted] రచించింది అచ్చమాంబే!

ఇక ఆమె వెనక్కి తిరిగి చూడలేదు.

క్రోషో అల్లికల మీద, ఊలు కొట్టుల [redacted] ంచీ పుస్తకాలు రాసింది. 'ధన త్రయోదశి' లాంటి 12 కథానికల్ని రచించింది. తెలం [redacted] లో ఆ మాట కొస్తే.. తెలు [redacted] నే తొలి కథానికా రచయిత్రి అచ్చమాంబే అనేవారూ ఉన్నారు.

పుస్తకాలు రాయడమే కాదు... ఊర్లూ తిరి [redacted] దామె. ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, నల్గొండ, దేవరకొండ.. ఇలా ఎన్నెన్ని ప్రాంతాలకో వెళ్లింది. అక్కడి స్త్రీలను సమావేశపరిచేది. వందల మంది మహిళల్ని ఉద్దేశించి ప్రసంగించేది. [redacted] డెల్లో ఆవేశాన్నీ, నరాల్లో చైతన్యాన్నీ నింపేది. జీవితానికి అర్థమేమిటో తెలిపేది. [redacted] ం వస్తే [redacted] డి నిబ్బరంతో ఎలా నిలబడాలో నూరిపోసేది. 'నిప్పులో కాలితేనే బం [redacted] నికి మలినం పోతుంది. కష్టాల్లో కూరిపోతేనే మనిషిలో భయం పోతుంది..' అని చెప్పేది.

ఇంతా చేసిన అచ్చమాంబ 30 ఏళ్లే బతికింది. 1905లో ప్లే [redacted] వ్యాధి వల్ల మరణించింది. అయితేనేం.. అచ్చమైన ధైర్యానికి చిరునామా అచ్చమాంబ!

● ఆకెళ్ల రాఘవేంద్ర

ట్రావెలింగ్ [redacted] ఇలా...!



- ప్రయాణానికి ముందు భోజనం చేయకూడదని, భోజనం చేస్తే వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని అనుకుంటారు. కానీ అది కరెక్ట్ కాదు. ప్రయాణానికి అర [redacted] ముందు భోజనం చేయొచ్చు. అయితే మసాలా పదార్థాలు, వేడి [redacted] ఉన్న ఆహారపదార్థాలను తినకూడదు.
- బస్సులో ప్రయాణిస్తున్నట్లయితే మధ్యలో కూర్చోవడం, కారులో అయితే డ్రైవర్ పక్కన కాకుండా వెనక కూర్చోవాలి.
- మోషన్ సిక్‌నెస్‌కు ప్రధాన కారణం లోపలి చెవిలో మోషన్స్ రిపీటెడ్ [redacted] డిస్టర్బ్ చేయడమే. అయితే చెవి వెనకాల స్కోపలమైన్ ప్యాచ్‌లు పెట్టుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు.
- మోషన్ సిక్‌నెస్ [redacted] ంచి ట్రావెలిం [redacted] ఆలోచించకూడదు. సిక్ ఉన్న వారితో మాట్లాడటం, అదే పని [redacted] వారిని చూడటం మంచిది కాదు. ఇతర అంశాలపైన దృష్టిపెట్టడం వల్ల మోషన్ సిక్‌నెస్ రాకుండా చూసుకోవచ్చు.
- [redacted] జ్, ఇతర లిక్విడ్స్‌ను ఎక్కువ [redacted] తీసుకోవాలి. అలసిపోయినట్లు [redacted] అనిపించినప్పుడు లిక్విడ్స్ తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది.

డైలీ సుడోకు - 156

6		7	4	8				9
		8	9					
					1		4	2
	6			5			7	8
5	7			9			3	
4	5		3					
					9	5		
9				1	6	4		7

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.


నిన్నటి సుడోకు- 155 సమాధానం

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

ఆలోచనలే కారణం

నివేదన

పూర్వం ఇద్దరు జెన్ శిష్యులు అడవి [redacted] వెళ్తున్నారు. అడవి మార్గం దాటి [redacted] నికి చేరుకున్నారు. [redacted] సరిహద్దుల్లో ఒక చిన్న ఆలయం ఉంది. ఆలయం మండపంపై [redacted] విశ్రాంతి తీసుకోవాలని భావించి అటు [redacted] వెళ్లారు. సమీపంలోని కోనేరులో కాళ్లు చేతులు కడుక్కొని.. ఆలయం [redacted] దగ్గర వచ్చారు. ఆలయ ప్రాం [redacted] ణంలో భూమిలో పాతిన ఒక పొడవాటి కర్ర కనిపించింది. దాని చివరన ఒక పతాకం ఉంది. పతాకం రెపరెపలాడుతూ కనువిందు చేస్తోంది.



ఆ పతాకాన్ని చూసి వారిద్దరిలో [redacted] ఒకరు.. "పతాకం ఎంత బా [redacted] ఎ [redacted] తోంది. భలే [redacted] ఉంది" అన్నాడు. దానికి రెండో వ్యక్తి.. "[redacted] లేకపోతే పతాకం అలా ఎ [redacted] ం ఎలా సాధ్యం. [redacted] తీవ్రం [redacted] వీచడం వల్ల పతాకం రెపరెపలాడుతోంది. అందులో పతాకం [redacted] ప్పదనం ఏముంది?" అన్నాడు. ఇద్దరి మధ్య వాదులాట మొదలైంది. పతాకం ఊ [redacted] వల్లే [redacted] వీస్తున్న విషయం తెలుస్తోందని ఒకరు, [redacted] వీచడం వల్లే ఊ [redacted] ఒందని మరొకరు ఇలా వాదించుకుంటున్నారు.

ఇంతలో వారి [redacted] వు అటువైపు వచ్చాడు. [redacted] వు రాకను [redacted] నించి ఇద్దరూ మిన్నకుండిపోయారు. వారి వాదులాటను విన్న [redacted] వు.. "మీ సమస్యకు పరిష్కారం దొరికిందా?" అని అడి [redacted]. "లేదు [redacted] వు [redacted]! మీరే సెలవివ్వండి" అన్నారు శిష్యులు. [redacted] వు నవ్వుతూ..

"ఊగిసలాటలో ఉన్నది మన ఆలోచనలే! మెదడులోని ఆలోచనలను బట్టే ఒక వస్తువు [redacted] ణాలను మనం అంచనా వేయ [redacted]. ఆ ఆలోచనలు అటూ ఇటూ ఊగిసలాడితే వాస్తవాన్ని [redacted] ంచలేక అవాస్తవంలో బతకాల్సి ఉంటుంది" అని బదులిచ్చాడు [redacted] వు.

"[redacted] వీచనంత మాత్రాన పతాకం విలువ త [redacted]. పతాకం లేనంత మాత్రన [redacted] వీచడమూ ఆ [redacted]. ఈ విషయం [redacted] ంచాలంటే మెదడు స్థిరం [redacted] ఉండాలి. ఆలోచనలు ఉన్నతం [redacted] ఉండాలి" అని వారికి బోధించాడు.

పేరెంటచ్

పోల్చడం వద్దు

"నా ఫ్రెండ్‌కు, వాళ్ల డాడీ 50 వేల రూపాయల స్మార్ట్‌ఫోన్ కొనిచ్చాడు, వీళ్ల డాడీ ఆరు నెలల కిందట లక్షన్నర రూపాయల బైక్ కొనిచ్చాడు. నువ్వు మాత్రం ఈ ఆరువేల రూపాయల డబ్బా మొబైల్ తప్ప మరేదీ ఇప్పించలేదు. దీనివల్ల రోజూ నా ఫ్రెండ్స్ ముందు చులకనవుతోంది. అసలు నాకైతే కాలేజ్ వెళ్లడం మానేస్తే బెటర్ అనిపిస్తోంది" అంటూ కొంత మంది పిల్లలు మాట! తమ తలిదండ్రుల కన్నా ఎక్కువ ఖర్చు చేసే తమ స్నేహితుల తలిదండ్రుల [redacted] ంచి అదేపని [redacted] చెబుతుంటారు. ఆ మాటలకు ఏం సమాధానం చెప్పాలో కూడా ఆ తలిదండ్రులకు తోచదు. కొంత మందైతే అదేదో తమ చేత [redacted] తనమైనట్లు విపరీతం [redacted] మదనపడిపోతుంటారు. పై [redacted] పిల్లల కోరికలు తీర్చడానికి అప్పులు చేయడానికీ సిద్ధమైపోతారు. పిల్లలు ఎక్కడ కాలేజ్ మానేస్తారోనన్న భయం వారిని అందుకు పురికొల్పుతుంది. నిజమే! ఆ తలిదండ్రుల స్థాయిలో మన పిల్లల కోసం ఖర్చు పెట్టే శక్తి మనకు లేకపోవచ్చు. కానీ, మన స్థాయి ఖర్చు పెట్టే శక్తి కూడా లేని తలిదండ్రులు సమాజంలో ఎంతో మంది ఉన్నారు. వాళ్ల మాటేమిటి? అందుకే పిల్లలకు అలాంటి తలిదండ్రులను [redacted] చేయాలి. అదే సమయంలో పరిమితులు అనేవి అందరికీ ఉంటాయనే సత్యాన్ని వాళ్లకు బోధపడేలా చెప్పాలి. వాళ్ల తలిదండ్రులు ఆ స్థాయిలో ఉండడానికి 'వారి నేపథ్యం వేరు.. మన నేపథ్యం వేరు! వాళ్ల పరిస్థితులు వేరు, మన పరిస్థితులు వేరు!' అనే నిజాన్ని కూడా పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. కాకపోతే ఇలాంటి విషయాల్ని పిల్లలు ఇంటర్‌లోకి వచ్చాక కాకుండా పదేళ్ల వయసు నుంచే ఒక్కొక్కటి [redacted] చెబుతూ రావాలి ఎందుకంటే 14 ఏళ్లు వచ్చే సరికి వాళ్లలో అహం పెరు [redacted] ుంది. ఒక ధిక్కార ధోరణి అప్పటికే వాళ్లలో [redacted] మొదలై ఉంటుంది దానివల్ల వాళ్ల అహాన్ని ప్రశ్నించే మాటల్ని వినలేరు. అయినా పరిమితుల్ని అధిగమించాలని ఎవరికి మాత్రం ఉండదు కాకపోతే, అదొక సుదీర్ఘమైన ప్రస్థానం. అప్పటికప్పుడే అనుకున్నంత వే [redacted] మన స్థితి [redacted] ల్ని మార్చుకోలేం. అప్పటిదాకా ఓపిక ఉండాలని పిల్లలకు చెబుతూ ఉండాలి. ఈ మాటలు, వారికి కేవలం ఈ ఒక్క నిజాన్నే కాకుండా... జీవితం తాలూకు మరెన్నో సత్యాలు వారికి బోధపడేలా చేస్తాయి.



నొస్సం వీరుడి గాథతో..!



చిరంజీవి, సురేందర్‌రెడ్డి, రాంచరణ్, సురేఖ

చిరంజీవి సినిమా అంటే మె [redacted] అభిమానుల్లోనే కాదు... సినీ వర్గాల్లోనూ సందడి మొదలవుతుంది. అందుకు నిదర్శనం [redacted] సంక్రాంతికి విడుదలైన 'ఖైదీ నంబర్ 150' సినిమా హం [redacted] మానే. అందులో చిరంజీవి డబుల్ యాక్షన్, స్టెప్పులు చూసిన జనాలు 151వ చిత్రం ప్రకటన కోసం ఆసక్తి [redacted] ఎదురుచూడసా [redacted]. ఎంతోకాలం [redacted] చర్చల్లో ఉన్న నొస్సం పాలె [redacted] ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' కథతో చిరంజీవి సినిమా చేస్తున్నారనే వార్తలు రావడంతో అభిమానుల్లో ఆత్రుత మరింత [redacted] పెరిగింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఆ క్షణాలు రానే వచ్చాయి. దాదాపు ఏడు నెలల తర్వాత చిరంజీవి మరలా కెమెరా ముందుకొచ్చారు. బుధవారం ఉదయం తాజా సినిమా ముహూర్తం హైదరాబాద్‌లో లాంఛనం [redacted] జరిగింది. 'ఖైదీ నంబర్ 150'ని నిర్మించిన కొణిదెల ప్రొడక్షన్స్ తాజా చిత్రాన్నీ తెరకెక్కిస్తోంది. రామ్‌చరణ్ నిర్మాత. రామ్‌చరణ్‌కు ఇటీవల 'ధ్రువ'తో హిట్ ఇచ్చిన సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ కార్యక్రమంలో చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ, చిత్ర నిర్మాత రామ్‌చరణ్, సినీ ప్రముఖులు అల్లు అరవింద్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, పరుచూరి బ్రదర్స్, వాకాడ అప్పారావుతో పాటు సురేందర్‌రెడ్డి సతీమణి, తనయుడు కూడా పాల్గొన్నారు. అచంచలమైన ఆత్మవిశ్వాసంతో తెల్లదొరల ఆధిపత్యాన్ని ఎదిరించిన నొస్సం వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథతో రూపొందుతోన్న ఈ సినిమాకు టైటిల్ ఏం అనుకున్నారు? 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' అనే ఉంటుందా? ఇంకేదైనా ఉంటుందా? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్ర టైటిల్‌తో పాటు, మోషన్ పోస్టర్‌ను కూడా చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ నెల 22న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.





